మొబైల్ గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కర్నూలు  : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 118 పేజీలు: 10+4 వెల: 6.50

1న ఇండియా కూటమి ప్రత్యేక సమావేశం

బెయిలు మరో వారం పొడిగించాలన్న కేజ్రివాల్

5లో

# కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## ఇసి నిబంధనల మేరకే లెక్కింపు

## సాధారణ ఓట్లు, పోస్టల్ బ్యాలట్లు లెక్కింపుపై పార్టీల ఏజెంట్లకు అవగాహన

- సిఇఓ ఎంకె మీనా



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల కమిషన్ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎటువంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు.సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంబంధించి సాధారణ ఓట్లు లెక్కింపు విషయంలో ఆయా రాజకీయ పార్టీల లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు.పోస్టల్ బ్యాలెట్లు విషయంలో ఎవ్వరు ఎటువంటి అనుమానానికి తావు ఇవ్వాల్సిన అవసరంలేదన్నారు.బ్యాలెట్ పత్రం దృవీకరణకు సంబంధించి అటెస్టింగ్ ఆఫీసర్ సంతకం, పేరు, హోదా ఉంటే దానిని ఆమోదించాలని కౌంటింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ఈ విషయంలో కౌంటింగ్ అధికారులకు,ఆయా రాజకీయపార్టీ లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు.
డిక్లరేషన్ ఫారంపై అటెస్టింగ్ అధికారి స్టాంప్(సీల్) లేదన్న ఏకైక కారణంతో పోస్టల్ బ్యాలెట్లును తిరస్కరించేది లేదని స్పష్టం చేసారు..సోమవారం కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ దేశంలోని అన్ని రాష్ట్రాల,కేంద్రపాలిత ప్రాంతాల సిఇఒలతో వర్చువల్‌గా మాట్లాడారు.కొన్ని గైడ్ లైన్ ఇచ్చారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ విషయంలో అనుసరించాల్సిన నిబంధనలను స్పష్టం చేస్తూ అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులకు సిఇఒ ముఖేష్‌కుమార్‌మీనా తన కార్యాలయం నుంచి వర్చువల్ సమావేశం ద్వారా కేంద్రం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను వివరించారు.
ఈ పోస్టల్ బ్యాలెట్,సాధారణ ఓట్ల లెక్కింపు విషయంలో మీనా వారికి పలు అంశాలను వివరించారు.పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన అటెస్టింగ్ అధికారులు కొంత మంది సీల్ వేయకుండా కేవలం సంతకాలు మాత్రమే చేసారన్నారు.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని తమ ఓట్లును తిరస్కరించ కుండా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘానికి పలు విజ్ఞాపనలు వచ్చాయన్నారు. అంతేకాకుండా ఆయా మాధ్యమాల్లో పోస్టల్ బ్యాలెట్లు చెల్లుదలపై >>2



# పిన్నెల్లి ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

## ఇవిఎం ధ్వంసం కేసు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎపి హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇవిఎం ధ్వంసం కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిన్నెల్లి ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసారు.ఇప్పటికే ఆయనను వచ్చే నెల 6వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఇసిని ఆదేశించింది. పిన్నెల్లిపై కేసులో ఆయనపై ఆపాదించిన నేర సెక్షన్లను అనుసరించి నోటీసులు ఇవ్వాలనే దిశలో న్యాయస్దానం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో పిన్నెల్లి ఇవిఎం ధ్వంసం నేపథ్యంలో తనపై ఉన్న మూడు కేసుల్లో హత్యాయత్నం అభియోగాలున్న కేసుపరిధిలో యాంటిసి పేటరీ బెయిల్‌ను కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం >>2

# లోన్‌యాప్ వేధింపులు: ఇంజినీరింగ్ విద్యార్థి బలి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** లోన్‌యాప్ నిర్వహకుల శృతి మించిన వేధింపులు భరించలేక విజయవాడకు చెందిన మురికింటి వంశీ(22) ఆత్మహత్య చేసుకుని మరణించాడు మురికింటి వంశీ బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు,ఇంట్లో తెలియకుండా లోన్ యాప్‌లో రూ.10వేలు రుణం తీసుకున్నాడు, అనుకున్నట్లే వాయిదా విధానంలో వాటిని చెల్లిస్తున్నాడు,అయితే వంశీ రూ.లక్ష కట్టాలంటూ యాప్ నిర్వహకులు వేధించారు.ఈ విషయాన్ని ఇంట్లో చెబితే తల్లిదండ్రులు ఆగ్రహిస్తారని భయపడ్డారు. లోక్‌యాప్ వాళ్లు అతన్ని ఇదే సమయంలో అతని మిత్రులు, బంధువల దగ్గర అల్లరి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దాంతో వంశీ ఈ నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు.,తాను ఫలానా కారణంతో చనిపోతున్నట్లు సెల్‌లో కుటుంబ సభ్యులకు మేసెజ్ పెట్టాడు,దాంతో వారు కంగారు పడి అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంలో కృష్ణానదికి ఎగువ గట్టున తాడేపల్లి వద్ద అతని మొబైల్, చెప్పులు, బైక్ కన్పించాయి. దాంతో నదిలో వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా, నేడు అతని మృతదేహన్ని గుర్తించారు. తాడేపల్లి పోలీసులు వంశీ శవాన్ని బయటకు తీసి,పోస్టుమార్టమ్‌కు పంచించారు.వంశీ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యా >>2



# మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి కన్నుమూత

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ కేబినెట్‌లో ప్రాథమిక విద్యా, పౌరగ్రంథాలయ శాఖ మాజీ మంత్రి, విజయ డెయిరీ సంచాలకురాలు >>2

# రక్తమోడిన రోడ్లు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది దుర్మరణం

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో రహదారులు ప్రమాదాలతో రక్తసిక్తమయ్యాయి. ప్రధానంగా మూడు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ఏకంగా 10 మంది మృతి చెందారు. కాకినాడలో జరిగిన ప్రమాదంలో జడ్జి మృతి చెందారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లిలో పూతలపట్టు - నాయుడుపేట రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం నరసాపురానికి చెందిన కుటుంబ సభ్యులతో పాటు కారు డ్రైవర్ కూడా మృతి చెందాడు. అదేవిధంగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలంలో చెన్నయ్ - కోల్‌కత్తా జాతీయ రహదారి అతివేగంతో వచ్చిన కారు డివైడర్‌ను ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో కారును ప్రైవేటు ట్రావెల్స్ >>2



AUTHORISED DEALERS: RAYALSEEMA: SRI DURGA: (ANANTHAPUR) CALL: 9573488873. MSA: (KURNOOL) CALL: 9100907770. BHARGAVI: (TIRUPATI) CALL: 9248709123. VISHNU: (TIRUPATI) CALL: 8008080852. E-OUTLET: BHARGAVI: (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. MSA: (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. SRI DURGA: (HINDUPUR) CALL: 9573688815.

Terms and conditions apply. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purpose only. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.



నెహ్రూ వర్ధంతి సందర్భంగా సోమవారం ఢిల్లీలోని శాంతివనంలో ఆయన సమాధివద్ద నివాళులర్పిస్తున్న మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ

## తొలి ప్రధాని నెహ్రూకు
# ఖర్గే, సోనియా నివాళులు

**న్యూఢిల్లీ, మే 27:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ నివాళులు అర్పించారు. సోమవారం ఉదయాన్నే ఢిల్లీలోని నెహ్రూ స్మారకమైన శాంతివన్‌కు వెళ్లి ఆయన సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి అంజలి ఘటించారు. ఖర్గే, సోనియాగాంధీ ఒకేసారి శాంతివన్‌కు వెళ్లి నివాళులు అర్పించారు. అదేవిధంగా మల్లికార్జున్‌ఖర్గే, పార్టీ కీలక నేత రాహుల్‌గాంధీ తమతమ అధికారిక ఎక్స్ ఖాతాల ద్వారా కూడా పండిట్ నెహ్రూకు నివాళులు తెలియజేశారు.

నెహ్రూ ప్రస్తావన లేకుండా ఆధునిక భారత దేశ చరిత్ర పూర్తికాదని అన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి నెహ్రూ ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని కొనియాడారు.



సోమవారం కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కెఎల్ఇ అకాడెమీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

>> సత్యదూరమైన అంశాలు ప్రసారం చేస్తున్నారన్నారు. ఈ అంశాలన్ని పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మీనా జూలై 19, 2023లో కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను ఉటంకిస్తూ తాజా ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. డిక్లరేషన్ ఫారం మీద అటెస్టింగ్ ఆఫీసరు, సంతకం, పేరు, హోదా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇవి ఉండి స్టాంప్‌లేకపోయినా వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఒక వేళ ధృవీకరణ అధికారి సంతకం మీద అనుమానం వస్తే ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద రిటర్నింగ్ ఆఫీసర్లు ఏర్పాటు చేసిన అటెస్టింగ్ ఆఫీసర్లు వివరాలతో సరిపోల్చి నిర్ణయం తీసుకోవాలి, అదే విధంగా, పోస్టల్ బ్యాలెట్ పేపరు వెనుక రిటర్నింగ్ అధికారిగాని, ఫెసిలిటేషన్ సెంటర్ ఇన్‌చార్జి సంతకం తప్పని సరి అన్నారు. బ్యాలెట్ పేపరు వెనుక సంతకం విషయంలో ఏమైనా సందేహాలోస్తే సీరియల్ నెంబరు ప్రకారం కౌంటర్ పాయింట్ పరిశీలించి అది నిజమైన బ్యాలెట్ అవునా? కాదా ! అని నిర్ధారించుకోవాలన్నారు. ఒక వేళ సందేహం ఉంటే తిరస్కరించాలన్నారు. ఓటరు కవర్-బి మీద సంతకం లేదన్న కారణంతో కుడా ఓటును తిరస్కరించకూడదన్నారు., డిక్లరేషన్ ఫాం-13 ఏ ప్రకారం ఓటరును గుర్తించవచ్చు అన్నారు. ఇవికాక, బ్యాలెట్ పేపరు ఉండే ఇన్నర్ కవర్ ఫాం-13బీని తెరకుండానే ఈ సమయాల్లో ఓటును తిరస్కరించవచ్చునన్నారు. కవర్- బిని తెరవగానే, ఓటరు డిక్లరేషన్ ఫారం లేకపోతే, డిక్లరేషన్ ఫారంపై గెజిటెడ్ లేదా అటెస్టింగ్ ఆఫీసరు సంతకం లేకపోయినా, ఫారం-13ఏ, ఫారం-13బిలో బ్యాలెట్ సీరియల్ నెంబర్లు వేర్వేరుగా ఉంటే బ్యాలెట్ తెరవకుండానే తిరస్కరించొచ్చు. ఈ విధానం అంతా పూర్తయ్యే బ్యాలెట్ పేపరు తెరిచిన తరువాత ఈ దిగువ పేర్కొన్న సందర్భాల్లో కుడా ఓటును తిరస్కరించవచ్చు., ఎవ్వరికి ఓటు వేయకపోతే, ఒకరికంటే ఎక్కువ మందికి ఓటు వేసినా, అనుమానస్పద బ్యాలెట్ పేపరుగా గుర్తించినా, బ్యాలెట్ పేపరు చిరిగిపోయినా, ఆ విషయం నిజమైతే బ్యాలెట్ అని నిర్ధారించడానికి అవకాశం లేని సమయంలో, రిటర్నింగ్ ఆఫీసరు ఇచ్చిన కవర్-బీ లేకపోతే, ఓటరు గుర్తించే విధంగా ఏమైనా గుర్తులు, చేతి రాతలున్న సందర్భాల్లో తిరస్కరిస్తారు. ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో త్వరితగతిన ఫలితాలు విడుదల చేసే దశలో కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ వర్చువల్‌గా కీలకాదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్ ట్రాన్సు ఫర్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మేనేజ్మెంట్ సిస్టమ్(ఇటీపిబిఎంఎస్)ను చక్కగా నిర్వహించే దిశలో కేంద్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాలు ఇచ్చారన్నారు.

# కన్నుమూత

>> డాక్టర్ యెర్నేని సీతాదేవి సోమవారం మరణించారు. ఆమె స్వస్థలం ఉమ్మడి కృష్ణాజిల్లా కైకలూరు మండలం కోడూరు. తెలుగుదేశం పార్టీ ఆరంభం నుంచి ఆ పార్టీలో ఆమె చురుగ్గా వ్యవహరించారు. అనంతర కాలంలో ఎన్టీఆర్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించారు. 2009లో డిలిమిటెషన్‌లో రద్దయిన ముదినేపల్లి నియోజకవర్గం నుంచి ఆమే వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టిడిపి మహిళా నాయకుల్లో తనకంటూ ఆమె గుర్తింపు పొందారు. కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో విద్యామంత్రిగా పాఠశాల విద్యాస్థాయిలో మంచి సంస్కరణలను ఆమె తీసుకుని వచ్చారు. ఈ శాఖా మంత్రిగా సీతాదేవి అప్పట్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. రైతు సమస్యలపై సీతాదేవి పలు సందర్భాల్లో కార్యచరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1994 అనంతర రాజకీయ పరిణామాల్లో ఆమె క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంతోనే ఆ కాలంలో ఆమె విభేదించిన సందర్భాలున్నాయి. ఆమె సోమవారం ఉదయం హైదారాబాద్‌లో కన్ను మూసారు. ఛాతిలో నొప్పి రావడంత ఆమె వైద్యం అందేలోపు చివరి శ్వాస వదిలారు.

ఆమె మృతికి విపక్షనేత నారాచంద్రబాబు నాయుడు, సిఎం వైఎస్ జగన్, భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎంవెంకయ్యనాయుడు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో సామాజిక మాధ్యమాల ద్వారా విచారం వ్యక్తం చేసారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 748352
2nd Prize Rs.7000/- 49821
3rd Prize Rs.3500/-
02411 13856 24452 31155 41587
61756 68908 74604 77142 86811
4th Prize Rs.200/-
0322 3449 3605 4051 4194 5388 6168
6293 6797 8548
5th Prize Rs.100/-
0048 0226 0654 2816 3722 3991 6578
8886 8933 9348
6th Prize Rs.50/-
0060 2005 3377 5208 6677 7753 9123
0084 2106 3519 5274 6820 8153 9313
0117 2356 3558 5308 6842 8257 9410
0155 2518 3595 5379 6863 8421 9516
0170 2531 3963 5385 6952 8440 9739
0258 2558 3980 5425 7083 8540 9794
0355 2752 4246 5581 7140 8736 9865
0434 2801 4385 5669 7277 8793 9914
0678 2881 4495 6192 7383 8803 9926
0947 2886 4504 6225 7462 8815 9932
1013 3079 4559 6232 7503 8824
1138 3093 4714 6244 7517 8843
1560 3112 4740 6272 7545 8858
1564 3194 4918 6303 7556 8927
1614 3315 5120 6583 7708 9009

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 454659
2nd Prize Rs.7000/- 01545
3rd Prize Rs.3500/-
08675 09185 25847 43903 60103
72146 82402 94121 96228 99133
4th Prize Rs.200/-
1177 2122 4332 5004 5909 6106 6648
6738 7998 8562
5th Prize Rs.100/-
1824 2307 3555 3777 5143 5611 7107
7696 9559 9879
6th Prize Rs.50/-
0051 1478 2954 4833 6529 7806 9128
0185 1562 2977 5052 6643 8045 9156
0412 1567 3033 5134 6809 8199 9267
0474 1597 3049 5181 6986 8304 9280
0835 1688 3387 5240 7038 8330 9335
0871 1792 3393 5431 7041 8337 9380
0872 1997 3534 5502 7063 8387 9545
0924 2089 3553 5553 7130 8411 9714
0927 2127 3859 5625 7251 8435 9867
0975 2491 3925 5641 7400 8457 9912
1075 2594 3999 5823 7436 8503
1245 2654 4066 5925 7494 8530
1368 2715 4468 6237 7549 8565
1414 2771 4534 6348 7726 8794
1450 2812 4766 6408 7754 8843

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 288128
2nd Prize Rs.7000/- 68643
3rd Prize Rs.3500/-
02725 04265 06888 07854 38894
39925 60568 72780 77566 79445
4th Prize Rs.200/-
0197 1158 1188 2598 3050 7243 7402
8194 8605 9646
5th Prize Rs.100/-
2383 3526 3977 4728 7414 7474 8026
8541 8925 8951
6th Prize Rs.50/-
0072 1334 2274 3970 5809 7399 8819
0080 1554 2369 4089 6024 7444 8828
0115 1610 2402 4246 6071 7568 9023
0354 1655 2428 4304 6140 7607 9047
0356 1662 2477 4455 6292 7679 9246
0357 1686 2659 4552 6310 7684 9335
0564 1689 2919 4620 6366 7724 9446
0662 1932 3123 4799 6382 7887 9557
0846 1975 3390 4834 6705 7926 9744
0924 2025 3504 4912 6719 7958 9799
0986 2127 3617 5022 6972 8002
1130 2183 3639 5190 6988 8021
1156 2196 3731 5201 7006 8275
1292 2236 3871 5578 7022 8400
1307 2273 3932 5637 7200 8741

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 571343
2nd Prize Rs.7000/- 96595
3rd Prize Rs.3500/-
04177 04842 17000 19168 20322
36194 43648 49256 73755 91018
4th Prize Rs.200/-
0584 0620 0884 2546 2789 4329 4502
5664 7848 9333
5th Prize Rs.100/-
0496 1806 1967 2675 2874 6969 7731
9217 9321 9372
6th Prize Rs.50/-
0389 2080 3868 4984 7004 8417 9296
0393 2198 4014 5095 7054 8453 9334
0581 2231 4029 5106 7330 8498 9410
0740 2344 4036 5368 7338 8595 9471
0768 2438 4078 5524 7398 8621 9514
0809 2687 4197 5585 7560 8882 9535
0902 2931 4295 5629 7628 8961 9816
0976 2943 4367 5839 7655 9140 9823
1006 2955 4532 6042 7660 9142 9885
1335 3010 4588 6071 7687 9191 9915
1375 3054 4602 6078 7805 9203
1434 3297 4615 6324 7838 9222
1943 3375 4652 6638 7860 9224
2010 3395 4658 6795 7879 9249
2075 3402 4770 6879 7945 9273

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 218602
2nd Prize Rs.7000/- 88455
3rd Prize Rs.3500/-
01000 11637 26232 34705 36596
37160 39047 48399 64879 96469
4th Prize Rs.200/-
0491 1092 1177 1426 3670 4064 7508
8176 8452 9902
5th Prize Rs.100/-
0139 0539 2491 2906 3223 4053 4296
4360 7471 9370
6th Prize Rs.50/-
0150 1668 3621 4769 6290 7740 9375
0154 1891 3683 4777 6433 7829 9377
0337 1903 3771 4822 6434 7873 9378
0353 1910 3857 4909 6447 7877 9426
0544 2035 3876 5152 6478 7888 9495
0600 2046 4121 5168 6612 7943 9612
0679 2049 4158 5232 6620 8235 9754
0738 2351 4314 5323 6648 8424 9760
0861 2592 4392 5545 6721 8590 9843
1237 2781 4408 5676 6761 8632 9954
1494 2843 4419 5750 7133 8676
1532 3030 4457 5979 7619 8765
1594 3140 4490 6076 7645 8970
1609 3152 4640 6151 7678 9049
1638 3572 4673 6191 7730 9346

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 469683
2nd Prize Rs.7000/- 68240
3rd Prize Rs.3500/-
09449 10052 29459 38528 39184
40208 54444 71601 75381 97891
4th Prize Rs.200/-
1293 1799 2346 4814 4842 5051 6081
6397 6981 7133
5th Prize Rs.100/-
1166 1463 2155 2156 2160 2565 4463
7454 7705 7830
6th Prize Rs.50/-
0032 1825 3555 5555 7300 8417 9528
0216 1918 3620 5896 7360 8538 9534
0423 1999 3652 6231 7380 8575 9594
0522 2137 3723 6329 7396 8710 9636
0550 2145 3877 6335 7484 8728 9650
0623 2269 3971 6362 7521 8785 9734
0700 2287 4146 6434 7562 8888 9735
0727 2378 4206 6474 7623 9109 9766
0901 2440 4303 6515 7909 9129 9853
0978 2750 4397 6691 7990 9151 9971
1069 2800 4720 6919 8152 9229
1330 2862 4725 6951 8167 9318
1457 2893 4803 7063 8221 9382
1472 3074 5098 7209 8339 9474
1488 3155 5277 7265 8353 9495

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 862786
2nd Prize Rs.7000/- 21215
3rd Prize Rs.3500/-
12949 14668 24185 31920 58605
70271 71036 90879 94349 97182
4th Prize Rs.200/-
0447 0739 1673 2407 3576 3771 3850
6223 8980 9524
5th Prize Rs.100/-
0389 1468 1655 2561 3096 3439 6739
8935 9005 9824
6th Prize Rs.50/-
0050 1674 3053 4648 6852 7990 9430
0058 1710 3261 4876 6913 8056 9476
0226 1732 3264 4915 6920 8106 9554
0232 1802 3388 5025 7187 8222 9744
0281 1888 3552 5208 7192 8434 9761
0569 1970 3663 5591 7228 8448 9845
0601 2262 3786 5642 7277 8653 9878
0700 2302 3846 5644 7329 8765 9894
0815 2410 4147 6048 7340 8964 9900
0867 2490 4243 6078 7661 8978 9924
1113 2515 4333 6331 7677 9090
1276 2636 4369 6482 7736 9166
1557 2703 4436 6667 7833 9178
1579 2727 4459 6756 7930 9223
1603 2880 4559 6813 7987 9417

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 347729
2nd Prize Rs.7000/- 51497
3rd Prize Rs.3500/-
03388 08337 46997 74705 81325
82450 84472 86026 91379 91391
4th Prize Rs.200/-
1174 1215 2432 2629 3145 3268 3800
6343 7169 7986
5th Prize Rs.100/-
0033 1567 1677 4373 4945 5371 6768
7981 9371 9452
6th Prize Rs.50/-
0178 1329 2975 4630 6755 7914 9288
0416 1359 2989 4686 6789 8101 9298
0471 1432 2996 4752 6885 8120 9327
0624 1615 3094 4906 6887 8222 9385
0707 1695 3150 4950 6898 8309 9386
0785 1877 3356 5109 7118 8322 9388
0804 2075 3434 5196 7155 8473 9417
0830 2112 3672 5250 7163 8509 9727
0836 2337 3688 5411 7211 8589 9753
0898 2547 3698 5584 7242 8660 9926
0910 2570 3851 6000 7427 8860
0926 2601 3954 6061 7581 8878
0938 2625 4086 6336 7644 9111
1173 2645 4272 6337 7698 9171
1181 2789 4499 6638 7909 9172

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 178136
2nd Prize Rs.7000/- 56468
3rd Prize Rs.3500/-
07052 15521 21105 26249 38276
41639 69989 76231 85661 89429
4th Prize Rs.200/-
0701 1442 4644 4714 4992 6684 6978
7802 8330 8527
5th Prize Rs.100/-
2285 3576 3861 4137 4429 5269 5652
7327 8353 8658
6th Prize Rs.50/-
0038 2758 4408 5956 7189 8112 9435
0089 2830 4494 6132 7348 8371 9441
0476 2919 4770 6148 7500 8444 9475
0567 3011 4959 6187 7535 8461 9493
0723 3198 4966 6284 7598 8552 9518
0909 3206 4998 6327 7658 8852 9567
0947 3250 5234 6625 7723 8885 9590
1288 3321 5317 6696 7735 8900 9661
1344 3346 5371 6726 7748 8907 9852
1598 3913 5573 6745 7846 9120 9996
1882 4127 5579 6822 7858 9222
2057 4255 5620 6848 7910 9326
2133 4266 5733 7065 7918 9329
2452 4396 5867 7100 7939 9352
2552 4405 5869 7169 8058 9391

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 684120
2nd Prize Rs.7000/- 62519
3rd Prize Rs.3500/-
01739 08768 13586 23585 25365
26501 28821 31415 54963 57682
4th Prize Rs.200/-
0854 3283 3902 4158 5323 5780 6623
7045 8033 9952
5th Prize Rs.100/-
0845 2802 3673 4557 5342 7279 7973
8128 8290 9134
6th Prize Rs.50/-
0054 1791 3543 5366 6867 7727 9267
0060 1793 3556 5391 6883 7951 9353
0134 1959 3623 5442 6935 8284 9364
0182 2003 3628 5705 6954 8305 9384
0243 2133 3764 5839 7019 8317 9506
0246 2149 4067 5844 7122 8335 9536
0271 2185 4279 5882 7221 8361 9595
0308 2215 4409 6124 7240 8604 9799
0552 2231 4421 6248 7251 8608 9863
0770 2298 4700 6273 7298 8619 9909
1034 2658 4737 6316 7351 8830
1212 2686 4895 6572 7498 8999
1239 3049 4947 6724 7606 9026
1447 3235 5011 6761 7691 9087
1536 3277 5185 6835 7703 9225

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 126223
2nd Prize Rs.7000/- 94236
3rd Prize Rs.3500/-
15118 15501 26832 37431 48168
48956 59618 61378 72167 83270
4th Prize Rs.200/-
0198 4666 5156 5184 5420 5975 8133
9040 9375 9666
5th Prize Rs.100/-
0005 1352 1735 2763 2945 3331 3949
4159 7161 8489
6th Prize Rs.50/-
0080 1921 3417 5003 6032 7660 9098
0224 1931 3462 5033 6283 7754 9139
0308 2089 3482 5058 6356 7839 9246
0439 2222 3483 5081 6512 7921 9274
0440 2334 3487 5125 6602 7952 9335
0628 2546 3690 5171 6632 8083 9519
0715 2616 3766 5225 6726 8123 9548
0759 2701 3997 5306 6784 8385 9611
1004 2712 4003 5310 6793 8565 9659
1141 2781 4205 5450 6920 8679 9800
1265 2949 4272 5511 6973 8841
1492 2999 4329 5695 7171 8857
1553 3169 4411 5749 7434 8919
1697 3184 4466 5983 7463 9076
1906 3361 4501 5991 7621 9091

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 725822
2nd Prize Rs.7000/- 69371
3rd Prize Rs.3500/-
14336 14916 25228 36507 47803
58765 69897 71241 82575 93433
4th Prize Rs.200/-
0704 4770 6163 6243 7009 8410 8451
8999 9141 9477
5th Prize Rs.100/-
0283 1037 2122 2788 4307 4343 5418
6735 8876 9027
6th Prize Rs.50/-
0329 1921 3047 4401 5973 7741 9008
0420 2023 3051 4465 6105 7754 9168
0632 2045 3207 4494 6164 7929 9184
0765 2079 3258 4567 6172 8067 9185
0939 2191 3379 4766 6260 8095 9349
1126 2278 3508 5068 6557 8121 9364
1253 2319 3548 5079 6605 8159 9674
1480 2438 3596 5160 6658 8215 9851
1481 2520 3614 5167 6861 8250 9939
1495 2576 3622 5170 6874 8417 9952
1562 2601 3712 5285 7378 8520
1724 2626 3824 5357 7391 8524
1747 2657 3846 5425 7396 8723
1802 2931 4193 5659 7595 8779
1886 2978 4364 5677 7718 8971

# తెలంగాణకు ఎల్లో అలర్ట్
## భారీ ఈదురుగాలులు, పలు చోట్ల వడగళ్ల వర్షం
## నేడు కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే27:** తెలంగాణలో విచిత్ర వాతావరణం ఉంది. కాసేపు ఎండలు దంచుతుండగా... మరికాసేపు ఈదురు గాలులు, వడగాళ్ల వానతో బీభత్సం సృష్టిస్తోంది. తాజాగా తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రెమాల్ తుపాను ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యాపేట, నల్లగొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం నాడు కూడా తెలంగాణలోని పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. నల్లగొండ, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురుగాలుల కారణంగా భారీవృక్షాలు నేలకొరిగాయి. కొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.

**ఏపీలోనూ జోరుగా వానలు**

రెమాల్ తుపాను ప్రభావంతో ఏపీలోనూ జోరుగా వానలు కురవనున్నాయి. సోమవారం నాడు కర్నూలు, నంద్యాల, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం కూడా వర్షాలు పడే అవకాశం ఉంది. బలమైన గాలుల కారణంగా ఉప్పాడ సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. రాకాసి అలలు ఎగిసిపడ్డాయి. రక్షణ గోడపైనుంచి రోడ్డుపైకి అలలు దూసుకొచ్చాయి. మంగళవారం రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తుఫాను కారణంగా ఈదురుగాలులు వీస్తాయని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**ఆదివారం ఒక్క రోజులో 14 మంది మృతి**

ఆదివారం తెలంగాణలో రెమాల్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుం బాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగర్ కర్నూలు జిల్లాల్లో 8 మంది మృతి చెందగా, శామీర్‌పేటలో చెట్టు విరిగి పడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్‌లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్దిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

# కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం జరిగిన వి చారణ మంగళవారానికి వాయిదా పడింది. ఈడీ, సిబిఐ కేసుల్లో తనకు వెంటనే బెయిల్ మంజూ రు చేయాలని కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో సోమవారం మధ్యాహ్నం విచారణ జరిగింది.

ఈ సందర్భంగా కవిత తరపున ఆమె న్యాయవాది విక్రం చౌదరి వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాంలో కవిత పాత్రకు సిబిఐ, ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అయినా అన్యాయంగా అరెస్టు చేశారని తెలిపారు. దర్యాప్తు సంస్థలు మహిళలను విచా రించే సమయంలో సిఆర్‌పిసిలోని అంశాలను దర్యాప్తు సంస్థలు పాటించలేదని ఆయన వాదించారు. దీనిపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈడీ కవితను అరెస్టు చేయడం అన్యాయమని ఆయన వాదించారు. కవితపై ఈడీతో పాటు సిబిఐ నమోదు చేసిన కేసులన్నీ నిరాధారమైనవేనని ఆయన తెలిపారు. అయితే దీనిపై వాదనలు వినిపించ డానికి ఈడీ తరపు న్యాయవాది గడువు కోరారు. మంగ ళవారం నాడు అన్ని పత్రాలతో కోర్టుకు హాజరై వాదనలు వినిపిస్తానని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# తీర్పు రిజర్వు

>> పరిధిలోని పాల్వాయిగేటు కేంద్రంలో ఇవిఎంను ధ్వంసం చేసిన ఘటనను ఇసి తీవ్రంగా పరిగణించింది. ఆయనపై 10 సెక్షన్లలతో కేసులు పెట్టినట్లు స్వయంగా ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. ఆయనను హైదారాబాద్ దగ్గరల్లోని సంగారెడ్డిఉన్నారనే కథనాల నేపథ్యంలో పలు బృందాలుగా పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఈ లోగా ఆయన హైకోర్టులో దాఖలు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలైంది. ఈ కేసును విచారించిన హైకోర్టు ఆయనను వచ్చే నెల6వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. అంతే కాకుండా మాచర్ల నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రానికి వెళ్లకూడదని హైకోర్టు షరతులు పెట్టింది. పిన్నెల్లి నరసరావుపేట దాటి పోకూడదని ఆదేశించింది. ఆ పార్లమెంటు కేంద్రంలో జరిగే కౌంటింగ్‌కు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. మరో పక్క పిన్నెల్లి పాల్వయిగేటు సంఘటనలో ఇసి, పోలీసు ఏక పక్ష నిర్ణయాలు తీసుకుందంటూ ఎపి హైకోర్టులో మరో పిటిషన్ వేస్తున్నారనే కథనంలో ప్రచారంలోకి వచ్చింది, హత్యాయత్నం కేసులో పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై తీర్పును మంగళవారం వెలువడే అవకాశం ఉంది.

# ఇంజినీరింగ్ విద్యార్థి బలి



వంశీ (ఫైల్)

>> ర్థులు, యువకులు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా జీవించేందుకు వీలుగా డబ్బు కోసం లోన్ యాప్‌లపై రుణాలకు అలవాటు పడుతున్నారు. వందకు రూ.15 వరకు వడ్డీ తీసుకుని రుణాలు ఇచ్చే ఈ యాప్‌లు వాయిదా గడువు గంట మీరిన చక్రవడ్డీలు వేసి, వారిని ఇబ్బందుల్లో పెడుతున్నాయి.

లోన్ చెల్లించకుంటే అప్పుతీసుకున్నవారి ఫోటోలు మార్ఫింగ్ చేసి, వారి స్నేహితుల లిస్ట్‌లో పెట్టి అవమాన పరుస్తున్నాయి, దీంతో రుణం తీసుకున్నవారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటివి ఎన్ని జరిగిన సైబరు పోలీసు నిందితులను గుర్తించడంలో విఫలం కావడంతో పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి.

# రక్తమోడిన రోడ్లు

>> బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఎదురుగా ఉన్న వ్యాన్‌లోకి కారు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో జడ్జి మోహన్‌రావుతో పాటు కారు డ్రైవర్ కూడా మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలం పెదరామ పంచాయితీ ఉమ్మరవెల్లి గ్రామం సమీపంలో 18 మంది గిరిజనులు ప్రయాణిస్తున్న ఆటో లోయలో బోల్తాపడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. పది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కడప జిల్లా ఎర్రగుంట్ల వద్ద బైక్‌ను లారీ వెనుక నుంచి ఢీకొనడంతో దిల్‌షాద్ (50) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. విజయవాడ నున్న మ్యాంగో మార్కెట్ సమీపంలో మామిడి పండ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడటంతో యువకుడు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

**హనుమాన్‌జంక్షన్‌వద్ద..**

రోడు ప్రమాదంలో ఒకేకుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందిన హృదయవిదారక ఘటన కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో జాతీయరహదారిపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌జిల్లా, పాపినాయకన్‌పట్టికి చెందిన కొండైమనేకర్ స్వామినాథన్(40) తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరులోని అడ్వకేట్స్ కాలనీలో ఉంటూ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఇతను సోమవారం ఉదయం తన కుటుంబసభ్యులతో కలిసి కారులో చెన్నై బయలుదేరాడు. కారు కోడూరుపాడు గ్రామం వద్దకు వచ్చేసరికి స్వామినాథన్ ముందువెళుతున్న లారీని క్రాస్‌చేసే క్రమంలో లారీ కారును ఢీకొట్టింది. ఈప్రమాదంలో వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్ పైనుండి దూసుకుపోయి ఏలూరు వైపు వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా కారు నడుపుతున్న స్వామినాథన్, అతని కుమారుడు రాకేష్(12), కుమార్తె ప్రియ(14), అన్న కుమారుడు గోపినాథ్(24)లు తీవ్రగాయాలతో ప్రమాదస్థలిలోనే దుర్మరణం చెందగా స్వామినాథన్ భార్య సత్య(32) తీవ్రగాయాలు కాగా వైద్యచికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం సంగతి తెలుసుకున్న కృష్ణాజిల్లా ఎస్పీ నయీం అద్మి ప్రమాదస్థలికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

**తూర్పుగోదావరిజిల్లాలో..**

గొల్ల ప్రోలు మండల పరిధి చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో 214 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. పిఠాపురం నుండి కత్తిపూడి వైపుగా వెళ్తున్న కారు ఎదురుగా మోటార్ సైకిల్‌పై వెళు న్న ఫ్యామిలీని ఢీ కొట్టింది. అనంతరం అదుపుతప్పిన కారు ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మరో వ్యక్తిని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చేబ్రోలు గ్రామం కొత్తపేటకు చెందిన కోలా సత్తిబాబు మృతి చెందగా మరో మోటార్ సైకిల్‌పై ప్రయాణిసు న్న కరప మండలం అరట కట్ల గ్రామానికి చెందిన తాతీలు, లోవ కుమారి దంపుతులతో పాటు వారి కుమారుడు అఖిల్ తీవ్రంగా గాయపడా రు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు గొల్లప్రోలు ఎస్సై బాలాజీ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 28-05-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి, మ.3.24,
ఉత్తరాషాఢ ఉ.9.33,
వర్జ్యం మ.1.23-2.56,
దు.ఉ.8.18-9.10, 2) రా.11.59-12.51
శుభసమయం ఉ.7.10-8.00,
సా.5.15-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**వృషభం :** నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది. కుటుంబంలో శుభకార్య చర్చలు జరుగుతాయి.

**సింహం :** దూరపు బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. స్వల్ప ధన లాభం పొందుతారు.

**కన్య :** వాహనాలు, స్థలాలను కొనుగోలు చేస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** సన్నిహితుల సహాయ సహకారాలు అందుతాయి. నూతన విద్యల యందు ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది

**మకరం:** ఋణాలు తీరి ఊరట చెందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**కుంభం :** మిత్రులు, బంధువుల నుండి శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గుంతకల్లు-కాచిగూడ పాసింజర్ సహా పలు రైళ్లు నెల పాటు రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఐలు మార్గం కారిడార్ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను నెల రోజులపాటు రద్దు చేసినట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 076771 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 29 నుంచి జూన్ 30 వరకు రద్దు చేశారు. బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక పాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 30 నుంచి జూన్ 01 వరకు రద్దు చేశారు. కాచిగూడ నుంచి కర్నూలు వ ఎళ్లే నెంబర్ 17435 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి జూన్ 30 వరకు కర్నూలు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17436 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 01 న ఉంచి జులై 01 వరకు రద్దు చేశారు. కాచిగూడ నుంచిరాయచూరు వెళ్లే నెంబర్ 17693, రాయచూరు నుంచి గద్వాల వె ళ్లే నెంబర్ 07496 ప్రత్యేక పాసింజర్‌ను నంద్యాల నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07495 ప్రత్యేక పాసింజర్‌ను, రాయచూరు నుంచికాచిగూడ వెళ్లే నెంబర్ 17694 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07596, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 31 నుంచి జూన్ 30 వరకు రద్దు చేశామన్నారు.

# మృత్యుంజయునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు నిరంజన స్వామి సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.

ఈకార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, హరియాదవ్, సుదర్శనం, నాగభూషణం పర్యవేక్షించారు.

# సీఎం జగన్ కేసులో నిందితుని బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు



విజయవాడ న్యాయస్థానాల సముదాయం

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై "మేమంతా సిద్ధం" బస్సుయాత్ర సందర్భంలో రాయితో దాడి చేసిన ఘటనలో కీలక నిందితుడు వేముల సతీష్ అలియాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ కేసులో కోర్టు తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించింది. సతీష్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు విన్పించారు. సతీష్‌ను పోలీసులు అక్రమంగా కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళారు. నిందితుడు సతీష్ మరి కొందరి ప్రోత్సాహంతో గత నెలలో సీఎం జగన్‌పై రాయి విసిరాడని, ఈ దెబ్బకు ఆయ నకు కంటికి పైన నుదిటికి నెత్తు టి గాయం తగిలిం దని పోలీసులు న్యాయస్దానానికి తమ న్యాయవాది ద్వారా వివరించారు, అదే రాయి పక్కనే ఉన్న ఎంఎల్‌ఏ వెలంపల్లి శ్రీనివాస్‌కు కంటికి గట్టి గాయమైందని వివరించారు. ఈ దాడిని సీఎం జగన్‌పై కుట్రపూరితంగా చేసార నడానికి అనేక ఆధారాలున్నాయన్నారు. ఈ కేసు విషయంలో అన్ని సాక్ష్యాధారాలతో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇరు పక్షాల వాదనలను విన్న అనంతరం తీర్పు రిజర్వు చేసింది. న్యాయవాదుల సమాచారాన్ని అను సరించి తీర్పును మంగళవారం వెలువరించే అవకాశం ఉంది. ఈ కేసులో మరి కొంత మంది కీలక నిందితులను అరెస్ట్ చేసే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఏ2 నిందితున్నట్లు పేర్కొన్న అతని పేరు ప్రస్తావించలేదని సమాచారం. సింగ్‌నగర్‌కు చెందిన దుర్గారావు అనే వ్యక్తి, నలుగురు మైనర్లను పోలీసులు అనుమానంతో అదుపు లోకి తీసుకున్నా, విచారించి వదిలేసారు. వారికి ఈ కేసుతో సంబంధం లేదని తెల్చిచెప్పారు.

# అగ్నిబాణం దూసుకెళుతుందా?

## - పలుమార్లు వాయిదా తర్వాత నేటి ఉదయం ప్రయోగానికి సిద్ధం
## - ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), మే 27 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో పలుసార్లు వాయిదా పడిన రాకెట్‌గా ప్రైవేటు స్టార్టప్ వారి అగ్నిబాణ్ రాకెట్ గుర్తుండిపోనుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ మినీ రాకెట్‌ను ప్రయోగించడానికి ప్రైవేటు సంస్థ వారు పలుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రైవేటు స్టార్టప్‌ల వారితో భాగస్వామ్యం చేసుకొని ఇటీవల రాకెట్ల, ఉపగ్రహాల నిర్మాణం చేపడుతోంది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ వారు ఒక రాకెట్‌ను విజయవంతంగా షార్ నుంచి ప్రయోగించి ఉన్నారు. అయితే ఆ వెంటనే చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022 నవంబర్‌లో ఒక మినీ లాంచ్ ప్యాడ్‌ను ఇక్కడ నిర్మించుకుంది. అప్పట్లోనే త్రీడీ ప్రింటెడ్ తరహా అగ్నిబాణ్‌ను ప్రయోగించాల్సి ఉంది. ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయోదశతో నింగికి ఎగిరేలా రూపొందించారు. అయితే అప్పటి నుంచి పలు మార్లు ఈ ప్రయోగం ఉంటుందని ప్రకటించడం, వాయిదా పడటం తరచూ జరుగుతోంది.

**నేటి ఉదయం జరిగేనా?** మంగళవారం ఉదయం 5.45 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా పర్య వేక్షిస్తున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఎటువంటి ప్రకటన, వివరాలు ప్రైవేటు సంస్థ వెల్లడించకపోవడం విశేషం. ఈ ఏడాది మార్చి 21న, ఏప్రిల్ 6, 7 తేదీలలో మొత్తం మూడుసార్లు రాకెట్ ప్రయోగం ఆగిపోయింది. మంగళవారం ఉదయం అయినా జరుగుతుందా? అన్నది స్పష్టంగా తెలలేదు. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఈ రాకెట్ భూమి నుంచి 700 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ దాకా వెళుతుంది. దీని ద్వారా ఎటువంటి ఉపగ్రహాలు విడిచిపెట్టడం లేదు. కేవలం పరిశోధనల కోసం రూపొందించిన రాకెట్లలో ఇది కూడా ఒకటి. అయితే ఈ ప్రయోగ విజయం తర్వాత అగ్నికుల్ సంస్థతో పాటు మరిన్ని ప్రైవేటు స్టార్టప్‌లు కూడా తమ రాకెట్లు తయారు చేసుకొని శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి ముందుకు వస్తారని ఇస్రో శాస్త్రవేత్తలు సైతం ఎదురు చూస్తున్నారు.

# సంకట చతుర్దశి హోమాలు: అభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద సోమవారం సంకట చతుర్థశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిదిగా హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సంకటహర చతుర్థశి ఏర్పాటు చేసారు. ప్రతి కుటుంబం గణపతి హోమాలు



జరుపుకునే రీతిలో ఏర్పాట్లు చేసారు. ఆయన ఈ సేవను అర్జిత సేవగా మార్చారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయార్చకులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారికి విశిష్ట అలంకారం నిర్వహించారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ ఇన్సెపెక్టర్ నాగభూషణం, వేదపండితులు శ్రీవత్సవ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేకాహ్వానితులు పాల్గొన్నారు.

# సకాలంలో మండల కేంద్రాలకు స్కూల్‌బ్యాగ్‌లు : ప్రవీణ్‌ప్రకాష్

**విజయవాడ, మే 27, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్దినీవిద్యార్ధులకు ఉచింతం ఇచ్చేందుకు గానూ మండల కేంద్రాలకు స్కూలు బ్యాగ్‌లు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీకి తగు చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ తెలిపారు. దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అంతరాష్ట్ర రాకపోకల మధ్య ఆంక్షలు ఉన్నాయని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా స్కూల్‌బ్యాగ్‌లు తయారయ్యే పరిశ్రమల నుండి బ్యాగులను మండల కేంద్రాలకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. బ్యాగులను 250 ట్రక్కుల ద్వారా మన రాష్ట్రానికి తరలించటానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. మండల కేంద్రాలకు చేరేందుకు ట్రక్‌లు వివిధ రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దులు దాటాల్సి ఉండటంతో ఇబ్బందులు లేకుండా ప్రతి ట్రక్ డ్రైవర్‌కు అండర్‌టేకింగ్ ఇచ్చినట్లు వివరించారు. ప్రతి చెక్‌పోస్టులోనూ సదరు డ్రైవర్‌లు అండర్‌టేకింగ్ లెటర్ చూపించి గమ్య స్థానాలకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రశ్నేలేదని ఆయన తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు యూనిఫాం, బ్యాగ్, షూస్, నోటుపుస్తకాలు పంపిణీ చేయాలని ఆయన వివరించారు.

# కళ్లు తేలేస్తున్న మీనం, డిఒతో మొప్పలాడక తేలుతున్న చేపలు

**ప్రభాతవార్త: నరసాపురం:** కొల్లేరు ప్రాంతం నుండి కోస్తా తీరం వరకు చేపల చెరువులకు ఎండగండం ఏర్పడింది. రెమాల్ తుఫాన్ ఆరంభం నుండి వాతావరణంలో పెనుమార్పులు వచ్చాయి. వాయుగుండం ఎలా వున్నా చేపకు, రొయ్యకు మాత్రం గండం ఏర్పడింది రైతుకు తట్టుకోలేని దెబ్బ తగిలింది తాగే సోడాకన్నా చేప పదికే దొరుకుతోంది. కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడితే మరికొన్ని చోట్ల చిరుజల్లులతో మబ్బులు సరిపెట్టాయి. ఆకాశంలో మబ్బులు నేలమీద మాత్రం వేడి అగ్నిగుండంగా మారి జీవరాశులను గజగజలాడిస్తోంది. ఇందులో చేపల చెరువుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. చినుకు పడితే చాలు చేపలకు ఆయుష్షు తీరుతోంది. కొల్లేరు ప్రాంతం కైకలూరు, ఆకివీడు, ఉండి ప్రాంతాల్లో చేపలు చెరువులు ఎక్కువ ఏ రకం చేప అయిన ఇక్కడ నుండి ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. చేపపిల్ల నుండి ఎగుమతి చేపవరకు కూడా ఈ ప్రాంతం ప్రసిద్ధి డెల్టా మొత్తంలో ఎగుమతి అయ్యే చేపల్లో 60శాతం ఈ ప్రాంతం నుండే ఎగుమతి అవుతాయి. లారీల పైన, రైళ్ళ ద్వారా వేల కిలోమీటర్లు చేపలు ఎగుమతి చేస్తారు. సాధారణంగా వేసవిలో ఆక్సిజన్ లోటు చేరువులకు ఉంటుంది. ఇందుకు ఎక్కడికక్కడ చేరువుల్లో ఏరియేటర్స్ ఏర్పాటు చేస్తారు. వీటితో పాటు ఆక్సిజన్ అందించే పౌడర్లు వినియోగిస్తారు అయితే గత 4రోజులుగా వున్నా వాతావరణం వల్ల ఇవిఏవి చేరువులపై పనిచేయలేదు. రొయ్యల చెరువులు, చేపల చెరువులు ఆక్సిజన్ లోటుతో చేరువుల్లో సరుకు తెప్పల్లా తేలిపోయాయి. గత 2రోజుల నుండి ఈ ప్రభావం ఎక్కువగా వుండడం వల్ల ఆకివీడు, కైకలూరు, మొగల్తూరు, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగుడెం మార్కెట్లకు దొరకపోవడంతో వేల టన్నుల్లో చేప డెల్టాలో నిలిచిపోయింది. గతంలో చేతిలో ఆర్డర్‌లు వుండేవి. సీజన్‌లో 200 నుండి 300 లారీలు బయటకు వెళ్ళేవి. ఉండి, ఆకివీడు, కొల్లేరు, కైకలూరు ప్రాంతాలలో 100 నుండి 200 ఎకరాలు ఏక చెరువులు వున్నా ప్రాంతాలు వున్నాయి వీటిల్లో ఒకేసారి 10 నుండి 20 లారీల సరుకు ఎగుమతి చేస్తారు. ఏప్రియల్ 15 నుండి సముద్రంలో వేటను నిషేదించారు ఇది జూన్ 15 వరకు ఉంటుంది. ఈ 60 రోజుల్లోను అత్యధికంగా చేపను ఎగుమతి చేస్తారు రేటు కూడా ఆమోదయోగ్యంగా వుంటుంది. అయితే గత 2 సంవత్సరాల నుండి ఆక్వాకు శని పట్టుకుని వదలడంలేదు. ఓ వైపు లీజులు, కరెంటు చార్జీలు, భారీగా పెరిగిన మేతలు, అందుబాటులో లేని డీఓపితో పాటు నీటి నాణ్యత కూడా బలహీనపడింది. మురుగు కాలువలు తవ్వకపోవడంతో డ్రైయిన్ వాటర్ పూర్తిగా కలుషితమవుతోంది. ప్రధానంగా మురుగు కాలువల్లో గుర్రపుడెక్క సమస్యతో పాటు, మొలాసిస్ రసాయనాలు, రొయ్యలు ఎగుమతి కేంద్రాల ఫ్యాక్టరీల నుండి వచ్చే రసాయనాలతో కొల్లేరు నుండి మొగల్తూరు, గొంతేరు,

కాజా, సరిపల్లి, యనమదుర్రు, నక్కల, దర్భరేవు డ్రైయిన్‌లు దుర్భరంగా మారాయి. నీటి నాణ్యత పడుపోవడంతో చెరువు అడుగుభాగంలో అమ్మోనియా కూడా విపరీతంగా పెరిగి చేపల ప్రాణంమీదకు వస్తోంది. తద్వారా ఆక్వా రైతులకు ఊపిరి ఆడడంలేదు.

2015 లో కిలో చేప రూ.100 లుకు రైతు వద్ద పలికేది, 2024 లో కూడా ఇదే ధర కొన్ని సందర్భల్లో అంతకంటే హీనంగా చేపల ధరలు ఉన్నాయంటే ఆక్వా ఎంతో అడుక్కుపోయిందో బోదపడుతోంది.

## రైతులకు లక్షల్లో నష్టం, కొల్లేరు నుండి కోస్తా వరకు చెరువులకు గండం

శీలావతి, బొచ్చా, జడ్డువా, గడ్డిచేప, రూప్‌చంద్ చేపలు టన్నుల కొద్ది మార్కెట్‌కు చేరాయి. చేపలు మార్కెట్‌ను ముంచెత్తడంతో కిలో 10నుండి 20 లుకు అమ్ముకోవల్సి వచ్చింది. ఒక్కసారిగా వందలు టన్నులు రొయ్యాచేప రావడంతో ఐస్



కొరత కూడా తీవ్రమైంది. ఐస్ దొరక్కా చేపలను నిల్వ చేయలేక రైతులు టన్నుల కొద్ది చేపలను మురుగుకాలువల్లో పోసారు. 3 నుండి 5 కిలోల చేపలు అధికంగా చనిపోయాయి. పెద్దఎత్తున రూప్‌చంద్ కూడా డ్యామేజ్ అయ్యింది. డీఓ రావడంతో ముందుగా దెబ్బతినేది రొయ్య, రూప్‌చంద్ ఎక్కువగా వుంటుంది అత్యధికంగా మే నెలలోనే చేప ఎదుగుదల ఉంటుంది కానీ ఈసారీ నీటి కొరత, వాతావరణంలో మార్పులు రేటు లేకపోవడం, ఎగుమతికి డిమాండ్ లేక ఆర్డర్‌లు



నిత్యాన్నప్రసాద పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# ఇంద్రకీలాద్రిలో నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, మే 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం సికింద్రాబాద్‌కు చెందిన పి సునంద దంపతులు రు.1,00,001ల విరాళాన్ని ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు

అనంతరం దాతలకు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.

# కుక్కల దాడిలో వ్యక్తి మృతి! మరొకరికి తీవ్ర గాయాలు

**పార్వతీపురం, మే 27 ప్రభాతవార్త :** జియ్యమ్మవలస మండలం బిత్రాపాడుకు చెందిన నీరస శంకరరావు, సిర శంకరరావు అనే ఇద్దరు వ్యక్తులు బహిర్భూమికి వెళ్లగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో ఈ దాడిలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరోకరి పరిస్థితి విషమంగా మారిన ఘటన మన్యం జిల్లాలో చోటుచేసుకుంది. చినమేరంగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నీరస శంకరరావు (40) మృతి చెందాడు.

నెల రోజుల క్రితం ఈ విధంగానే ఒక వృద్దురాలిపై కుక్కలు దాడి చేయగా ఆమె మృతి చెందింది.

# జగ్గయ్యపేటలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై ఆకస్మిక తనిఖీలు

## - పిడిఎస్ అధికారుల దాడులు



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో దుకాణాలు తనిఖీచేస్తున్న మున్సిపల్ యంత్రాంగం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల అమ్మకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాలు, గోడౌన్లలో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వలు చేశారని సంబంధిత మున్సిపల్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాల కాలంగా చట్టవ్యతిరేక పనులు కొనసాగుతున్నాయని ప్రతిపక్షాలు, సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు, ఫోటోలు, వీడియోలు హల్‌చెల్ చేసినా స్పందించని ప్రభుత్వ యంత్రాంగం తమ ఉనికి ఇంకా ఉందని నిరూపిస్తూ తనిఖీలు చేయటం పట్టణవాసుల్ని విస్మయానికి గురిచేసింది. అనధికార క్వారీల్లో ఇసుక, గ్రావెల్ మైనింగ్ చేస్తున్నా, ఖాళీస్థలాల్లో గుట్టలు గుట్టలుగా ఇసుక నిల్వచేసి పలు ప్రాంతాలకు తరలిస్తున్నా ప్రజల నుండి, పత్రికల నుండి సమాచారం అధికారులకు వెళ్ళినా దానికి ప్రత్యేక విభాగం ఉందంటూ తమ బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు ఇంకా వారంలో ఎన్నికల ఫలితాలు రానుండగా తాము శాఖాపరమైన విధులు నిర్వర్తిస్తున్నట్లు నిరూపించుకునేందుకు సోమవారం చేసిన తనిఖీలు ముక్కున వేలేసుకునే చందాన ఉన్నాయని సిటిజనుల నుండి విమర్శలు వచ్చాయి. గోడౌన్లలో పిడిఎస్ బియ్యం నిల్వచేశారని ఫోన్ ద్వారా తహసీల్దార్‌కు ఫిర్యాదు రావటంతో ఆర్ఐ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని నాలుగు దుకాణాల్లో ఆరు శాంపిల్స్ సేకరించారు. ఇదిలా ఉంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ మిఠాయి కర్రలు, బెలూన్ల కోసం వాడే ప్లాస్టిక్ కర్రల వాడకం రద్దు చేయటం జరిగిందని, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం రద్దుచేసిందని ఆయన తెలిపారు. ఈక్రమంలో భాగంగానే తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. అయితే తనిఖీల్లో పట్టుబడిన వాటి గురించి, జరిమానాలు విధించిన వివరాల గురించి మాత్రం వెల్లడించలేదు మరి !

# కోర్టులోనే కన్నీటిపర్యంతమైన ఎంపి స్వాతిమలివాల్

**న్యూఢిల్లీ, మే 27 :** రాజ్యసభ ఎంపీ స్వాతి మలీవాల్ ఢిల్లీలోని హజారీ కోర్టులో కన్నీటి పర్యంతమయ్యారు. తనపై ఆప్ పెట్రోల్ ఆర్మీ తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేస్తోందని వాపోయారు. ఓ యూట్యూబర్ విషయాన్ని ఆమె ప్రస్తావించారు. యూట్యూబ్ కారణంగా తనకు బెదిరింపు వస్తున్నాయంటూ న్యాయస్థానానికి ఫిర్యాదు చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు భిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై నేడు హజరీ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా అతడి లాయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసంలో సీసీ కెమెరాలు లేని ప్రదేశాన్ని ఎంచుకొని అక్కడే దాడి జరిగినట్లు మహిళా ఎంపీ చెబుతున్నారని ఆరోపించారు. అక్కడ రికార్డింగ్ సాధనాలు లేవన్న విషయం ఆమెకు తెలుసునన్నారు. మే 13న ఆమె సీఎం ఇంట్లోకి అనుమతి లేకుండా ప్రవేశించడం అతిక్రమణే అని కోర్టుకు వెల్లడించారు. ఎంపీ అయినంత మాత్రాన ముఖ్యమంత్రి ఇంట్లోకి ఆ రకంగా ప్రవేశించే అనుమతి ఇచ్చినట్లు కాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆమె సమస్యలు సృష్టించారని చెప్పారు. ఈ ఆరోపణలను విన్న మలీవాల్ ఒక్కసారి కన్నీటి పర్యంతమయ్యారు. ఇక వాదనలు వినిపించే సమయంలో ఆమె పలుఅంశాలను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన నాటి నుంచి బీజేపీ ఏజెంటని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ట్రోల్ ఆర్మీ తనను వేదిస్తోందని పేర్కొన్నారు. వరుసగా ప్రెస్‌మీట్లు ఏర్పాటు చేసి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. భిభవ్‌కుమార్ సామాన్యవ్యక్తి కాదని గుర్తు చేశారు. గతంలో ఆప్ వాలంటీర్‌గా



పనిచేసిన ఓ యూట్యూబర్ తనపై ఏకపక్షంగా ఓ వీడియో పోస్టు చేసిన నాటి నుంచి అత్యాచారం, హత్య బెదిరింపులు వస్తున్నాయని వెల్లడించారు. భీభవ్ కుమార్‌కు బెయిల్ ఇస్తే తనకు, తన కుటుంబానికి ప్రమాదం పొంచి ఉంటుందని పేర్కొన్నారు. ఇక మలీవాల్ స్పందిస్తూ బిభవ్‌కుమార్ వాదన ప్రకారమే సీఎం నివాసంలోకి ఆమె చొరబడి ఉల్లంఘులకు పాల్పడితే నాడే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మరోవైపు ఢిల్లీ పోలీస్ కౌన్సిల్ కూడా మలీవాల్ వాదనను బలపర్చేలా స్పందించింది. 'ఆమెను కేజ్రీవాల్ అక్కడ వేచి ఉండాలని సూచించినపుడు నిబంధనలు ఉల్లంఘించినట్లు ఎలా అవుతుంది. భిభవ్ కుమారే ఉల్లంఘనలకు పాల్పడ్డారు' అని తెలిపింది. వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ పిటిషన్‌ను రిజర్వులో పెట్టింది. యూట్యూబర్ ధ్రువ్‌రాథీ తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వీడియోలను పోస్టు చేసినప్పటి నుంచీ బెదిరింపులు మరింత ఎక్కువయ్యాయని స్వాతి ఆరోపించారరు. 'స్వతంత్ర జర్నలిస్టులమని చెప్పుకొనే ఇలాంటి వ్యక్తులు ఆప్ ప్రతినిధుల్లా ప్రవర్తించడం సిగ్గుచేటు.

వార్త

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండటం అదృష్టం. అసలు స్నేహితుల అవసరం రాకపోవడం ఇంకా అదృష్టం.

-ఆస్కార్‌వైల్డ్

# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాది

**అలవాటుగా ఓట్లు వేయకూడదనుకున్న వారి ప్రవృత్తిని మార్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పాలకులదే కాదు ప్రతిపక్షాలది కూడా. బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం అలవాటు చేయాలి. చట్టప్రకారం చర్యలు అలాంటి వారి మీద తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ కొన్ని సౌకర్యాలు ఓట్లు వినియోగించుకోని వారికి తగ్గించే విధానం ప్రవేశపెట్టే ఓటర్ల సంఖ్య ప్రతి ఎన్నికకూ పెరగడంతోపాటు, ఓటు పవిత్రతను ప్రతి పౌరుడికీ తెలియచేసినట్లవుతుంది. ఆన్‌లైన్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెటు, ఉద్యోగస్థులు ఉండే చోటనే ఓట్ల పోలింగ్ లాంటివి మనదేశంలో ఆలోచించవచ్చు. కానీ వాటి దుర్వినియోగం అపరిమితంగా ఉంటుంది. అంతకంటే క్రమపద్ధతిలో ఓటింగ్ పోలింగ్ బూతులలో జరగటమే మేలు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్సు (ఇ.వి.యం) వచ్చిన తర్వాత రిగ్గింగ్ లాంటివి తక్కువయ్యాయి. ఓటింగ్ నమోదు పద్ధతి మీద నమ్మకం పెరిగింది.**



రావులపాటి సీతారాంరావు

ఎవరెన్ని చెప్పినా ఈ సార్వత్రిక ఎన్నికలలో మహిళలు, బహుజనులు, అన్నివర్గాలకు చెందిన అభ్యర్థులు ఎంత సఖ్యతతో విజయం సాధిస్తారో ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతనే తెలుస్తుంది. ఎన్ని గొప్పలు చెప్పుకున్నా ప్రజాస్వామ్యంలో కేవలం రెండు,మూడు పెద్ద కులాలు బహుళ సంఖ్యలో గెలిచి అధికారంలోకి వచ్చినప్పుడు ఈ దేశంలో,రాష్ట్రాలలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాం అని చంకలు గుద్దుకుంటే ప్రయోజనం లేదు. అన్నివర్గాల ప్రతినిధులు అసెంబ్లీలో, పార్లమెంటులో కనపడితేనే ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టినట్లుగా భావించాలి. గణాంకాలలోకి పోవటం లేదు. ఎందుకంటే అవి ప్రజాస్వామ్యవాదులను మరింత నిరుత్సాహానికి గురిచేస్తాయి. ఆడవారు సీట్లు పొందుతున్నారంటే పెద్దకులాలకు చెందినవారే. మహిళలకు అంతమాత్రాన పెద్దపీట వేసామని ఏ పార్టీ చెప్పుకున్నా, అది పరిగణనలోకి తీసుకోవడం వల్ల ప్రయోజనం లేదు. వెనుకబడిన వర్గాల వారిని ఈసారి ఎక్కువ సంఖ్యలో ఎన్నికలలో నిలబెట్టామని ఏ పార్టీ చెప్పుకున్నా అవి రిజర్వేషన్లకు లోబడి ఇచ్చినవే అని గుర్తుచేయక తప్పదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా రిజర్వేషన్ల వల్లనే కొంతవరకు ప్రాతినిధ్యం లభిస్తున్నది. నిజానికి సెక్యులర్‌గా రాజ్యాంగం నిర్దేశించినప్పటికిని కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు లేవు కూడా! ఓట్ల కోసం ప్రతిపార్టీ, వారిని పరిగణనలోకి తీసుకొని సీట్లను పంచుతున్నమాట నిజం. అంతేకానీ సమాజంలోని ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న కనీస మౌలిక సూత్రాన్ని గుర్తించకపోవడం, అందరూ ఆలోచించక తప్పదు. ఇది నాదేశం,ఇది నా రాష్ట్రం అన్న భావన ఎప్పుడు కలుగుతుందంటే చట్ట సభలలో అన్ని వర్గాలకూ సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే. అనేక కారణాల వల్ల ముఖ్యంగా రాజకీయ పలుకుబడి, ఆర్థిక స్థితిగతులు, వెనుకబడినతనం, ముఠాతత్వం, పెత్తందారీతనం,ఇంకా సమాజంలో భాగంగా ఉండటం చేత ఎన్నికలలో దేశమంతటా పోలింగ్ తక్కువగా జరుగుతున్నది. ప్రతి ఎన్నికకూ ఓటర్లు తమ ఓట్లను నమోదు చేసుకోవడం పలచబడుతున్నది. విద్యార్జన పెరిగినా ఈ నిష్పత్తి పెరగడంలేదు. విపరీతమైన పరిస్థితులు రాష్ట్రంలోనో దేశంలోనో ఏర్పడినప్పుడే ఓటర్లు బారులుతీరి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

ఇది ఎవరూ కాదనలేని నిజం. 2024 ఎన్నికలలో కూడా ఇప్పటివరకూ జరిగిన ఫేజ్‌లలో పోలింగ్ శాతం 70 శాతం లోపే దేశమంతటా ఉందని ఎలక్షన్ కమిషన్ చెప్పటం గమనార్హం. 1957 నుంచి 2019 మధ్యలో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఓటర్లు పాల్గొనటం గణనీయంగా తగ్గింది.బాగా పట్టుదలలు పార్టీలలో పెరిగినప్పుడే ఓటర్ల సంఖ్య పెరగడం గమనార్హం. పదవిలో ఉన్నవాడిని దించేందుకు ఓట్ల సంఖ్యను పెంచటాన్ని ఓటర్లు ఎక్కువగా పాల్గొని, బూతుల దగ్గర క్యూలు కడుతున్నారు.పోటీ పెద్దగాలేని చోట తామంతట తాము వచ్చి ఓటుహక్కును వినియోగించుకొనే అలవాటు ఇంకా మనకు అబ్బకపోవడం విచారకరం. ఎన్నికలు




ప్రజాస్వామ్యానికి పునాది. బాధ్యత వహించే ప్రతినిధులను ఎన్నుకోవడం ప్రజాహక్కు. క్రమేపీ లిటరసీ బాగా పెరిగిందని మురిసిపోతున్న మనదేశంలో ప్రజాస్వామ్యంలో ఓటు విలువను, ప్రతినిధుల బాధ్యతలను పాలకుల సుపరిపాలనా దక్షతనూ పక్కకు నెట్టేస్తున్నామా అన్న ఆలోచన బాధాకరంగా ఉంది. 2024లో ఎన్నికల్లో ఓటర్లు తక్కువగా పాల్గొనడానికి బహుశ మండిపోతున్న ఎండలు, కోవిడ్ ఎఫెక్టు, ఉద్యోగానికి దుమ్మాకొట్టడం ఇష్టం లేకనో, అన్నిటినీ మించి ఓటర్లు నిరాసక్తత కారణాలుగా చెప్పుకోవచ్చు. ఫలానా పార్టీ ఎట్లయినా గెలుస్తుంది. ఓటు వేయడం అనవసరం అన్న ఆలోచన కూడా ఓటర్ల నిరాసక్తతకు కారణం కావచ్చు.ధరల పెరుగుదలను ప్రొటెస్టు చేసే విధంగా, ఓటర్లు భావించారేమో. ఎలక్షన్ల ముందు చేసే సర్వేలు కూడా ఓటర్లను అయోమయానికి గురిచేసి వారి ఓటు వినియోగపు ఆలోచన మీద ప్రభావం చూపుతున్నాయి. కాంగ్రెసు పార్టీకి మన దేశంలో వారికున్న సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండిపడడంతో అప్పటి కాంగ్రెసువాదులు పోలింగ్‌లో పాల్గొనటం తక్కువయింది. కానీ పెన్షన్లు పొందే వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం, తాయిలాల ప్రభావంగా చెప్పుకోవచ్చు. ముఠా కక్షల వల్ల రాయలసీమ లాంటి ప్రాంతాలలో ఊళ్లకు ఊళ్లు ఎన్నికలను బహిష్కరించేవి! నక్సలైట్ల బహిష్కరణతో కొన్ని గ్రామాలు ఎన్నికలలో పాల్గొనకపోయేవి. కానీ ఇప్పుడు అలాంటి పరిణామాలు కనపడకపోవడం సంతోషకరంగా భావించాలి. అలవాటుగా ఓట్లు వేయకూడదనుకున్న వారి ప్రవృత్తిని మార్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పాలకులదే కాదు ప్రతిపక్షాలది కూడా. బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం అలవాటు చేయాలి. చట్టప్రకారం చర్యలు అలాంటి వారి మీద తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ కొన్ని సౌకర్యాలు ఓట్లు వినియోగించుకోని వారికి తగ్గించే విధానం ప్రవేశపెట్టే ఓటర్ల సంఖ్య ప్రతి ఎన్నికకూ పెరగడంతోపాటు,ఓటు పవిత్రతను ప్రతి పౌరుడికీ తెలియచేసినట్లవుతుంది. ఆన్‌లైన్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెటు, ఉద్యోగస్థులు ఉండే చోటనే ఓట్ల పోలింగ్ లాంటివి మనదేశంలో ఆలోచించవచ్చు కానీ వాటి దుర్వినియోగం అపరిమితంగా ఉంటుంది. అంతకంటే క్రమపద్ధతిలో ఓటింగ్‌పోలింగ్ బూతులలో జరగటమేమేలు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్సు (ఇ.వి.యం) వచ్చిన తర్వాత రిగ్గింగ్ లాంటివి తక్కువయ్యాయి. ఓటింగ్ నమోదు పద్ధతి మీద నమ్మకంపెరిగింది. అయితే వి.వి.పాడ్ సౌకర్యం కొందరికే అర్థం అవుతుండటం వల్ల ముఖ్యంగా గ్రామస్థులలో పాత పద్ధతే మేలు అన్నఆలోచన కూడాఉంది. కానీ మన దేశంలో ఇ.వియంకు క్రమేపీ ఓటర్లు అలవాటు పడుతున్నారు. మళ్లీ పాతపద్ధతి పునరుద్ధరించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఏవిధంగా ఇప్పుడున్న ఓటింగ్ విధానాన్ని మరింత మెరుగుపర్చాలన్న ఆలోచనే చేయాలి. వృద్ధులకు ముఖ్యంగా 85 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటిదగ్గరే ఓట్లు పోల్ చేసుకోవడం అనేది మంచి పరిణామం! పోలింగ్ బూతుల్లోకి ఓటు వినియోగం చేసుకొనే ఓపిక చాలా మంది వృద్ధులకు తక్కువగా ఉంటుంది. అందుకనే ఈ ఎన్నికలలో ఈపద్ధతిని అలాంటి వారు సద్వినియోగపర్చుకుంటున్నారు. ఓటర్లు పోలింగ్ ప్రదేశాలకు వెళ్లడానికి ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలి. ఎన్నో ఉచితాలు తాయిలాలుగా చూపిస్తున్న ఈకాలంలో ఆమాత్రం సౌకర్యం ఓటర్లకు కల్పించడం ఒక బాధ్యతగా ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదు.ఓట్ల పండుగగా భావించిన సాంప్రదాయం పోనివ్వకూడదు. ఓట్లు దండగ అన్న ఆలోచనకు తావీయకూడదు. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని ప్రతికూల పరిస్థితులున్నా మనదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి కారణం ప్రతి అయిదు సంవత్సరాలకు జరిగే ఎన్నికల వల్లనే. •

# మోసాల వలయంలో యువత

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు.యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభివృద్ధికోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీయువకులే కాదు.ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశనిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపుకాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టు ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక, దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగాఉంది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తనకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో, అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులుచేసిన మెరికల్లాంటి యువతీయువకులు దేశాలబాట పడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో చదువుకున్నామని వారికి తెలుసు.ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే తెలుగు రాష్ట్రాలు మొదటివరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. 2022-23లో దేశ, విదేశాల నుంచి అమెరికాకు దాదాపు పది లక్షల మందికిపైగా వెళ్లితే అందులో భారత్ నుంచి సుమారు రెండులక్షల ఎనభైవేల వరకు ఉండవచ్చునని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి.నిన్న, మొన్నటి వరకు అమెరికా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువుల కొరకు వెళ్తున్న విద్యార్థుల్లో అగ్రస్థానంలో చైనా ఉన్నా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. చైనా నుంచి వచ్చేవారి సంఖ్య తగ్గింది. భారత్ ఆస్థానానికి చేరుకునే అవకాశాలు కన్పడుతున్నాయి. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఆంగ్ల అర్హతపరీక్ష ట్రోఫెల్‌కు హాజరయ్యే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. 2017 నుంచి 2022 వరకు ఆరేళ్ల కాలంలో ముప్పైలక్షల మందికిపైగావిదేశాల్లో ఉన్నత విద్యకోసం తరలివెళ్లారని కేంద్ర ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. ఇదేస్థాయిలో పెరిగితే 2025 సంవత్సరంలోనే దాదాపు ఇరవై లక్షల మందికిపైగా భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్తారని అంచనాలు వెలువడుతున్నాయి. వీరంతా ఉన్నత విద్యకో సమేకాదు చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ తల్లిదండ్రులకు భారం కాకుండా అక్కడ కాలంగడుపుతున్నారు.విద్య పూర్తిఅయిన తర్వాత కూడా అక్కడే ఏదో చిన్నోచితక కొలువు సంపాదించుకుని జీవనం సాగించేందుకు తపన పడుతున్నారు. మరొకపక్క భారత్ నుండి యువ తను ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు మోసంచేసి తీసుకువెళ్లి వారితో సైబర్ నేరాలు చేయిస్తున్న ఉదంతం ఒకటి ఇటీవల బయట పడింది. ఎంతో కాలంగా ఆడపా దడప జరుగుతున్నా ఈసారి పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుంచి కూడా యువతను దగాచేశారు. ఇటీవల తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ నుంచి తొమ్మిదివందల యుఎస్ డాలర్ల వేతనంతో కొలువులు ఇప్పిస్తామని ఒక ముఠా దాదాపు మూడువందల మందికిపైగా యువకులను కాంబోడియా తీసుకుపోయారు.అక్కడకు వెళ్లిన తర్వాతకానీ సైబర్ నేరస్తుల ముఠాల చేతిలో బందీలుగా మారామని తెలుసుకోలేకపోయారు. సిరిసిల్లకు చెందిన ఒక విద్యార్థి ఎలాగో బయటపడి అక్కడి రాయబార కార్యాలయానికి ఫిర్యాదుచేశాడు. వారి సహకారంతో భారత్‌కు రాగలిగారు. అదే క్యాంప్‌లో తెలుగువారితోసహా దాదాపు మూడువందల మందికిపైగా భారతీయ యువకులున్నట్లు వెలుగు చూసింది. ఇటీవల వారంతా తెగించి శిబిరాలనుంచి బయటకు వచ్చి కాంబోడియాలో ఆందోళన నిర్వహించారు. దీంతో అధికారులు జోక్యం చేసుకొని నాలుగు రోజులక్రితం విశాఖ పట్టణానికి చెందిన ఇరవై నాలుగు మంది యువకులను తిరిగి స్వస్థలానికి పంపించారు. అక్కడ ఇంకా క్యాంపులున్నాయని, ఎంతో మంది భారతీయ యువకులు బందీలుగా ఉన్నారని సమాచారం. తెలంగాణ స్టేట్‌సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసునునమోదు చేసు కొని దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భారీ ఎత్తున ఈ దగా జరుగుతోందని ఐదువందల కోట్ల రూపాయలకు పైగా నిరుద్యోగుల నుంచి కొల్లగొట్టి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ మోసాలపై దేశవ్యాప్తంగా ఫిర్యాదులు అందడంతో కేంద్ర హోంశాఖ విదేశీవ్యవహారాల శాఖ ఇండియన్ సైబర్ కోఆడినేషన్ సెంటర్ తదితర విభాగాలు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాయి.ఇలాంటి సంఘటనలు యువజనుల్లో నిరుత్సాహం పెంచుతున్నాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. అందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టాలి.

ఏదైనా ఒక లక్ష్యంతో గట్టిగా కృషి చేస్తే ప్రతి వ్యక్తికీ నేడు కాకపోయినా రేపైనా విజయావకాశం వచ్చి తీరుతుంది.



షేక్‌స్పియర్

గొప్ప వ్యక్తులు ఆశయాల కోసం జీవిస్తే దుర్భరులు ఆశల కోసం జీవిస్తారు.



సర్వేపల్లి రాధాకృష్ణ

# రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తే ఆహార సంక్షోభమే

సి.ఎన్.మూర్తి

మనదేశంలో రాజకీయ నాయకుడి కొడుకు రాజకీయ నాయకుడు అవుతున్నాడు. డాక్టర్ కొడుకు డాక్టర్ అవుతున్నాడు. లాయర్ కొడుకు లాయర్ అవుతున్నాడు. యాక్టర్ కొడుకు యాక్టర్ అవుతున్నాడు. ఇలా వృత్తిపరంగా తండ్రులకు కొడుకులు అందివస్తూ వారి తండ్రుల వృత్తులలోనే స్థిరపడుతున్నారు. కానీ రైతు కొడుకు ఎందుకు రైతు అవటం లేదు? ఇది లక్షడాలర్ల ప్రశ్న? రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తేఆహార సంక్షోభమే. దేశరక్షణ విషయంలో తన ప్రాణాలు ఏ క్షణమైనా పోతాయని తెలిసి విధి నిర్వహణ చేసేవాడు సైనికులైతే దేశ ప్రజలకు పట్టెడన్నం పెట్టే విషయంలో ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాల వల్ల తాను తీవ్రంగా నష్టపోతున్నానని తెలిసికూడా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్నవారు రైతులు. అటు దేశరక్షణలో సైనికులు, ఇటు ఆహార ధాన్యాల ఉత్పత్తుల విషయంలో రైతులు తమ విధి నిర్వహణను నిర్వర్తించకపోతే భవిష్యత్‌ను ఊహించుకోలేం. ఈ ఇరువురు వారి విధులను నిర్వర్తించకపోతే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని దినదిన గండంగా రోజు వెళ్లబుచ్చుతూ ఆహారం కోసం అలమటించే పరిస్థితులు ఎదురవుతాయి. అందుకే మన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జైజవాన్, జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చారు. ఇంతకీ రైతులు వ్యవసాయం చేసేందుకు విముఖత చూపడానికి కారణాలు విశ్లేషిస్తే ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాలు తగిన గిట్టుబాటు ధర లభించకపోవడం, రియల్ ఎస్టేట్ పేరుతో కమతాల సాగువిస్తీర్ణం తగ్గిపోవడం, తదితర కారణాలవల్ల రైతులు వ్యవసాయం చేసేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. వ్యవసాయంలోనే సాయం ఉంది. ఇంగ్లీషుప్రకారం అగ్రికల్చర్‌లో కల్చర్ ఉంది. ఈరెండు మాటల ప్రకారం సమాజానికి సాయం,కల్చర్ నేర్పింది రైతే అని చెప్పుకోవచ్చు. కానీ దేశానికి అన్నంపెట్టే రైతు నేడు ఆకలితో అలమటిస్తున్నాడు. ఒకపక్క ప్రజల ఆకలి తీరుస్తూ మరోపక్క ప్రకృతి విలయాలకు గురవుతున్నాడు. ప్రకృతిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుకు ప్రకృతిసాయపడక తన ప్రకోపాన్ని చూపిస్తోంది. ఖరీఫ్, రబీ సాగులో తగిన వర్షాలు, విత్తనాలు లేకపోవడం అష్టకష్టాలు పడి సాగుచేస్తే పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు, వరదలు, తెగుళ్లు, తదితర కారణాలవల్ల రైతుతీవ్రంగా నష్టపోతున్నాడు. మార్కెట్‌లో ఏ ఉత్పత్తిదారుడైనా తాను ఉత్పత్తి చేసే పంట, వస్తువుల ధరలను తానే నిర్ణయించుకొని దానిలో వచ్చే లాభనష్టాలను తానొక్కడే పొందుతున్నాడు. కానీ రైతుమాత్రం తాను పండించిన పంటకుధరను నిర్ణయించుకోలేకపోతున్నాడు. పంచభూతాల్లో ఒకటైన భూమిని నమ్ముకొని పదిమందికి పట్టెడన్నం పెట్టే రైతు నష్టాలఊబిలో కూరుకొనిపోతూ ఆమట్టిలోనే కలిసిపోతున్నాడు.కానీ భూమిని నాశనంచేసే వ్యక్తులు మాత్రం లాభాలు సంపాదిస్తూ నింగిలోకి దూసుకొనిపోతున్నారు. రైతుపడని కష్టనష్టాలులేవు. ఎదుర్కోని సంక్షోభాలు లేవు. వీనట్నింటిని ఎదుర్కొంటూ ప్రజలందరికీ అన్నంపెడుతూ తాను మాత్రం పురుగుల మందుతాగి, చివరకు రైతు తనప్రాణాలుకోల్పోతున్నాడు. ఎంత టెక్నాలజీ పెరిగినా, ఎన్నిసాఫ్ట్ వేర్లు వచ్చినా వ్యవసాయం మాత్రం కాయకష్టంతోనే సాధ్యమవుతుంది. పంట దిగుబడి తగ్గితే ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలు దొరకక అల్లాడిపోతారు. ఈ పరిస్థితులలో రైతులు వ్యవసాయాన్ని వదలి వేరే రంగాలకు వలసపోతే ఆహార ధాన్యాల ఉత్పత్తి పరిస్థితి ఏమిటనేది లక్షడాలర్ల ప్రశ్న. •

# ప్రజావాక్కు



## ఆకలి కష్టాలు

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం వేచియుండే గది 1లో అన్నప్రసాదం అందించే సిబ్బంది కాలహరణంతో, భక్తుల దగ్గర గొడవలతో చాలా మందికి ప్రసాదం అందట్లేదు. ముఖ్యంగా వృద్ధులకు,స్త్రీలకు, పిల్లలకు అన్నప్రసాదం పాలు ఆలస్యం చేయకుండా చాచిన చేయికి అందిస్తే అందరికి దొరుకుతుంది.తోపులాట, గొడవలు, తగ్గుతాయి.ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే కంపార్టుమెంట్‌లలో స్వామిదర్శనం కోసం వేచియుండే అందరి ఆకలి తీర్చినవారవుతారు. పర్యవేక్షకుల తోపాటు ఇద్దరు గార్డులను నియమిస్తే చాలావరకూ క్యూలైన్‌లు అదుపులోకొస్తుంది.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

## ప్రజల పొదుపు రేట్ పెరగాలి

నిజమే ఇప్పుడు కావాల్సింది నిజమైన ఆర్థికఅభివృద్ధి అంటే దేశ ప్రజల తలసరి ఆదాయంతోపాటు సమ్మిళిత మానవ వనరులఅభివృద్ధిఅంటే విద్యవైద్యం పౌష్టికాహారంతో కలగలిపిన వృద్ధి. మరి ఇది మూల పెట్టుబడి వృద్ధితో మాత్రమే వస్తున్నది. అందువల్ల ప్రజల పొదుపు రేట్‌పెరగాలి. అంటే ప్రజలు ఉపాధిలో నిమగ్నం కావాలి. ఉపాధి రావాలి అంటే మార్కెట్‌కు అనుగుణమైన కోర్సుల రూపకల్పన అవసరం. అంతమాత్రమే కాదు. సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా సామాజిక సమానత్వం దిశగా పాలసీలు రూపకల్పన అవసరం. ఇప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధితో కూడిన నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## నియంత్రణ లేని పుస్తకాల ఫీజు

త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకోసం ప్రచారం, ప్రవేశాలు, ఫీజువసూలు ప్రారంభమైంది.ఫీజులు పట్ల నియంత్రణ లేకపోవడం వల్ల మధ్యతరగతి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోయే అవకాశంఉంది. ఫీజులతోపాటు పుస్తకాల ఫీజు భారీగా వసూలు చేయడం చాలా అన్యాయం. అవసరం లేని పుస్తకాలను ప్రైవేట్ పబ్లికేషన్స్, నోట్స్‌ల పేరుతో పుస్తకాలు ధరకు రెట్టింపు ధరగా చేసి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ జరుగుతుంది. 'బుక్ ఫీజు' పేరుతో భారీగా వసూలు చేస్తున్న విధానాన్ని అరికట్టాలి.

-బి. సురేష్, అరసవెల్లి, శ్రీకాకుళంజిల్లా

## పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

ఈ వేసవి సెలవుల్లో కొంత సమయం పుస్తకాలు చదవడానికి కేటాయించడం మానసిక ఆనందానికి, వ్యక్తిత్వ నిర్మాణానికి, జ్ఞానాన్వేషణకు దోహదపడుతుంది. హైస్కూల్ స్థాయి నుంచి ఎవరైనా ఓ మంచి సైన్స్ పుస్తకం చదవాలనుకుంటే ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ తెలుగులో కాలం కథ పేరుతో విశ్వవిఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ రాసిన పుస్తకం మనల్ని విజ్ఞాన ప్రపంచంలో విహారింపచేస్తుంది.విశ్వఆవిర్భావ రహస్యాలు, గ్రహాలు ఏర్పాటుతోపాటు టాలెమీ భూకేంద్రక సిద్ధాంతం నుంచి నేటి ఆధునిక ఐన్‌స్టీన్ ద్రవ్యశక్తి తుల్యతా సమీకరణం వరకు కాలపరిణామంలో ఫిజిక్స్ సిద్ధాంతాలన్నీ అందరికి అర్థమయ్యే భాషలో వివరించడం జరిగింది.వీల్‌చైర్‌కే తన జీవితం పరిమితమైనా ఈశతాబ్దపు అత్యున్న త శాస్త్రవేత్తగా ఎదిగిన హాకింగ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

-ఫిజిక్స్ అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

## దూరదర్శన్లో ఎఐ యాంకర్లు

కృత్రిమ మేధకాలం నడుస్తున్న తరుణంలో దూరదర్శన్ కీలక నిర్ణయంతీసుకుంది. రైతులకోసం ప్రత్యేకంగా నడుస్తున్న ప్రత్యేక ఛానల్ డిడి కిసాన్‌లో మే 26 నుంచి ఇద్దరు కృత్రిమ మేధ యాంకర్లను ప్రవేశపెట్టనుంది. ఎఐక్రిష్, ఎఐ భూమి పేరిట ఈ టీవీ యాంకర్లు రానున్నారు. దేశంలో ఎఐ యాంకర్లు కలిగి ఉన్న తొలిప్రభుత్వ టీవీఛానల్‌గా డిడికిసాన్ గుర్తింపు పొందనుంది. యాంకర్లు ఎఐ అనుసంధాన కంప్యూటర్లు మనుషుల వలనే పనిచేస్తాయి. ఈయాంకర్లు 365 రోజులు 24 గంటలు నిరంతరాయంగా 50 భారతీయ, విదేశీ భాషలలో వ్యవసాయ సంబంధిత, ధాన్యంధరలు, వాతావరణం,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని అందచేస్తాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని దూరదర్శన్ కిసాన్ ఛానల్ అందిపుచ్చుకోవడం సంతోషకరం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పౌష్టికాహార లోపం


గత ఏడేళ్లుగా, గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల కారణంగా తీవ్రమైన పోషకాహార లోప సమస్యను ఎదుర్కొంటున్నారు. భారతదేశంలోని 47 లక్షల మంది గిరిజన పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక తెలియచేస్తోంది. ఇది వారి మనుగడ, అభివృద్ధి, అభ్యాసం, ఉత్పాదకతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# ఆహార అభద్రతను తొలగించేదెలా?

డిజె మోహనరావు

ఆకలితో ఉన్న వారికి ముందు అన్నం పెట్టు ఆ తర్వాత వేదం చెప్పు అంటారు స్వామి వివేకానంద. గాలి, నీరు తర్వాత ఆహారం మూడవ అత్యంత ప్రాథమికమానవ అవసరం. ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచ ఆకలి దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీర్ఘకాలిక ఆకలితో బాధపడుతున్న వందల మిలియన్ల మంది ప్రజల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగాపెట్టుకుంది.ప్రజలు ఆకలితో జీవించకుండా ఉండేలా స్థిరమైన, శాశ్వతమైన పరిష్కారాన్ని ఇది రూపొందిస్తుంది.2030లో దాదాపు 600మిలియన్ల మంది ప్రజలు దీర్ఘకాలికంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలి, పోషకాహారలోపానికి పరిష్కారాలకోసం చెబుతుంది. సంఘర్షణ, వాతావరణ మార్పు, పేదరికం వంటి ఆహార అభద్రతకు దోహదపడే వివిధ కారకాలపై దృష్టి పెడుతుంది.విద్య, మెరుగైన వ్యవసాయ పద్ధతులు, సమాజ సాధికారతద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నాలను వెతకడందీని లక్ష్యం. ఆహార కొరత, పోషకాహార లోపం అనేవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందనే కఠినమైన వాస్తవాన్ని నొక్కిచెబుతుంది. ఈ సంవత్సరం థీమ్ 'అభివృద్ధి చెందుతున్న తల్లులు - అభివృద్ధి చెందుతున్న ప్రపంచం' పోషకాహార లోపం గురించి అవగాహన పెంచడం, ఆకలి చక్రాన్ని విచ్ఛిన్నం చేయడంలో ప్రపంచానికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిఒక్కరికి తగిన ఆహారం పొందే హక్కు ఉంది.ఆహారం, జీవితం, స్వేచ్ఛ,పని, విద్య వంటి మానవ హక్కులు యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా గుర్తించబడ్డాయి. ప్రపంచవ్యాప్త పురోగతి ఉన్నప్పటికీ మిలియన్ల మందికి ఇప్పటికీ తగినంత ఆహారం అందుబాటులో లేదు. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ప్రకారం ఆకలి అనేది శరీరానికి తగినంత ఆహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే అసౌకర్యం లేదా బాధాకరమైన శారీరక అనుభూతి. ప్రపంచ రైతులు ఇప్పటికీ ప్రపంచ జనాభా కంటే ఎక్కువ తిండికి తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. అయినా ఆకలి కొనసాగుతోంది. సంఘర్షణ, పదేపదే వాతావరణ షాక్‌లు, ఆర్థిక మాంద్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 783మిలియన్ల మంది ప్రజలు ఆకలిని ఎదుర్కొంటున్నారు. 3.1 బిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఇది పేదలు, బలహీనవర్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. వీరిలో చాలా మంది వ్యవసాయ కుటుంబాలు, దేశాల్లో అంతటా పెరుగుతున్న అసమానతలను ప్రతిబింబిస్తాయి. ఆకలిని పోషకాహార లోపంగా కూడా సూచించవచ్చు అని తెలిపింది. ఆహార సంక్షోభాలపై తాజా గ్లోబల్ రిపోర్టు ప్రకారం 59 దేశాల్లో దాదాపు 282 మిలియన్ల మంది ప్రజలు 2023లో తీవ్రమైన ఆకలిని అనుభవించారు. ప్రపంచవ్యాప్తంగా మునుపటి సంవత్సరంతో పోలిస్తే 24మిలియన్ మంది పెరిగారు. పిల్లలు, మహిళలు ఈ ఆకలి సంక్షోభాలలో ముందంజలో ఉన్నారు.32 దేశాలలో ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 36 మిలియన్ల మంది పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక చూపిస్తుంది. 2030లో పోషకాహార లోపం మరింత తీవ్రమవుతుంది. ముఖ్యంగా సంఘర్షణలు, విపత్తుల కారణంగా స్థానభ్రంశం చెందిన



వ్యక్తులు పెరిగారు. 2023లో 7,05,000 కంటే ఎక్కువ మంది ప్రజలు ఐపిసి ఫేస్ 5 విపత్తు స్థాయిలో ఉన్నారని నివేదించింది. ఈ రిపోర్ట్స్ చరిత్రలో ఇదే అత్యధిక సంఖ్య. ఇంకా 2016 నుండి నాలుగు రెట్లు పెరిగింది అని తెలిపింది. గాజా స్ట్రిప్, దక్షిణ సూడాన్, బుర్కినా ఫాసో, సోమాలియా,మాలీలతోపాటు 80శాతం మంది కరవునుఎదుర్కొంటున్నారని తెలిపింది. జీఆర్‌ఎఫ్సి 2024 భవిష్యత్తు ఔట్‌లుక్ ప్రకారం గాజా స్ట్రిప్‌లో సుమారు 1.1 మిలియన్లు దక్షిణసూడాన్‌లో 79వేలమంది ప్రజలు జులై2024 నాటికి విపత్తు ఐపిసి ఫేస్ 5లో ఉంటారని అంచనా వేయబడింది. సంఘర్షణ అభద్రతను తీవ్రతరం చేయడం, ఆర్థిక షాక్‌ల ప్రభావాలు, విపరీతమైన వాతావరణ సంఘటనల ప్రభావాలు తీవ్రమైన ఆహార అభద్రతను కొనసాగిస్తున్నాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్2023 ప్రకారం బెలారస్, బోస్నియా, హెర్జెగోవినా, చీలీ,చైనాలు తక్కువ ఆకలి స్థాయిలను కలిగి ఉన్నాయి. యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్లలో పరిస్థితి ఘోరంగా ఉంది. సంక్షోభాలు సామాజిక, ఆర్థిక అసమానతలను తీవ్రతరం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆకలిని తగ్గించడంలో పురోగతికి ఆటంకం కలిగించాయి. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ ఆహార హక్కు మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇవి తగిన ఆహారం కోసం మానవ హక్కును గ్రహించడానికి దేశాలు చేపట్టవలసిన కార్యక్రమాలను సూచిస్తాయి. ఆహార హక్కు మార్గదర్శకాలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కును అర్థం చేసుకొని అమలుకోసం చేపట్టాల్సిన చర్యలను సిఫార్సు చేస్తాయి. వాటిని మూడు విభాగాలుగా విభజించారు. మొదటి విభాగం మార్గదర్శకాల లక్ష్యాన్ని, రెండోది జవాబుదారీ యంత్రాంగాలహక్కు అమలుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంతోపాటు పంతొమ్మిది మార్గదర్శకాలను, మూడోది అంతర్జాతీయ సంస్థలు ఆహారం కోసం మానవ హక్కును నెరవేర్చడానికి చేపట్టవలసిన చర్యలను సూచిస్తుంది. మార్గదర్శకాలు 2030ఎజెండాను సాధించడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించడానికి దోహదపడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధం, కరవు, వాతావరణ మార్పులు మారెన్నో కారణంగా మహిళలు,పిల్లలు పోషకాహారలోపాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లల్లో 45శాతం మరణాలకు పోషకాహార లోపం కారణమని అంచనా వేయబడింది. ఒక బిలియన్ కంటే ఎక్కువమంది కౌమార బాలికలు, మహిళలు నేడు పోషకాహార లోపంతో బాధపడతున్నారు. ప్రభావాలు తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. పోషకాహార లోపం ఉన్న తల్లులు పోషకాహార లోపం ఉన్న పిల్లలకు జన్మనిస్తారు. ఇది పిల్లల మెదడు అభివృద్ధి,వారి భవిష్యత్తుపై కోలుకోలేని ప్రభావాలకు దారితీస్తుంది. ఆహార భద్రత అంటే తగినంత మొత్తంలో సరసమైన పౌష్టికాహారానికి విశ్వసనీయమైన ప్రాప్యతను కలిగి ఉండటం. ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థిక స్థిరత్వానికి ఇది కీలకం. శారీరక, మానసిక అభివృద్ధికిసరైన పోషకాహారం చాలా అవసరం. ఆహార అభద్రత అస్థిరత, సామాజిక అశాంతికి దారితీస్తుంది.స్థిరమైన ఆహార సరఫరా గొలుసులు బలమైన కార్మిక మార్కెట్‌లకు మద్దతునిస్తాయి. ఆర్థికవృద్ధిని ప్రోత్సహిస్తాయి. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు సహజ వనరులను కాపాడతాయి.జీవవైవిధ్యాన్ని ప్రోత్సహిస్తాయి. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు స్థిరమైన ఆహార సరఫరాను నిర్ధారించగలం.ఆరోగ్యకరమైన ఆహారం సరైన పోషకాహారం లేకపోవడం వల్ల కుటుంబాలు వారి ఆర్థిక వనరులను క్షీణింపచేసే చక్రంలో చిక్కుకోవచ్చు. ఒక వ్యక్తి లేదా కుటుంబానికి ఆహార అభద్రత ఏర్పడినప్పుడు చాలా సార్లు తక్కువ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని కొనుగోలు చేస్తారు. ఇవి దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక క్షోభను కలిగిస్తాయి. అదే సమయంలో దీర్ఘకాలిక ఆకలి, పోషకాహార లోపం ఉద్యోగం, విద్య పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పేదరికం నుండి తప్పించుకోవడం మరింత కష్టతరం చేస్తుంది. ప్రపంచ ఆకలిని పరిష్కరించడంలో ఆహార పరిశ్రమ కీలకపాత్ర పోషిస్తుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి, ప్రోత్సహించాలి. ఆహార వ్యర్థాలను తగ్గించాలి. స్థానిక రైతులకు మద్దతు ఇవ్వాలి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 31న సిట్ ముందు విచారణకు హాజరవుతా..

## ఇదంతా రాజకీయ ప్రత్యర్థుల కుట్ర

### న్యాయవ్యవస్థపై నాకు నమ్మకం ఉంది: ప్రజ్వల్ రేవణ్ణ



**న్యూఢిల్లీ, మే 27:** కర్ణాటక ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ ఎట్టకేలకు స్పందించారు. గతనెలలోనే జర్మనీకి వెళ్లిపోయిన ప్రజ్వల్‌రేవణ్ణ తన తాత మాజీ ప్రధాని దేవెగౌడ హెచ్చరికలతో దిగివచ్చారు. ఈనెల 31వ తేదీ తాను విచారణకమిటీ సిట్‌ముందు హాజరవుతానని, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని చెపుతూ ఒకవిడియోను విడుదలచేసారు. ఇంతకాలం తాను రాకపోవడం పట్ల ఆయన తన కుటుంబప్రతినిధులకు ప్రత్యేకించి తన తాత మాజీ ప్రధానికి క్షమాపణలు చెప్పారు. ఇదంతా తమ ప్రతపక్ష నాయకుల రాజకీయ డ్రామా అని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ఇతర నాయకులు చేస్తున్న ఆరోపణలపై తాను పూర్తిగా మానసికవత్తిడికి లోనయ్యానని, అందువల్లనే తాను కొంతకాలం ఏకాంతంగా ఉండాలని నిర్ణయించుకుని దేశం వీడినట్లు చెప్పారు. తన తల్లితండ్రులకు క్షమాపణలు చెపుతున్నట్లు తెలిపారు. ఈనెల చివరిలో శుక్రవారం తాను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ముందు హాజరవుతానని చెప్పారు. విచారణ కమిటీకి తనకు తెలిసినంత వరకూ నిజాలే చెపుతానని, అన్ని ప్రశ్నలకు స్పందిస్తానన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ అవాస్తవ ఆరోపణలు, కేసులనుంచి బయటకు రాగలనన్న విశ్వాసం తనకు ఉందన్నారు. ఆ దేవుడు, తనకుటుంబం ఆశీస్సులు తనకు ఉన్నాయని చెప్పారు. దేశం వీడిన తర్వాత నాలుగు రోజులకు అంటే మే 1వ తేదీ ప్రజ్వల్ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుపెడుతూ తాను బెంగలూరులో లేనని, తాను ఈ సమాచారం తన న్యాయవాది ద్వారా పోలీసులకు సైతం తెలిపానని, నిజాలు సత్వరమే వెల్లడి అవుతాయని పోస్టు చేసారు. హసన్ ఎంపి అయిన ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు, మాజీ సీఎం కుమారస్వామికి అన్న కొడుకు. ప్రజ్వల్ తండ్రి రేవణ్ణను కూడా పోలీసులు అరెస్టు చేస్తే ఆయన ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో జెడిఎస్ బిజెపిలో పొత్తులతో ఉంది. బిజెపికి మిత్రపక్షంగా కొనసాగుతోంది. ప్రజ్వల్‌పై రానురాను విమర్శలు ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయన తాత దేవెగౌడ వెంటనే వచ్చి లొంగిపోవాలని లేదంటే తన ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా మాజీ సీఎం కుమారస్వామి సైతం ప్రజ్వల్ వెంటనే భారత్‌కు వచ్చి విచారణకు సహకరించాలని సూచించారు. దేవెగౌడ ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక లేఖలో తన మనవడు నిజంగా తప్పుచేస్తే అత్యంత కఠినమైన శిక్షకు అర్హుడవుతాడని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్ రేవణ్ణ ఎంపి ఎమ్మెల్యే కేసుల విచారణ కోర్టునుంచి అరెస్టు వారంట్‌ను కూడా ఎదుర్కొంటున్నారు. ఎలాంటి వారంట్లు అవసరం లేదని తాను 31వ తేదీ విచారణకు హాజరవుతున్నట్లు తాజాగా ప్రజ్వల్ విడుదల చేసిన విడియోతో సస్పెన్స్‌కు తెరదించినట్లయింది.

# 'నాలుగేళ్లుగా నిద్ర పోయారా?.. మీపై నమ్మకం లేదు'

## గుజరాత్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం




**గాంధీనగర్, మే 27:** గుజరాత్‌లోని రాజ్‌కోట్ విడియో గేమ్‌జోన్ అగ్నిప్రమాద ఘటనలో 28 మంది ఆహుతైన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది. అందులో చిన్నారులు ఉండటం, వారంతా గుర్తించలేనివిధంగా కాలిపోవడం తీవ్రంగా కలిచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక మునిసిపల్ అధికారుల తీరుపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమాయకుల ప్రాణా లు కోల్పోయిన తర్వాత చర్యలు చేపడ తామని చెబుతోన్న రాష్ట్ర యంత్రాంగంపై తమకు విశ్వా సం లేదని పేర్కొంది. అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసి) అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడింది. 'మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూల్ చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?' అని జస్టిస్ బైరెస్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్ దేశాయిలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ కమి షనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ.. ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు. ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమి షనర్లుగా పనిచేసిన వారంతా ఈ విషాదానికి బాధ్యత వహిచాల్సిందేనని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టిఆర్‌పి గేమన జోన్ తమను సంప్రదిం చలేదంటూ ఆర్ఎంసి తరఫు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘాట వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో దీనికి ఓ వ్యక్తిని బాధ్యు డిని చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపంపై ధర్మా సనం స్పం దిస్తూ.. 'కఠిన చర్యలు ఎవరు తీసు కుంటారు? రాష్ట్రప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా.. ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడానే వారు కోరుకుంటారు. ఈ తర్వాత యంత్రాంగాన్ని పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏంచేశారు. నెలలుగా కార్పొరేషన్ ఏంచేస్తోంది'అని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.



# బెయిల్ మరో వారం పొడిగించండి

## సుప్రీంను కోరిన కేజ్రీవాల్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి 21 రోజుల మధ్యంతర బెయిల్‌పై వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తన బెయిల్ మరో వారం రోజుల పాటు పొడిగించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. గత మార్చి నెల 21వ తేదీన అరెస్టయిన కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం కోసం ఈ నెల 10వ తేదీన 21 రోజుల పాటు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం తెలిసిందే. ఈ గడువు జూన్ ఒకటవ తేదీన ముగియనుండగా రెండవ తేదీన కేజ్రీవాల్ తీహాడ్ జైలు అధికారుల ఎదుట లొంగిపోవాల్సి వుంది. అయితే మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయిం చుకుంటున్నారు. తన ఆరోగ్యం బాగా లేక పోవడంతో ఆయన పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ పరీక్షలు మరో వారంరోజుల పాటు కొనసాగనున్నాయి. ఇందుకోసం తన మధ్యంతర బెయిల్‌ను వారంపాటుపొడిగించాలని కేజ్రీవాల్ సుప్రీం కోర్టునుకోరారు. కేజ్రీవాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# బిజెపి ఎంపి మనోజ్ తివారీని బంధించిన మహిళ!



**లక్నో, మే 27:** దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో యూపిలోని వారణాసితో సహా 13 లోక్‌సభ నియోజక వర్గాల్లో చివరి దశలో పోలింగ్ జూన్ ఒటిన జరగనుంది. ఈ దశలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న వారణాసి లోక్‌సభ స్థానంపై అధికంగా చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు వారణాసిలో పలువురు బిజెపి నేతలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. వారిలో ఎంపి, ఢిల్లీ బిజెపి మాజీ అధ్యక్షుడు మనోజ్‌తివారీ కూడా ఉన్నారు. తాజాతా మనోజ్‌తివారీ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఒక వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోను మనోజ్ తివారీ స్వయంగా షేర్ చేశారు. దానిలో ఒక మహిళల తనను బంధించారని తివారీ పేర్కొన్నారు. ఈ వీడియోను షేర్ చేసిన ఆయన దాని ట్యాగ్‌లైన్‌గా 'కాశీకి చెంది ఒక మహిళ ఆమె కుమారునికి మనోజ్‌తివారీని పరిచయం చేసేందుకు బంధినిప్పుడు' అని రాసి ఉంది. ఈ వీడియోలో ఒక మహిళ కూడా కనిపిస్తున్నారు. అలాగే ఆమె తన కుమారునికి బిజెపి ఎంపిని పరిచయం చేసేందుకు కాల్ చేయడాన్ని కూడా వీడియోలో చూడవచ్చు. మనోజ్‌తివారీ వచ్చి ఇంట్లో కూర్చున్నారని ఆ మహిళ ఫోన్‌లో అవతలి వ్యక్తికి చెప్పారు. ఈ క్లిప్ తరువాత మనోజ్ తివారీ ఒక బండి దుకాణం ముందు నిలబడటాన్ని చూడవచ్చు. ఈ సమయంలో చాలా మంది అక్కడ ఉండటాన్ని గమనించవచ్చు. గాయకుడైనా తివారీ పాడిన పాటలు ఉత్తరప్రదేశ్, బీహార్‌లో ఎంతో ఆదరణ పొందాయి. ముఖ్యంగా అతని భోజ్‌పురి పాటలకు లెక్కకు మించి అభిమానులున్నారు. ప్రస్తుతం మనోజ్‌తివారీరాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచారు.

# బార్‌లో డిజెను కాల్చి చంపి దుండగుడు పరార్!

**రాంచీ, మే 27:** జార్ఖండ్ రాజధాని రాంచీలో ఘోరం జరిగింది. ఓ దుండగుడు ఏకంగా రైఫిల్‌తో బార్‌లోకి వచ్చి అక్కడ డిజెగా పనిచేస్తున్న యువకుడిని కాల్చి చంపడం కలకలం సృష్టించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పోలీసుల కథనం ప్రకారం రాంచీలోని ఎక్స్‌ట్రీమ్ స్పోర్ట్స్ బార్‌లో మద్యం మత్తులో ఉన్న మందు బాబులకు, బౌన్సర్లకు మధ్య ఘర్షణ జరిగింది. అమ్మాయిలను వేధించారనే విషయంపై రెండు గ్రూపుల వారు పరస్పరం కొట్టుకున్నారు. దీంతో ఓ గ్రూప్‌లోని వ్యక్తులు ఈ సమాచారాన్ని తమ స్నేహితులకు అందించడంతో వారు కర్రలతో దాడి చేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో బార్‌లో రోజువారీ జీతానికి పనిచేస్తున్న సందీప్ అనే డిస్క్ జాకీపై ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ దృశ్యం అక్కడి సిసి కెమెరాలో రికార్డయింది. ముఖం కనిపించకుండా టీషర్ట్ చుట్టుకున్న దుండగుడు అతిదగ్గర నుంచి సందీప్‌ను కాల్చాడు. దీంతో ఆ యువకుడు కుప్పకూలి పడిపోయాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సందీప్‌ను ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై రాంచీ ఎస్పీ చందన్‌కుమార్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. రెండు గ్రూపుల మధ్య ఘర్షణ అనంతరం మొత్తం ఆరు బుల్లెట్లు ఫైర్ అయ్యాయని చెప్పారు. తమ దర్యాప్తు కొనసాగుతోందని వివరిం చారు. మరోవైపు బార్‌లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. కానీ ఇప్పటివరకు నిందితుల్లో ఎవరినీ అరెస్టు చేయలేదు. అలాగే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన నిపుణులు ఘటనాస్థలికి చేరుకుని అక్కడి ఆధారాలను సేకరించారు. కాల్పుల వీడియో నెట్‌లో చక్కర్లు కొడుతుండటంతో దీన్ని చూసిన నెటిజన్లు అవాక్కవుతున్నారు. రాంచీలో అర్ధరాత్రి మద్యం అందిచేందుకు సిబ్బంది నిరాకరించడంతో ఓ డిజెను దుండగుడు కాల్చి చంపాడు. అతని చేతిలో రైఫిల్‌ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై ఎన్ఐఎ దర్యాప్తు చేపట్టాలి అని పేర్కొన్నారు. మరో యూజర్ స్పందిస్తూ సాధారణంగా బార్లను రాత్రి 11 గంటలకు మూసేయాల్సి ఉన్నప్పటికీ అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఎందుకు తెరిచి ఉందని ప్రశ్నించాడు. పోలీసుల ఉదాసీన వైఖరికి కాల్పుల ఘటన నిదర్శనమని పేర్కొన్నాడు. రాంచీలో చాలా బార్లు అర్ధరాత్రి 2,3 గంటల దాకా తెరిచే ఉంటాయని వివరించారు.

# హాలీవుడ్ నటుడు జానీవాక్టర్ హత్య



**లాస్‌ఏంజెల్స్, మే 27:** అమెరికాలో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతోంది. ప్రముఖ హాలీవుడ్ నటుడు జానీ వాక్టర్(37)ను దుండగులు కాల్చి చంపారు. ఆయన ప్రయాణిస్తున్న కారులో దోపిడీకి యత్నించిన ఆగంతకులు కాల్పులు జరపడంతో జానీ వాక్టర్ చనిపోయాడు. తెల్లవారుఝామున మూడు గంటలప్రాంతంలో లాస్‌ఏంజెల్స్ డౌన్‌టౌన్‌లో ఈదుర్ఘటన జరిగినట్లువాక్టర్ తల్లి స్కార్లెట్, పోలీసులు తెలిపారు. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వాక్టర్ కారువద్ద కాటిలిక్ట్ కన్వర్టర్‌ను దొంగిలిస్తుండగా వాక్టర్ ఎదురు తిరిగాడు. దీనితో దుండగులు అతిసమీపంనుంచే కాల్పులకు తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన వాక్టర్ ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్కార్లెట్ వివరించాడు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితులు అక్కడినుంచి పారిపోగా పోలీసులు వారికోసం గాలింపు చేపట్టారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు జరగలేదని పోలీసులు తెలిపారు. 2007లో వచ్చిన లైఫ్ టైమ్ డ్రామా సాఇరీస్ ఆర్మీవైవ్స్ అనే టివిషోతో జానీ వాక్టర్ తన కెరీర్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన వెస్ట్‌వరల్డ్, ది ఓ, స్టేషన్ 19, క్రిమినల్ మైండ్స్,హాలివుడ్ గర్ల్ వంటి విజయవంతమైన వెబ్‌సిరీస్‌లు పలు టివిషోల్లో నటించాడు. ముఖ్యంగా జనరల్ హాస్పిటల్ అనే షో జానీ వాక్టర్‌కు ఎనలేనిగుర్తింపును తెచినచంది. 1963లో ప్రారంభం అయిన ఈ షోలో ఆయన 2020 నుంచి 2022వరకూ దాదాపు 200 ఎపిసెడ్స్‌లలో నటించాడు. ఆయన పోషించిన బ్రాండో కార్బిన్ క్యారెక్టర్ ఇప్పటికీ చాలామందికి ఫేవరేట్ క్యారెక్టర్‌గా నిలిచి పోయింది.

# మృతులు రెండువేలుపైనే

## కొండచరియలు విరిగిపడిన ఘటన

**పోర్ట్‌మోర్స్‌బీ(పపువాన్యూగునియా) మే 27:** పపువా న్యూగినియాలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. శిథిలా కింద 2,000 మంది ప్రజలు ఉన్నట్లు ఆ దేశం ఐరాసకు తెలిపింది. పావువా న్యూగినీలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య భారీగా పెరిగి వేలకు చేరింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వం ఐరాసకు వెల్లడించింది. 'కొండచరియలు విరిగి పడిన ఘటనలో 2,000 మంది ప్రజలు సజీవ సమాధి అయ్యారు' అని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్ నుంచి ఐరాస ఆఫీస్‌కు సమాచారం వెళ్లింది. ఈ మేరకు లేఖను ఆ కార్యాలయానికి పంపింది. ఇప్పటికీ చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో శిథిలాల కిందే ఉండి పోయిన క్షతగాత్రుల ప్రాణాలకు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు సవాల్‌గా మారింది. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సైన్యం, ఇతర బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు. మిత్రదేశాలు అందించే సాయాన్ని డిజాస్టర్ సెంటర్ ద్వారా సమన్వయం చేసుకొంటామని అక్కడి ప్రభుత్వం పేర్కొంది.



# 16కిలోల బంగారు బిస్కెట్లు పట్టుకున్న బిఎస్ఎఫ్





**కోల్‌కతా, మే 27:** గోల్డ్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం జవాన్లు అడ్డుకున్నారు. ఒక ఇంటిని చుట్టుముట్టారు. గ్రామస్థుల సమక్షంలో తనిఖీ చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24పరగణాల జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు గ్రామంలోని ఒక ఇంట్లో స్లగ్లింగ్ కోసం భారీగా బంగారాన్ని దాచినట్లు బీఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్‌కు సమాచారం అందింది. కాగా,బీఎస్ఎఫ్ అధికారులు,జవాన్లు ఆ ఇంటిని చుట్టుముట్టారు. గ్రామస్థుల సమక్షంలో ఆ ఇంట్లో సోదాలుచేశారు. లోపల దాచిన 86బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. 16.07 కేజీల బరువున్న గోల్డ్ బిస్కెట్ల విలువ రూ.12కోట్లకు పైగా ఉంటుందని బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి దీని గురించి ప్రశ్నిస్తున్నారు.

# 'పోల్' పదనిసలు



వారణాసిలోని కాలభైరవ ఆలయంలో పూజులు చేస్తున్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా

## ఇండియా కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు రూ.8,500 ఇస్తాం: రాహుల్



**భక్తియార్‌పూర్(బీహార్), మే 27:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్ స్కీంను రద్దుచేసామని, దేశంలోని ప్రతి మహిళ ఖాతాలోను నెలకు 8,500 రూపాయలు జమ చేస్తామని ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. భక్తియార్‌పూర్ ర్యాలీలో మాట్లా డుతూ నరేంద్రమోడీ మరోసారి ప్రధాని అయ్యే సూచనలు కనిపించడంలేదని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి ఆదరణ స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగానే ముందు రక్షణరంగ సేవలను కాంట్రాక్టు విధానం కిందకు మార్చిన అగ్నిపథ్ స్కీంను రద్దుచేస్తామని, మహిళల ఖాతాల్లో రూ.8500 జమచేస్తామని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేయాలని, లేదా రద్దుచేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, 400 సీట్లు నినాదం అందుకే వినిపిస్తోందని రాహుల్ దుయ్యబట్టారు. విద్వేషాలను రగిలించి దేశంలో చిచ్చురేపి అస్థిరతకు కారణం అవుతున్నదన్నారు. మోడీని గద్దెదించేంతవరకూ ఇండియా కూటమి పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సిబిఐ, ఈడీ, ఐటి శాఖలను ఉపయోగించి ప్రతిపక్ష నేతలను భయపెడుతోందని ఎన్నికల నంతరం తనను తాను రక్షించుకు నేందుకుగాను ప్రధాని మోడీ ఇపుడు పరమాత్మ స్టోరీ తెరపైకి తెచ్చారని ఎద్దేవా చేసారు. ఎన్నికలనంతరం మోడీని ఈడీ ఒకవేళ ఆదాని వ్యవహారంపై ప్రశ్నిస్తే నాకు తెలియదు. పరమాత్మ చెప్పాడు నేను చేసానని చెపుతారని పాట్నాసాహిబ్ నియోజకవర్గంలో జరిగినర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పటికైనా మోడీ ఎన్నికల ప్రసంగాల్లో ఇలాంటివి మానుకోవాలని సూచించారు. దేశాన్ని విభజించేందుకు అనువుగా ఉన్న ప్రసంగాలు మానుకోవాలని, బీహార్‌ప్రజలకు ఎంతమందికి ఉద్యోగాలిచ్చావని ప్రశ్నించారు. పదేళ్లలో దేశంలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చావని ధ్వజమెత్తారు. జూన్4వ తేదీ తర్వాత ప్రధానిగా మోడీ ఎంతమాత్రం కొనసాగరని రాహుల్ జోస్యం చెప్పారు. బీహార్ ఉత్తరప్రదేశ్‌లలో తూఫాన్‌లా ఇండియా కూటమికి ఆదరణ లభిస్తోందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ధరల పెరుగుదల, నిరుద్యోగంపై దృష్టిసారిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే భర్తీ చేస్తామన్నారు. తేజస్వి యాదవ్ ఐదు లక్షలమందికి ఉద్యోగాలిస్తే కేంద్రం ప్రభుత్వంలో 30 లక్షల పోస్టులు ఖాళీ ఉంటే ఇవ్వలేకపోయిందని, వీటన్నింటినీ అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. పాట్నాసాహిబ్ స్థానంనుంచి అన్షుల్ అవిజిత్‌ను పోటీకి దించింది. బిజెపికి కోటగా ఉన్న ఈ స్థానంలో అవిజిత్‌ను గెలిపించే బాధ్యత తీసుకుంది. 2014,2019లో బిజెపికి చెందిన శతృఘ్నసిన్హా ఈ స్థానంలో ఎంపిగా కొనసాగారు. ఇదిలా ఉంటే పాట్నాశివారులోని పాలిగంజ్ బహిరంగసభలో రాహుల్ పాల్గొన్న సభా వేదికకిందకు ఒరిగి పోయింది. దీనితో భయపడ్డ సెక్యూరిటీ సిబ్బంది, పార్టీ నేతలుకూడా ఆయన్ను గట్టిగా పట్టుకున్నారు. లాలూ కుమార్తె మీసాభారతి కూడా వేదికపైనే రాహుల్ వెంట ఉన్నారు. రాహుల్ సెక్యూరిటీ సిబ్బంది ఆయన్ను కిందకు దించే యత్నాలు చేయ డంతో ఆయన వారించారు. అయితే ఎవ్వరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రకృతి వైపరీత్యాల్లో హిమాచల్‌వైపు చూడని ప్రధాని మోడీ

### ఎన్నికల ప్రచార సభల్లో ప్రియాంకగాంధీ ధ్వజం



**సిమ్లా, మే 27:** ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన ప్రధాని మోడీ రాష్ట్రప్రజలను విస్మరించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. 2023లో ఏర్పడిన అకాల వర్షాలు, వరదల్లో ప్రజలు సర్వం కోల్పోయారని, ఆపత్‌సమయంలో ఆదుకోవాల్సిన ప్రధాని మోడీ ప్రజలను పూర్తిగా విస్మరించారన్నారు. హిమాచల్‌ప్రదేశ్ తనకు సొంతిల్లు వంటిదని ప్రకటించిన మోడీ ప్రజలను పూర్తిగా విస్మరించారని ఎద్దేవాచేసారు. కాంగ్రా పార్లమెంటు నియోజకవర్గపరిధిలోని ఛంబా, షాపూర్ ప్రాంతాల్లో జరిగిన బహిరంగసభల్లో ఆమె మాట్లాడారు. ఈ నియోజకవర్గంనుంచే కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ పోటీచేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోప్రధాని హిమాచల్‌వైపు కన్నెత్తిచూడలేదని, ప్రకృతి వైపరీత్యాల బారినపడిన హిమాచల్‌ప్రజలకు కనీస ఆర్థికసాయం కూడా చేయలేదని ఆమె ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఆరుగురు తన పార్టీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌పైనా స్పందించిన ప్రియాంక కేవలం 25 మంది ఎమ్మెల్యేలతో తన పార్టీకి ఉన్న 43 మంది ఎమ్మెల్యేల బలాన్ని ఎలా సవాల్ చేస్తారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కులుంటాయని, అందువల్లనే కాంగ్రెస్‌పార్టీ స్పష్టమైన మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అయితే బిజెపి మాత్రం ధనబలం, అధికారబలంతో ప్రభుత్వాన్ని కూల్చివేయాలని చూస్తోందని, తద్వారా ప్రజల హక్కులను కూడా కాలరాస్తున్నదని ఆమె ఆరోపించారు.



## 1న ఇండియా కూటమి ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, మే 27:** ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల లెక్కింపునకుముందురోజు ఇండియా కూటమి సర్వప్రతినిదుల సభ ఏర్పాటుచేయడం ఇపుడు తీవ్రచర్చనీయాంశంగా మారింది. ఇండియా కూటమిలోని సీనియర్‌నాయకులంతా జూన్ ఒకటవ తేదీ ఢిల్లీలో సమావేశం అయి లోక్‌సభ ఎన్నికల్లో తమతమ పార్టీల పనితీరుపై అద్యయనం చేయాలని నిర్ణయించారు. మరో పక్క కూటమిలో ప్రధాన భాగస్వామి అయిన ఆప్‌పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా జూన్2వ తేదీ లొంగిపోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అత్యవసరంగా కూటమి సమావేశం కావడంపై భాగస్వామ్య పార్టీల్లోనే తీవ్రస్థాయిలో చర్చలు నలుగుతున్నాయి. చివరివిడత పోలింగ్ జరిగే రోజు ముందు మధ్యాహ్నం ఢిల్లీలో ఈసమావేశం నిర్వహిస్తున్నారు. జూన్4వ తేదీ ఫలితాలు వెల్లడి అయిన తర్వాత అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఏర్పాటుచేసినట్లు సమావేశం అజెండాగా చెపుతున్నప్పటికీ కేజ్రీవాల్ లొంగుబాటు ప్రధాన అంశంగా రానున్నట్లు సమాచారం. ఏడుదశల ఎన్నికల్లో కూడా వివిధ కూటమి పార్టీల పనితీరుపైనా విశ్లేషణ జరుగుతుంది. కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. మొత్తం 28 విపక్ష పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జనతాదళ్, రాష్ట్రీయలోక్‌దళ్‌లు తర్వాత ఎన్డీయే కూటమిలోకి చేరిపోయాయి. అలాగే ఎన్నికలపరంగా ఎవరికి వారేఅంటూ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ సీట్ల అవగాహన సమయంలో వేరుకుంపటి పెట్టిన సంగతి తెలిసిందే.అయితే పార్లమెంటు ఎన్నికల సమయంలోనే ఆమె ఇండీకూటమి అధికారంలోకి వస్తేబయటినుంచి మద్దతిస్తామని స్పష్టం చేసారు. ఇక పంజాబ్, ఢిల్లీల్లో కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తులు కుదిరిన వేళ ఇపుడు ఆప్ చిక్కుల్లో ఉన్న సమయంలో ఇండియా కూటమి మద్దతివ్వాలని భావిస్తున్నట్లు ఈ ప్రత్యేక సమావేశాన్నిఅందుకే ఏర్పాటు చేసారని అంతర్గతంగా పార్టీల్లోనే చర్చనడుస్తోంది.

# ఆస్పత్రుల్లో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

## డిఎంహెచ్ఒలు అప్రమత్తంగా ఉండాలి

## టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రానున్న వర్షాకాలంలో ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరా ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, డీఎంహెచ్‌వోలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇటీవల వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో విద్యుత్ కోత కారణంగా రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో సోమవారం ఆ శాఖ ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నుంచి వర్షాకాలం ప్రారంభం కానున్న దృష్ట్యా ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. దీంతో రోగులు సైతం ఇబ్బందులకు గురవుతారనీ, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కొరత రాకుండా ఎప్పటి కప్పుడు స్థానిక పరిస్థితులను సమీక్షిస్తుండాలనీ, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే, రానున్న వర్షాకాలంలో మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనీ, మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే, ఆసుపత్రుల నిర్వహణ, రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో మీడియాలో ఎలాంటి నెగెటివ్ వార్తలకు అవకాశం లేకుండా చూసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి దామోదర టెలికాన్ఫరెన్స్ సందర్భంగా పలు జిల్లాల డీఎంహెచ్‌వోలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా, సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

# ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి 51,237 మంది దరఖాస్తు

## జూన్ 3 నుంచి 13 వరకు పరీక్షలు

## 170 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు..

## 1300 మంది ఇన్విజిలేటర్ల ఏర్పాటు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న 51,237 మందిలో 31,625 మంది బాలురు ఉంటే.. 19,612 మంది బాలికలున్నారు. పరీక్షల కోసం 1300 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న పరీక్షలకి సంబంధించి ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించనున్నారు. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను ఒక రోజు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో రోజు పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను కూడా ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకి సంబంధించిన హాల్ టికెట్లను ఎస్ఎస్‌సీ బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు తెలిపారు. పాఠశాలల నుంచి కూడా తీసుకోవచ్చుని స్పష్టం చేశారు.

# మోడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్ల దరఖాస్తు గడువు పెంపు

## 31 వరకు ఆన్‌లైన్‌లో అవకాశం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 25 వరకు స్వీకరించనున్నట్టు గతంలోనే ప్రకటించారు. దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ విద్యను కొనసాగించనున్నట్టు స్పష్టం చేశారు.

ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 31 లోపుగా మొదటి విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున తీసుకోనున్నట్టు ప్రకటించారు. పూర్తి వివరాల కోసం మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలను జూన్ 5 నుంచి 7 వరకు సంబంధిత మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీల్లో నిర్వహించనున్నట్టు శ్రీనివాసచారి స్పష్టం చేశారు.

# ఐఎఎస్‌ల బదలీలకు కసరత్తు!

## కోడ్ ముగిశాక మార్పులు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్, హెచ్ఒడీలు పలువురిని బదిలీ చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అది ముగిసిన తదుపరి బదిలీలు ఉంటాయని తెలుస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబరు, జనవరి నెలల్లో కొందరు అధికారులను బదిలీ చేసినా ఎన్నికల కోడ్‌తో మళ్లీ కొన్ని బదిలీలు చేయాల్సి వచ్చింది. దీంతో పాటు ప్రధానంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో పని చేస్తున్న పలువురితో పాటుగా, కీలక బాధ్యతల్లో ఉన్న మరికొందరిని కూడా మార్పు చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. వీరి స్థానంలో కేంద్ర సర్వీసుల నుండి కూడా కొందరిని తీసుకురావాలనే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరితో పాటు వివిధ శాఖల హెచ్‌వోడీలను కూడా మార్చే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొన్ని జిల్లాల కలెక్టర్ల మార్పులపై చర్చలు సాగుతున్నట్లు సమాచారం.

## టిజిఎస్ఆర్టీసీ ఐటిఐ కళాశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** వరంగల్‌లోని టీజీఎస్ఆర్టీసీ ఐటీఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మెటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈమేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే నిరుద్యోగ యువతకు శిక్షణ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటీఐ కళాశాలను సంస్థ ఏర్పాటు చేసింది. నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవం కలిగిన ఆర్టీసీ అధికారులచే తరగతులను నిర్వహిస్తోంది. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీజీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిషిప్ సౌకర్యం సైతం కల్పిస్తోంది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు వరంగల్ ఐటీఐ కళాశాల ఫోన్ 9849425319 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూన్ 10 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సంస్థ పేర్కొంది.

# పండిట్ నెహ్రూకు సిఎం రేవంత్ నివాళులు



**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** దేశతొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 60 వర్థంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎపిసిసి సెక్రటరీ సంపత్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు ఎన్. రంగారెడ్డి కన్నుమూత

## ఇరిగేషన్‌కు ఆయన అందించిన సలహాలు విలువైనవి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 27:** నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు, రిటైర్డ్ ఎస్ఈ ఎన్. రంగారెడ్డి సోమవారం మృతి చెందారు. ఇటీవల ఆయన కాలు విరగడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూనే సోమవారం ఆయన కన్నుమూశారు. పాలమూరు జిల్లాను సస్యశామలం చేసేందుకు జీవితాంతం కృషిచేసిన రిటైర్డు ఎస్ఇ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓఎస్‌డిగా ఇరిగేష్ డిపార్టమెంట్ కన్సలెంట్‌గా పనిచేశారు.

కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, పామూరు రంగారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్‌ల రూపకల్పనలో క్రియాశీలంగా పనిచేశార, ఎవమ్మార్ ఎస్ఎల్‌బిసి లోను ఆయన కీలక పాత్రను పోషించారు. రంగారెడ్డి అంత్యక్రియలు జూబ్లిహిల్స్ మహా ప్రస్థానంలో మంగళవారం మధ్యాహ్నం 12:30 జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారుడు, రిటైర్డ్ ఎస్ఈ ఎన్. రంగారెడ్డి మృతి పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల ప్రా జెక్టుల నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి పనులు పూర్తి చేయడానికి ఇటీవలే ఆయనను సలహాదారుగా నియమించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఇరిగేషన్ విభాగానికి ఆయన అందించిన సలహాలు సూచనలు విలువైనవని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థించారు.

# అమెరికాలో తెలంగాణ గేయరచయిత డా. వడ్డేపల్లి కృష్ణకు ఘనసత్కారం

## కన్నులపండువగా అమెరికా తెలుగు సంఘం చతుర్థ మహాసభలు




డా. వడ్డేపల్లికృష్ణను సత్కరిస్తున్న మల్లారెడ్డి, విజయపాల్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** అమెరికాలోని సియోటిల్ తెలంగాణ తెలుగు సంఘం చతుర్థ మహాసభలు మూడురోజులపాటు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఈ మహాసభలు ప్రఖ్యాత తెలంగాణ కవి, గేయరచయిత డా. వడ్డేపల్లి కృష్ణ రచించిన స్వాగతగీత నృత్యరూపకం వందేమాతరం శ్రీనివాస్ సంగీతం సమకూర్చగా వందలాదిమంది యువనర్తకీమణుల అద్భుత నాట్యవిన్యాసంతో అరగంటసేపు ఉత్తేజభరితంగా ప్రదర్శింపబడి హాజరైన వేలాది ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు కళాకారులను ప్రశంసించగా సంఘ స్థాపకులు మల్లారెడ్డి, విజయపాల్‌రెడ్డిలు, అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిలు డా. వడ్డేపల్లి కృష్ణను ఘనంగా సత్కరించి వడ్డేపల్లికృష్ణ తెలంగాణ కవిశిరోమణి అని కొనియాడారు. అనంతరం డా. వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన ప్రఖ్యాత అష్టావధాని పాలడుగు శ్రీచరణ్ అష్టావధానాన్ని విజయవంతం పూర్తిచేసి ప్రతీఒక్కరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీనివాస్ దత్తపది పృచ్ఛకుడుగా సియాటిన్, న్యూయార్క్, టెక్సాస్, ఫ్లోరియా పదాలనిచ్చి వీటిపేర్లతో భారతదేశ ప్రాశస్త్యాన్ని వర్ణించమనగా అవధాని అశువుగా పద్యాన్ని అల్లి భళా అనిపించుకున్నారు. వడ్డేపల్లి అధ్యక్షోపన్యాసంలో గేయయుక్తంగా అక్షరమాలనందించి ఆయన్ను అభినందించారు. చివరిగా అష్టావధాని శ్రీచరణ్‌ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

# జూన్ 1 నుంచి ఆర్‌జియుకెటిలో దరఖాస్తులు ప్రారంభం

## టెన్త్ పాసైన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ఏకైక ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్లకి నోటిఫికేషన్ వెలువడింది. బాసరలో ఉన్న రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ)లో 2024-25 విద్యాసంవత్సరం లో 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులను జూన్ 1 నుంచి స్వీకరించనున్నట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జూన్ 22 వరకు స్వీకరించనున్నారు. అర్హులైన ఆసక్తి గలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జూన్ 1 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రథమ ప్రయారిటీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. యూనివర్సిటీలో మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచీల్లోన కలిపి సుమారు 1500 వరకు సీట్లు అందుబాటులో ఉంటాయి. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు యూనివర్సిటీ అధికరులు ప్రకటించారు.

# ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌తో ఎస్సీ, ఎస్టీ, బిసి హక్కులను కాలరాస్తున్న మోడీ

## ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఆర్థిక వెనుకబాటు తనం నెపంతో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్‌లో అన్యాయం చేసి వారి హక్కులను మోడీ కాలరాస్తున్నాడని కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతోనఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లను తీసివేయాలని చూస్తున్నదని అన్నారు. ఇబిసితో అణగారిన వర్గాల అవకాశాలకు దెబ్బ తెగులు తుందని ఆయన అన్నారు. పదేళ్లకాలంగా హిందూ సమాజానికి మోడీ చేసింది శూన్యమని అన్నా రు. దేశంలో 50శాతం బిసిలు, 15 శాతం ఎస్సీలు, 10శాతం ఎస్టీలు ఉన్నారని 75శాతం వారి దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు ఇవ్వాలని మిగిలిన 25శాతంలో ఇతర కులాలు,ముస్లింలు ఉన్నారని ఆయన తెలిపారు. 75శాతం మందికి 52శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారి ఆయన నిలదీశారు. దళితులుగా అణగారిన వర్గాలుగా వారు పుట్టడమే నేరమా అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయం కోసం మోడీ మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చి పేదల హక్కులను హరించాలని కాల రాయాలని బిజెపి, సంఘ్‌పరివార్ చూస్తున్నదని ఆయన విమర్శించారు.

# నేర న్యాయవ్యవస్థ బలోపేతానికే కొత్త క్రిమినల్ చట్టాలు

## నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు

## న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానం: రాజశేఖర్ ఐపిఎస్




వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న సిడిటిఐ డైరెక్టర్ రాజశేఖర్ ఐపిఎస్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 27, ప్రభాతవార్త:** జూలై 1 నుండి మన దేశంలో అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలతో నేర న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని నల్సర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు అన్నారు. సోమవారం కవాడిగూడలోని పత్రికా సమాచార కార్యాలయంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ వార్తలాప్-వర్క్‌షాప్ నిర్వహించారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో నల్సర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, మాజీ ఐజీ దామోదర్ ఐపీఎస్, సీడీటీఐ డైరెక్టర్ రాజశేఖర్ ఐపీఎస్‌లు ముఖ్య అతిధులుగా హాజరై నూతన చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో భార తీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అనే మూడు కొత్త చట్టాలను తీసుకురావటం జరుగుతోందని తెలిపారు. భారత శిక్షాస్మృతి (ఐపీసీ) 1860, క్రిమినల్ ప్రొజర్ కోడ్ (సీఆర్‌పీసీ)1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872ల స్థానంలో ఈ మూడు చట్టాలు రానున్నాయని అన్నారు. గత ఫిబ్రవరిలో భారత ప్రభుత్వం నోటిఫై చేసి, జులై 1, 2024 నుండి అమలులోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలు శిక్ష కంటే న్యాయం పై దృష్టి సారిస్తాయని, బాధితుల కేంద్రీకృత న్యాయాన్ని నిర్ధారిస్తాయని స్పష్టం చేశారు. విచారణను వేగవంతం చేయటం ద్వారా అసమంజసమైన వాయిదాలను అరికట్టటం ద్వారా సత్వర న్యాయం అందేలా చూడటానికి కాలపరిమితిని నిర్ణయించటమే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ చట్టాలు నవీకరించబడ్డాయని వివరించారు. మాజీ ఐజీ దామోదర్ మాట్లాడుతూ దేశంలో నేర న్యాయవ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఉంటాయని, వీటిపై అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్రిటీష్ కాలంలో రూపొందించిన చట్టాలు అప్పటి పాలకులకు అనుగుణంగా రూపొందించుకున్నారని, ఇప్పుడు రాబోతున్న నూతన చట్టాలు నేరస్తులకు శిక్ష వేయటం కంటే బాధితులకు న్యాయం అందించటమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని తెలిపారు. బాధితులు ఎక్కడ ఉన్నా తమకు జరిగిన అన్యాయం పై స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదు రికార్డ్ అవుతుందని, పరిధితో సంబంధం లేకుండా సంఘటనా స్థలం నుండే ఫిర్యాదుచేసి, ఈ ఎఫ్ఐఆర్ పొందవచ్చునని పేర్కొన్నారు. నేరస్తులను విచారించే దుకు జ్యూడీషియల్ కస్టడీ కాలపరిమితి పెంచనున్నారని తెలిపారు. ఈ నూతన క్రిమినల్ చట్టాలతో బాధితులకు న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజశేఖర్ ఐపీఎస్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన నూతన క్రిమినల్ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ఈ కొత్త చట్టాలలో ముఖ్యంగా మహిళలు, పిల్లల హక్కులపై ఎక్కువ దృష్టి పెట్టారన్నారు. రాజద్రోహాన్ని దేశ ద్రోహంగా మార్చారని, అదే విధంగా ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలను వ్యవస్థీకృత నేరాలుగా వర్గీకరించినట్లు తెలిపారు. అనంతరం పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించటంలో పీఐబీ ప్రముఖ పాత్ర వహిస్తోందని వెల్లడించారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించటం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించటానికి కొత్త క్రిమినల్ చట్టాలకు కేంద్ర ప్రభుత్వం మెరుగులు దిద్దినట్లు తెలిపారు.

# పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయ, పారిశ్రామిక ప్రగతికి నెహ్రూ బాటలు

## ఆధునిక దేవాలయాలుగా ప్రాజెక్టుల నిర్మాణం

## తొలి ప్రధాని జవహర్‌లాల్‌కు ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయ, పారిశ్రామిక ప్రగతికి భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ బాటలు వేశారని, సామ్యావాద సమాజనిర్మాణం కోసం ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేశారని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో తొలి ప్రధానమంత్రి వర్ధంతి సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ నప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపి వి.హను మంతరావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మేధావులు శ్యామ్‌మోహన్, నిరంజన్, కుమార్‌రావు పాల్గొని దేశం కోసం చేసిన నెహ్రూ సేవలు గుర్తు చేసుకున్నారు. మాజీ ఎంపి హనుమంతరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన రోజున మన దేశంలో గుండుసూది కూడా తయారుకాని పరిస్థితి నుంచి నేడు అంచలం చెలుగా దేశం ప్రగతిపథం వైపు పరుగులు పెడుతుందంటే నెహ్రూ దార్శనికత వల్లే అని ఆయన అన్నారు. మోడీని రానున్న రోజుల్లో ప్రజలు గద్దె దించుతారని నెహ్రూ మనవడిని జూన్ 5న గద్దెనెక్కిస్తారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తొలి ప్రధానికి హరితవిప్లవం పారిశ్రామిక విప్లవం విజయవంతం కావడానికి ఆయన ఆనాటి సోవియట్ యూనియన్‌తో కలిసి పనిచేశారని అన్నారు. వ్యవసాయరంగంలో ఆధునికతను తీసుకొచ్చారని పంచశీలతో ఆసియాలోనే ఆయన మంచి రాజనీతిజ్ఞతను ప్రదర్శించిన నాయకుడని కొనియాడారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆధునిక దేవాలయాలుగా భావించే ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముందు అబిడ్స్‌లో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాల వేశారు.

# వ్యక్తిగత అజెండాలతో సాగుతున్న కేబినెట్

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా వ్యవహరించాలని, కానీ పర్సనల్ రెస్పాన్సిబిలిటీగా, పర్సనల్ ఎజెండాగా నడుస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించినప్పటికీ నుంచి మొన్నటి వరకు జరిగిన కేబినెట్ సమావేశం వరకు తీరుతెన్నులు పరిశీలిస్తే ఎవరికి వారే యమునా తీరే అనే మాదిరిగా ఉందని దూయబట్టారు.

ఒక్కొక్క మంత్రి వద్ద రెండు నుంచి నాలుగు వరకు కీలక శాఖలు ఉన్నాయన్నారు. ప్రతిరోజు శాఖకు సంబంధించి ఒక్కొక్క అంశంలో లోసుగులు వెలుగులోకి వస్తున్నాయంటూ విమర్శించారు. రాష్ట్ర మంత్రులు శాఖపరమైన సమీక్షలే నిర్వహించడం లేదంటూ ఆరోపించారు. పరిశ్రమలు, ఐటి శాఖకు సంబంధించిన విషయంలో చిన్న తరహా, సూక్ష్మపరిశ్రమలకు వేలకోట్ల రూపాయలు సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని మండిపడ్డారు.

ఐటి శాఖకు సంబంధించిన కొత్త పరిశ్రమలు దేవుడెరుగు సబ్సిడీలను రాష్ట్రప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని మండిపడ్డారు. నాలుగు రోజులుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు నిర్వహించే సివిల్ సప్లై మంత్రిత్వశాఖకు సంబంధించి, ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, సరఫరాలు, నిల్వలు, చర్యల్లో కుంభకోణాలు బయటకు వచ్చాయని నిప్పులు చెరిగారు. మరోవైపు ఇరిగేషన్ శాఖలోనూ ఎదురయ్యాయన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అనేక విషయాలను లేవ నెత్తారు. వ్యవసాయం, పరిశ్రమలు, వినియోగ దారులలకు అసలు నిరంతర విద్యుత్ సరఫరాల చేయడంలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి గురించి బాగలేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నామ్ కే వాస్తే ముఖ్య మంత్రిగా దరిదాపుల్లో కానరావడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వ శాఖల్లో కరప్షన్‌పై ముఖ్యమంత్రి నోరువిప్పడం లేదన్నారు. మరోవైపు సిఎం నిర్వహించే సమీక్షలకు సంబంధించిన శాఖల మంత్రులే హాజరు కాలేని పరిస్థితి ఎదురైందన్నారు. రాష్ట్ర మంత్రుల వ్యవహార శైలితో రాష్ట్రానికి,న ప్రజనీకానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మంత్రి వర్గం కూర్పులోనూ ముఖ్యమంత్రి రేవంత్‌పాత్ర లేదన్నారు.

## మూడు రోజుల పాటు తెలంగాణ దశాబ్ది వేడుకలు నిర్వహించనున్న బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. జూన్1,జూన్2, జూన్3 తేదీల్లో మూడు రోజుల పాటు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్1వ తేదీన గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ అమరజ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో వేడుకల సభ నిర్వహిస్తారు. కెసిఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు,కార్యకర్తలు ముగింపువేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కెసిఆర్ తెలిపారు.

## అగ్రి డాక్టర్స్ అధ్యక్షుడిగా సాల్మన్

### రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ అగ్రి (వ్యవసాయ శాఖ) డాక్టర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా బి సాల్మన్ నాయక్ ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి నాయక్‌ను ఎన్నుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయనతో పాటు, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గంలో కోశాధికారిగా మధు మోహన్, సహాధ్యక్షులుగా నిశాంత్ కుమార్, భాస్కర్, ఉపాధ్యక్షులుగా కిషోర్ బాబు, లింగస్వామి, రామారావు, సంయుక్త కార్య దర్శిగా నాగరాజు, సాంస్కృతిక కార్యదర్శులుగా ఏడీఏ శివానంద్, రాధిక, ఉష, మహిళా కార్యదర్శులుగా నీలిమ, రత్న, సంధ్య ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గం ఎన్నిక తదుపరి వ్యవసాయ శాఖలో సమస్యలు, పీఆర్సీ, బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పదోన్నతుల ప్రక్రియను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వానికి అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కె రాములు విజ్ఞప్తి చేశారు. ఏళ్లతరబడి సుదీర్ఘ కాలంగా వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అధికారులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. వీటిని నియామకాలకు ముందే చేపట్టాలని కోరారు.

## తెలంగాణలో త్వరలో కొత్త బీర్లు?

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** తెలంగాణలో బీరు ప్రియులకు కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయా? ఇప్పటి వరకూ పొరుగు రాష్ట్రమైన ఏపీలోనే అందుబాటులో ఉన్న బీర్లు అతి త్వరలోనే కొత్త పేర్లతో మార్కెట్‌లోకి రానున్నాయి. తాజాగా తెలంగాణ సర్కార్ డిస్టిలరీస్‌కు అనుమతి ఇచ్చింది. ఈ డిస్టిలరీస్ నుంచి పవర్ 1000, బ్లాక్ ఫోర్ట్, హంటర్, వుడ్ పీకర్ బీర్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో డిమాండ్ ఉన్న బీర్ల స్టాక్ దొరకడం లేదు. దీంతో ఊరూ పేరు లేని బ్రాండ్లను వైన్ షాపుల నిర్వాహకులు మద్యం ప్రియులకు అంటగడుతున్నారు. ఇటీవలే తెలంగాణలో కొత్త మద్యం విక్రయాలకు ఎవరూ దరఖాస్తు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ ప్రకటన వచ్చిన నాలుగు రోజులకే సోమ్ డిస్టిలరీస్‌కు అనుమతి ఇవ్వడం గమనార్హం. కాగా, రాష్ట్రంలో కొత్త మద్యం విక్రయాలకు ప్రభుత్వం ఇవ్వనున్నదంటూ ఇటీవల ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. దీనిని మంత్రి జూపల్లి ఖండించారు. మరోవైపు సోమ్ డిస్టిలరీస్ అనే సంస్థ తెలంగాణలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

## డిజిపిని కలిసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

### శ్రీధర్ రెడ్డి హత్యపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా లక్ష్మీపల్లి గ్రామంలో వెలుగుచూసిన శ్రీధర్ రెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఆయన సోమవారం నాడు డిజిపి రవి గుప్తాను కలిసి ఒక వినతి పత్రం స మర్పించారు. శ్రీధర్ రెడ్డి తల్లిదండ్రులతో పాటు డిజిపిని కలిసిన ప్రవీణ్ కుమార్ అనంతరం డిజి పి కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ ఈ హత్యలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రమేయం వుందని ఆరోపించారు. జూపల్లిపై, ఆయన అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద హోం శాఖ కూడా వుండడంతో ఈ కేసులో సమగ్ర విచారణ జరగాలని ఆయన కోరారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో వారం రోజుల్లో నిందితులను పట్టుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేబడతామని ఆయన హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్‌తో ప్రతిపక్షాలపై కెసిఆర్ సైబర్‌దాడి

### ఎమర్జెన్సీ కంటే దారుణమైన వ్యవహారం

### రాజ్యాంగ మౌలిక సూత్రాలనే ఉల్లంఘించిన వీరుడు కెసిఆర్

### సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలి

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్,మే 27 ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ విషయంలో నేను గతంలో చెప్పిందే నిజమైందని, కెసిఆర్ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు పోలీసుల విచారణలో వెల్లడించడమే ఇందుకు నిదర్శనం అని రాధకిషన్‌రావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్ పరిశీలిస్తే ప్రతిపక్షాలపై ముఖ్యంగా బిజెపిపై దాడి కోసమే ఫోన్ ట్యాపింగ్‌ను ఉపయోగించినట్లు అర్ధమవుతుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం నఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ సానుభూతిపరులతో పాటు పార్టీకి విరాళాలు ఇచ్చే వాళ్లను, మీడియా ప్రతినిధుల ఫోన్ సైతం ట్యాపింగ్‌తో టార్గెట్ చేశారంటే కెసిఆర్‌కు బిజెపి అంటే ఎంతగా వణుకుపడుతుందో అర్ధమవు తుందన్నారు. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికిన బిడ్డను కాపాడేందుకు కెసిఆర్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని సృష్టించినట్లు రాధాకిషన్‌రావు స్టేట్‌మెంట్‌తో తేలిపోయిందన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కెసిఆర్ అదే రాజ్యాంగ మౌలిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతూ బిజెపితో సహా ప్రతిపక్ష పార్టీల నేతలను భయపెట్టేందుకు ఫోన్ ట్యాపింగ్ చేయడం ముమ్మాటికీ రాజ్యాంగ ద్రోహమే అన్నారు.ఫోన్ ట్యాపింక్‌లో కెసిఆర్ పాత్ర ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్నట్లు తెలిసినా, ఎందుకు భారత్‌కు రప్పించలేకపోతున్నారు?ప్రభాకర్‌రావును అరెస్టు చేసిన మరిన్ని వాస్తవాలు బటయు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎందుకు ఆ పనిచేయడం లేదన్నారు. తక్షణమే కెసిఆర్‌ను అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం ఉన్నా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని తక్షణమే సిబిఐకి లేఖ రాయాలన్నారు. సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పదవికి కెసిఆర్‌ను అనర్హుడిగా ప్రకటించే అంశంపై శాసనసభ స్పీకర్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మోడీ గ్యారంటీకి వారంటీ లేదు

### కేరళలో పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరైన సిఎం రేవంత్ రెడ్డి




కేరళలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** కేరళకు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లారు. ఆ రాష్ట్రంలోని కోజికోడ్‌లో ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. బేగంపేట విమా నాశ్రయం నుంచి ఆయన ప్రత్యేక విమానంలో కేరళకు వెళ్లారు.పుస్తకావిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపికి 400 సీట్లు వచ్చే ప్రసక్తే లేదని, అన్ని సీట్లు రావాలంటే బిజెపి పాకిస్తాన్‌లో పోటీ చేయాల్సి ఉంటుందన్నారు. ఇండియా అలెయెన్స్‌కు దక్షిణ భారత్‌లో 100 సీట్లకు పైగా లభిస్తాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చి గ్యారంటీలకు వారంటీ లేదన్నారు. కేరళ ప్రజలు ఎప్పటి నుంచి మతతత్వ శక్తులను అనుమతించలేదని, తెలం గాణ నుంచి పోటీ చేయాలని రాహుల్‌గాంధీని తాము అడిగినప్పటికీ ఆయన మాత్రం కేరళలో పోటీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో సామరస్యాన్ని దెబ్బ తీసేందుకు మోడీ అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారని, హిందువులు, ముస్లింలంటూ ఆయన విభజన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని కాకముందు ఆయన ఏదో ఏదో మాట్లాడినా, ప్రధాని బాధ్యతలు తీసుకున్న తర్వాత కూడా ఆయన అదేవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కేరళ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, కేరళ ప్రజల ఆలోచన విధానం చూసి నేర్చుకోవాల్సి ఉందన్నారు. భారత్ భిన్నత్వంలో ఏకత్వంతో ఉండాలని, కేరళ ఆదర్శ రాజకీయాలను అందరూ అనుసరించాలన్నారు. అక్కడ జరిగిన స్నేహ సదస్సులో ఆయన పాల్గొన్నారు. యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌ను పని విధానాన్ని ఆయన అభినందించారు.

**ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి**

కేరళ పర్యటన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. జూన్2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు రావాల్సిందిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని ఆయన ఆహ్వానించనున్నారు.ఇదేసమయంలో ప్రియాంక గాంధీ, రాహుల్‌గాంధీని, ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కూడా ఆహ్వానించనున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు కొత్త లుక్

### 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో

### మిగతా 104 చోట్ల అధునాతన భవనాలు

### మోడల్‌గా ఉండాలని సిఎం రేవంత్ నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు కూర్చోవడానికి కుర్చీలు లేకుండా... చెట్ల కింద,నీడ దొరికిన చోట నిరీక్షించే పరిస్థితి ఇకపై ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సోమవారం అధికారులతో జరిగిన సమీక్షలో ఈ విషయాన్ని సిఎం వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు ఉన్నాయి. వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. ఆదిలాబాద్‌లో బోథ్,మేడ్చల్ జిల్లా షామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయి. ఇక మిగతా 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52 చోట్ల ఆఫీసులకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు రెడీగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వేషించాలని,పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే... అక్కడే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి,మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే క్రయ విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే,ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్,డ్రింకింగ్ వాటర్, కేఫెటేరియా లాంటి అన్ని సదుపాయాలు ఉండాలని, ఇలా అవన్నీ ఉండేలా అధునాతన నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే చోట సిబ్బంది కొరత లేకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఆదాయం తక్కువగా ఉన్న జిల్లాల ఆఫీసుల నుంచి ఎక్కువ పని ఉన్న చోటికి సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించారు.

# వ్యవసాయ సహకార సంఘంలో రూ.2.26 కోట్లు స్వాహా

### నేడు, రేపు విచారణ

### చైర్మన్, సిఇఒ, డైరక్టర్లకు సహకార శాఖ నోటీసులు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి ఊబిలో కూరుకుపోతున్నాయి. పాలకవర్గాలు, సిబ్బంది కుమ్మక్కై కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే మెదక్ జిల్లా రామాయం పేట్ మండలం కోనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో మూడేళ్ల క్రితం 2.26 కోట్ల రూపాయల మేర దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ట్రోల్, డీజిల్, ఎరువులు, విత్తనాల విక్రయాలు, షాప్‌ల కిరాయి, ధాన్యం కొనుగోళ్లలో కమిషన్ తదితర రూపాల్లో పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. ఆయా బిజినెస్‌ల ద్వారా వచ్చే ఆదాయం, వ్యయంలకు సంబంధించిన లెక్కల్లో తేడాలున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల్లో చెల్లింపులు జరిగాయని, సొసైటీ ఫండ్స్ పెద్ద మొత్తంలో గోల్‌మాల్ జరిగిందని పలువురు డైరక్టర్లు 2020లో సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సొసైటీ లెక్కలకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని సీఈఓ గోపాల్‌రెడ్డికి రెండుసార్లు నోటీస్‌లు ఇచ్చినా వాటికి వివరణ ఇవ్వకపోవడంతో సహకార సంఘం సమావేశంలో డైరక్టర్లు తీర్మానం చేసి సీఈఓ పదవి నుండి తొలగించారు. కాగా డైరక్టర్ల ఫిర్యాదు మేరకు సహకార శాఖ అధికారులు 51 ఎంక్వైరీ చేశారు. 2015 నుండి 2020 వరకూ వివిధ రూపాల్లో మొత్తం 2 కోట్ల 28 లక్షల రూపాయలకు పైగా దుర్వినియోగం అయినట్లు గుర్తించారు. దుర్వినియోగం అయిన ఈ సొమ్మును సంబంధిత వ్యక్తుల నుండి ఏడాదికి 21 శాతం వడ్డీతో రికవరీ చేయాలని విచారణ నివేదికలో సహకార శాఖ అధికారులు స్పష్టం చేశారు. అవి రికవరీ కాకపోవడంతో అధికారులు సొసైటీ చైర్మన్‌తో పాటు, సీఈఓకు సర్ ఛార్జ్ నోటీసులు ఈ ఇచ్చారు.

ఇందులో ఈ నెల 28న సొసైటీ చైర్మన్, సీఈఓను, 29న డైరక్టర్లను హియరింగ్‌కు హాజరు కావాలని సహకారశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడైంది.

# నాపై పైరవీ ఆరోపణలు అసత్యం: బిజెపి ఎల్‌పినేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్,మే 27 ప్రభాతవార్త:** నేను పైరవీ చేసి బిజెపిఎల్‌పి పోస్టు తెచ్చుకున్నానని చేసిన కామెంట్ సరికాదని బిజెపి ఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నేను చేసిన ఆరోపణల మీద ఇన్ని రోజులకైనా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించినందుకు దన్యవాదాలు తెలిపారు. తాను 19 ప్రశ్నలతో సిఎం లేఖ రాశానన్నారు. ఇందులో ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పడం సంతోషకరం అన్నారు. నేను మాట్లాడిన మాటలకు మంత్రి నాపై పర్సనల్ అటాక్ చేస్తున్నారని, దీన్ని నేను ఖండిస్తున్నట్లు తెలిపారు.

# రాధాకిషన్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు

**ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు**

**సంతోష్‌కు బెయిలుపై కెసిఆర్ ఆగ్రహం!**

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కొత్త విషయాలు వెలుగు చూశాయి. ఈ కేసులో అరె స్టయి చంచల్ గూడ జైల్లో వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు అప్పట్లో ఇచ్చిన వాంగ్మూలంలో తాజాగా మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో సంచలనం రేపిన ఎంఎల్ఎల కొనుగోలు కేసులో బిజెపి అగ్రనేత బిఎల్ సంతోష్‌ను అరెస్టు చేసి, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు కాకుండా బిజెపి అగ్ర నేతలతో చర్చించాలని నాటి సిఎం కెసిఆర్ వ్యూహం రచించారని, ఈ దిశగా పోలీసులు పక్కాగా వ్యవహరించినా సంతోష్ బెయిల్ పొందడంతో కెసిఆర్ పోలీసుల తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారని రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో వెల్లడించినట్లు సమాచారం. అప్పట్లో రాష్ట్రంలో వరుసగా జరిగిన ఉప ఎన్నికల్లో హుజూరాబాద్, దుబ్బాకలో బిజెపి గెలుపొందడంతో మునుగోడులో ఎలాగైనా గెలవాలని కెసిఆర్ వ్యూహాలు రచించారని, ఇందులో భాగంగా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావును పిలిపించి బిజెపి నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేయాలని ఆదేశించినట్లు రాధాకిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలం లో వున్నట్లు సమాచారం. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నేతల ఎత్తుగడలను పసిగట్టేందుకుగాను వారి ఫోన్లను ఎస్ఐబి నాటి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేయడం జరిగిందని రాధాకిషన్ రావు వెల్లడించినట్లు సమాచారం. ఆ సమయంలో తాండూరు ఎంఎల్ఏ రోహిత్ రెడ్డి సహా కొందరు ఎంఎల్ఏలు బిజెపిలో చేరేందుకు సిద్ధమవగా వీరిపై నిఘా వుంచాలని ఎస్ఐబిని కెసిఆర్ ఆదేశించారని రాధాకిషన్ రావు వెల్లడించారని తెలిసింది. దీని తరువాత అప్పటి టెక్నికల్ విభాగం డిఎస్‌పి శ్రీనాథ్ రెడ్డి సహా మరికొందరు అధికారులు వెంటనే ఢిల్లీ వెళ్లి స్పై కెమెరాలను కొనుగోలు చేసి మొయినా బాద్‌లో రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో రహస్యంగా అమర్చామని ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఎంఎల్ఎల కొనుగోలుకు వచ్చే బిజెపి నేతలను రెడ్ హ్యాండెడ్‌గా ప ట్టుకునేందుకు ఈ కెమెరాలను సాధనంగా వాడు కోవాలని కెసిఆర్ నిర్ణయించగా, ఈ ఆపరేషన్‌ను సైబరాబాద్ ఎస్ఓటికి అప్పగించారని రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో చెప్పినట్లు తెలిసింది. అయితే ఈ కేసులో బి ఎల్ సంతోష్‌పై కేసు నమోదైనా ఆయనకు బెయిల్ లభించడంతో కెసిఆర్ తీవ్ర అసంతృప్తి చెందడం తోపాటు పోలీసులపై ఆగ్రహం చెందారని రాధాకిషన్‌రావు తెలిపారని తెలిసింది.ఈ కేసులో ప్రత్యేక బృందం కేరళకు వెళ్లినా ప్రయోజనం కలగలేదని, మిమ్మల్ని నమ్ముకుంటే ఏమీ ఒరగలేదని కెసిఆర్‌అన్నట్లు రాధాకిషన్ రావు చెప్పినట్లు తెలిసింది. కెసిఆర్‌తో తనకువున్న అను బంధంతో తానుఇంతకు మించి ఏమీచెప్పలేనని రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం.

# 7న రాహుల్‌గాంధీపై పరువు నష్టంకేసు విచారణ

### ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టు నిర్ణయం



**సుల్తాన్‌పూర్(యుపి),మే 27:** రాహుల్‌గాంధీపై 2018లో దాఖలయిన పరువునష్టంకేసుకు సంబంధించి స్థానిక ఎంపి ఎమ్మెల్యే కేసుల విచారణకోర్టు జూన్ ఏడవ తేదీ విచారణకు నిర్ణయించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారని బిజెపి నాయకుడు విజయ్‌మిశ్రా రాహుల్‌గాంధీపై పరువునష్టం ఫిర్యాదులు చేసారు. గాంధీ న్యాయవాది కాశీప్రసాద్ శుక్లా రాహుల్ తరపున పిటిషన్ దాఖలు చేస్తూ తమ క్లయింటు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, అందువల్ల కోర్టుకు హాజరయ్యేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. దీనితో న్యాయమూర్తి శుభమ్ వర్మ జూన్ ఏడవ తేదీ విచారణ తేదీగా ప్రకటించారు. కక్షిదారు న్యాయవాది సంతోష్‌కుమార్ పాండే తనవాదనలో రాహుల్‌గాంధీ కోర్టుకు హాజరు కాకుండా పరారవ్వాలని చూస్తున్నారని వాదించారు. గడచిన ఏడాది డిసెంబరులోనే కోర్టు రాహుల్ గాంధీకి వారంటు జారీ చేసింది. దీనితో కాంగ్రెస్ నాయకుడు తన భారత్‌జోడో న్యాయ్ యాత్రను నిలిపివేసారు. ఫిబ్రవరి 20న అమేథికి వచ్చిన ర్యాలీని నిలిపివేసి కోర్టుకు హాజరయి బెయిల్ తెచ్చుకున్నారు. 2018 ఆగస్టు నాల్గవ తేదీ ఈ ఫిర్యాదును దాఖలుచేసారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారని కక్షిదారు మిశ్రా ఆరోపించారు.

# మేనిఫెస్టోలోని హామీలు అవినీతికిందకు రావు

### పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, మే 27:** రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేసే వాగ్దానాలు ఎన్నికల చట్టాలప్రకారం అవినీతి కిందకు రావని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సాయం చేసినట్లవుతుందని, అంతేకాకుండా పార్టీ అభ్యర్థికూడా అవినీతిచేయడంతో సమానమని పిటిషనర్‌చేసిన వాదనను తోసిపుచ్చింది. ఈ వివాదన విచిత్రంగా ఉందనిఅభిప్రాయపడిన జస్టిస్ సూర్యకాంత, జస్టిస్ వికెవిశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం తగిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. రాజకీయ పార్టీల ఉచితాలకు సంబంధించిన ఒకకేసు ఇప్పటికే సుప్రీంలో పెండింగ్‌లో ఉంది. కర్ణాటకలో గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆసమయంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలమేనిఫెస్టోలో అనేక హామీలిచ్చింది. చామరాజనగర్‌స్థానంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి బిజెడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ గెలిచారు. అయితే ఎన్నికల్లో కాంగ్రెస్‌ఇచ్చిన ఐదు హామీలు అవినీతికిందకే వస్తాయని అందుకే ఆపార్టీనుంచి గెలుపొందిన జమీర్‌ను పక్కన పెట్టాలని కోరుతూ శశాంక జె.శ్రీధర అనే ఓటరు స్థానిక హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణచేసినహైకోర్టు తాము అమలుచేయాలనుకుంటున్న విధానాలపై ఏదైనా పార్టీప్రకటించడాన్ని ప్రజాప్రాతినిధ్యచట్టంలోని సెక్షన్ 123 కింద అవినీతిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. వాటిని సంక్షేమ విధానాలుగానే చూడాలని ఆర్థికపరంగా అవి సరైనవేనా కాదా అనేది వేరే విషయమని అభిప్రాయపడుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని సవాలుచేస్తూ శశాంక సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. సర్వోన్నత న్యాయస్థానం కూడా ఆయన వాదనను తోసిపు చ్చింది. మేనిఫెస్టోలో చేసిన హామీలు అవినీతి కిందికి ఎలా వస్తాయని పిటిషనర్ వాదన విచి త్రంగా ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావని పేర్కొంటూ పిటిషనర్ వాదనలను తోసిపుచ్చింది.

# వ్యవసాయాధారిత జోన్‌లో ఈసారి గరిష్టస్థాయి వర్షపాతం

### ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర





**న్యూఢిల్లీ,మే 27:** భారత్‌లోని కీలక రుతుపవనాల జోన్ అంటే ఎక్కువ వ్యవసాయాధారిత ప్రాంతాల్లో సాధారణస్థాయికంటే ఎక్కువ వర్షపాతం ఉంటుందని వాతావరణశాఖ ప్రకటించింది. ఈశాన్యభారత్‌లో సాధారణ వర్షపాతం కంటే తక్కువగాను, వాయవ్యభారత్‌లో సాధారణ వర్షపాతం ఉంటుందని అంచనావేసింది. ఇక మధ్యభారత్, దక్షణాది రాష్ట్రాల్లో సాధారణ స్థాయికంటే సగటు వర్షపాతం ఎక్కువ ఉంటుందని ఐఎండి డైరెక్టర్‌జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. జూన్ నుంచి సెప్టెంబరువరకూ ఉన్న నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం ఉంటుందని గతనెలలోఐఎండి ప్రకటించింది. సమిష్టి వర్షపాతం దీర్ఘకాలిక సగటు 87 సెంటీమీటర్లతో పోలిస్తే 106శాతంపెరుగుతుందని తెలిపింది. ఈసారి కూడా ఈ వ్యవసాయాధారిత ప్రాంతంలో 106శాతం ఎక్కువ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఒడిశా,ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ప్రాంతాలు దేశంలో రుతుపవనాల జోన్‌గా భావిస్తారు. ఈరాష్ట్రాల్లో వర్షాధారిత వ్యవసాయమే ఎక్కువ సాగవుతుంది. జూన్‌నెలలో మాత్రం 91 నుంచి 108శాతం దీర్ఘకాలిక సగటు 166.9 మిల్లిమీటర్లవరకూ వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండి డైరెక్టర్‌జనరల్ తెలిపారు. వచ్చే ఐదారురోజుల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళకు వస్తాయని ఆయన చెప్పారు. దేశంలో 52శాతం వ్యవసాయ ఆయకట్టు కేవలం వర్షాల ఆధారంగా మాత్రమే సాగుచేస్తుంటారు. ఈసారి ఈసీజన్‌లో రుతుపవనాలు సాధారణస్థాయికంటే ఎక్కువ వస్తున్నాయన్న అంచనాలతో సాగు పనులు కూడా ముమ్మరం అవుతాయి. అయితే తాగునీటికిఅవసరమైనరిజర్వాయర్లు పూర్తిగా నిండే అవకాశం లేదు. విద్యుత్ ఉత్పత్తికి కూడా కొంత సమస్యలు ఎదురవుతాయి. కేంద్ర జలవనరుల కమిషన్ లెక్కలప్రకారం దేశంలోని 150 మేజర్ రిజర్వాయర్లలో నీటిమట్టం 24 శాతానికి పడిపోయింది. వాటి గరిష్టనీటి మట్టం నుంచి గణనీయంగా పడిపోవడంతో రానున్న కాలంలో వర్షాలు రాకుంటే మంచినీటికి సైతం సమస్యలు వస్తాయి. వ్యవసాయానికి జూన్, జులై మాసాలు అత్యంత కీలకమైన నెలలుగా చెపుతారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం ఉందని, వచ్చే ఆగస్టు సెప్టెంబరునాటికి లానినా ప్రభావం కూడా ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు చెపుతున్నారు. యూరేసియా ప్రాంతం లోను, ఉత్తర మంచుఖండాల్లోను సాధారణ స్థాయికంటే ఈసారి తక్కువ మంచు ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే దక్షిణాది ప్రాంతాలు మినహా ఇతర ప్రాంతాల్లో జూన్ నెలలో గరిష్టంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

# ఉప్పల్‌స్టేడియంకు ప్రతిష్టాత్మక అవార్డు

### ఐపిఎల్ -17 సీజన్ అత్యుత్తమ గ్రౌండ్‌గా ఎంపిక

### రూ.50లక్షల నజరానా స్వీకరించిన హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు




**హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:** ఐపిఎల్ -17 సీజన్ అత్యుత్తమ పిచ్, గ్రౌండ్ అవార్డు ఉప్పల్ స్టేడియానికి వరించింది. ఆదివారం చెన్నైలో జరిగిన ఐపిఎల్ ముగింపు వేడుకల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ప్రెసిడెంట్ అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఆ అవార్డును స్వీకరించారు. ఈఅవార్డుతోపాటు హెచ్‌సిఏకు రూ.50లక్షల నగదు బహుమతి కూడా ఐపిఎల్ నిర్వాహకులు అందించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యదర్శి దేవరాజ్‌తోపాటు ఇతర అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, హెచ్‌సిఏ సిబ్బంది అహర్నిషలు శ్రమించారని తెలిపారు. ముఖ్యంగా ఛీఫ్ క్యూరేటర్ చంద్రశేఖర్ ,ఇతర గ్రౌండ్‌మెన్ సిబ్బంది అద్భుతంగా పనిచేశారని కితాబు ఇచ్చారు. అవార్డు హెచ్‌సిఏ కుటుంబసభ్యులందిరకీ కష్టానికి ప్రతిఫలమని జగన్మోహన్‌రావు పేర్కొన్నారు.

# పౌరసరఫరాల శాఖకు రూ.58వేల కోట్ల అప్పులు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?: రాణిరుద్రమ

**హైదరాబాద్,మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ పౌరసరఫరాలశాఖ రూ.58వేల కోట్ల అప్పు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ మండిపడ్డారు. సోమవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.రూ.11వేల కోట్ల నష్టాల్లో తెలంగాణ పౌరస ఫరాల శాఖ ఎందుకు కూరుకుపోయిందన్నారు.ప్రభుత్వం నెలనెల రూ.290కోట్ల రూపాయల వడ్డీ తెలంగాణ ప్రజల సొమ్ముకదా అన్నారు. రూ.58వేల కోట్ల అప్పులు రూ.11వేల కోట్లు నష్టం అంటే ఇది కాళేశ్వరం కంటే పెద్ద స్కాం అన్నారు. పౌరసరఫరాలశాఖ అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.

# 'మెయ్యళగన్' ఫస్ట్‌లుక్ విడుదల

హీరో కార్తీ తన 27వ చిత్రం కోసం తన సోదరుడు, హీరో సూర్య కొలాబరేషన్‌లో '96'తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న దర్శకుడు సి.ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. రాజశేఖర్ కర్పూర సుందర పాండియన్ సహ నిర్మాతగా 2డి ఎంటర్‌టైన్‌మెంట్‌పై జ్యోతిక, సూర్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కార్తీ 27' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఇండస్ట్రీలో భారీ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం టైటిల్‌ను ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కార్తీ పుట్టినరోజు సందర్భంగా 'మెయ్యగన్' పేరుతో విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి అభిమానులు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. అరవింద్ స్వామి ఈ సినిమాలో ఒక ముఖ్యపాత్రను పోషిస్తున్నారు.



ఫస్ట్ లుక్ పోస్టర్‌కార్తీ, అరవింద్‌స్వామి మధ్య ఉన్న స్నేహబంధాన్ని చూపించింది. అరవింద్ స్వామి సైకిల్ తొక్కుతుంటే వెనక కార్తీ కూర్చుని చిన్నపిల్లడిలా పోజువ్వడం ఆకట్టుకుంటుంది. తెలుగు, తమిళ ద్విభాష చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీ తెలుగుటైటిల్‌ని త్వరలోనే విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో రాజ్,కిరణ్, శ్రీదివ్య, స్వాతి కొండే, దేవదర్శిని, జయప్రకాష్, శ్రీరంజని,ఇళ వరసు, కరుణాకరన్, శరణ్, రేచెల్ రెబెక్కా, ఆంథోని, రాజ్ కుమార్, ఇందుమతి,రాణి సంయుక్త,కాయల్ సుబ్రమణి, అశోక్ పాండియన్, ఇతర ప్రతిభావంతురాలైన తారగణం కీలకపాత్రలు పోషిస్తున్నారు.96 చిత్రానికి మెలోడిక్ హిట్స్ అందించిన గోవింద్ వసంత ఈ సినిమాకోసం ప్రేమ్‌కుమార్‌తో కలిసి పని చేస్తున్నారు.ఈ చిత్రం కుంభకోణం, శివగంగైలోని అద్భుతమైన ప్రదేశాల్లో చిత్రీకరించారు. ప్రస్తుతం ఎడిటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా తుది దశకు చేరుకున్నాయి. నిర్మాతలు : జ్యోతిక, సూర్య, సహ నిర్మాత – రాజశేఖర్ కర్పూర సుందర పాండియన్, రచన,దర్శకత్వం – సి.ప్రేమ్‌కుమార్, డీవోపీ– మహేంద్రన్ జయరాజు, సంగీతం –గోవింద్ వసంత, ఎడిటింగ్ – ఆర్. గోవిందరాజ్, ప్రొడక్షన్ డిజైనర్ – రాజీవన్, కాస్ట్యూమ్ డిజైనర్ – శుభశ్రీ కార్తీక్ విజయ్, లిరిక్స్ –కార్తీక్ నేత అండ్ ఉమాదేవి, పీఆర్వో – వంశీ–శేఖర్ తదితరులు.

# వివైఆర్‌ఎల్ సౌత్ నుంచి రెండు కొత్త చార్ట్ బస్టర్స్


వివైఆర్‌ఎల్ సౌత్ అనేది యూనివర్సల్ మ్యూజిక్ ఇండియా నుండి వచ్చిన ఒక ప్లాట్‌ఫాం, సౌత్ ఇండియాలో ఐపాప్ మ్యూజిక్ కల్చర్‌ని పరిచయం చేసి, దానికంటూ ఒక బేస్ ఉండేలా కృషిచేస్తుంది. ఒరిజినల్ కంటెంట్‌తో, అర్థవంతమైన మ్యూజిక్‌తో, క్లట్టర్‌బ్రేకింగ్ స్లిక్ వీడియోస్‌తో ఐపాప్ మ్యూజిక్ కోసం ఎదురు చూసే మ్యూజిక్ లవర్స్ అందరికీ ఏకైక డెస్టినేషన్ వివైఆర్‌ఎల్ సౌత్. ఈ లేబుల్ తన మొదటి రెండు సింగిల్స్ విడుదలతో తెలుగు సంగీత రంగంలో సంచలనాత్మకత ప్రవేశం చేసింది. రెండు పాటలు సంగీత ప్రియుల హృదయాలను గెలిచి ఇంటర్నెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. మొదటి సింగిల్, 'ఓసెలియా'కి గణేష్ క్రొవ్విది, రిక్కీ బి, ఫిరోజ్ ఇజ్రాయెల్ సంగీతం అందించగా, ఇటీవల టాలీ వుడ్ సంచలనం కావ్య కళ్యాణ్ రామ్ నటించారు. ఈ మెలోడీ ట్రాక్ వేగంగా చార్ట్ బస్టర్‌గామారి, మెలోడీ సంగీతం ప్రేమి కులను లోతుగా ఆకట్టుకుంది.



ఈ విజయాన్ని పురస్కరించుకుని, వివైఆర్‌ఎల్ సౌత్ తన రెండవ సింగిల్, 'సిన్నదానిసూపులే'ని విడుదల చేసింది. టెలివిజన్ సెన్సేషన్ శ్రీ సత్య, వినోద్ కుమార్ ఎస్ నటించిన ఈ పాట అద్భుతమైన విషువల్స్‌తో వినడానికి శ్రవణానందంగా ఉంది. ఈపాటకి యాడ్ క్రేజ్ సంగీతం అందించడంతో పాటు, సిన్నదాని సూపులే సాంగ్‌లో కనిపించారు.

# జూన్ 14న 'మ్యూజిక్ షాప్ మూర్తి'

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రలు పోషించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' మంచి కాన్సెప్ట్, కంటెంట్‌తో రాబోతోన్న ఈ చిత్రాన్ని ఫ్లై హై సినిమాపై హర్షగారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివపాలడుగు ఈ మూవీకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ చేసిన టీజర్,పాటలు ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశారు. ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కించిన 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాను జూన్ 14న విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఇంకో మూడు వారాల్లో ఈ చిత్రం ప్రేక్షకులకు అద్భుతమైన ఎమోషనల్ ట్రీట్‌ను ఇచ్చేందుకు రాబోతోంది. మ్యూజిక్ షాప్ మూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ, డిజెటిల్లు వంటి బస్టర్లను విజయవంతంగా పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైనర్ ద్వారా ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతుండటంతో మరింత కనిపించనున్నారు. ఆమని, అమిత్ శర్మ, భాను చందర్, దయానంద్ రెడి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి శ్రీనివాస్ బెజుగం కెమెరా



మెన్‌గా పనిచేయగా, పవన్ సంగీతం అందించారు. బొంతల నాగేశ్వరరెడ్డి ఎడిటర్‌గా వర్క్ చేశారు. తారాగణం : అజయ్ ఘోష్, చాందిని చౌదరి, ఆమని, అమిత్‌శర్మ, భానుచందర్, దయానంద్ రెడ్డి తదితరులు.సాంకేతిక సిబ్బంది: రచన అండ్ దర్శక్వం : శివపాలడుగు, నిర్మాతలు : హర్ష గారపాటి అండ్ రంగారావు గారపాటి, సహ నిర్మాతలు : సత్యకిషోర్‌బచ్చు, వంశీ ప్రసాద్‌రాజా వాసిరెడ్డి, సత్యనారాయణ పాలడుగు, బ్యానర్ : ఫ్లై హసై సినిమా, సంగీతం : పవన్, సాహిత్యం : మహేష్‌పోలోజు అండ్ పవన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటో గ్రఫీ: శ్రీనివాస్ బెజుగం, ఎడిటర్: బొంతల నాగేశ్వ రెడ్డి.

# 'ఆయ్' నుంచి రెండో పాట

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నం. 9గా రూపొందుతోన్న చిత్రం 'ఆయ్' ఎనర్జిటిక్ హీరో నార్నేనితిన్, నయన్‌సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె. మణిపుత్ర ఈ చిత్రంలో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్



బన్నీ, విద్యాకొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్ నిర్మిస్తున్నారు. ఆయ్ సినిమా ప్రమోషనల్ కార్య క్రమాలను చిత్ర యూనిట్ పక్కా ప్లానింగ్ ప్రకారం చేసుకుంటూ వస్తుంది. టైటిల్ రివీల్‌సహా సినిమా కంటెంట్‌కు సంబంధించిన వీడియోలు, పోస్టర్స్, సాంగ్స్ అన్నింటికీ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. రీసెంట్ గా విడుదలైన ఈసాంగ్ ప్రొమోతో పాటపైమంచి హైప్‌క్రియేట్ అయ్యింది. తాజాగా విడుదలైన లిరికల్ సాంగ్ ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. మాస్ బీట్‌తో ఉన్న ఈ పాటను వింటూంటే స్టెప్స్ వేయాలనిపించేలా ఉంది. ప్రస్తుతం సూపర్ హిట్‌పాటలకు కేఆఫ్‌గా మారిన రామ్ మిర్యాల ఈ చిత్రానికి సంగీతాన్ని అందించటం విశేషం. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాట మోసక్ష్ హ్యాపెనింగ్ సింగర్ అనురాగ్ కులకర్ణి ఆలపించారు. భానుమాస్టర్ నృత్యరీతులను సమకూర్చారు. నితిన్, నయన్ సారిక జోడి సెల్వర్ స్క్రీన్‌పై చూడ చక్కగా ఉంది. ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. 'ఆయ్' సినిమాను ప్రారంభం నుంచి సరికొత్తగా ప్రమోట్ చేస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతూ ఆకట్టుకుంటోంది. ఎస్‌ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతోన్న ఈ సినిమాకు కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెటర్‌గా సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫర్‌గా, రామ్ మిర్యాల సంగీత దర్శకుడిగా వర్క్‌చేశారు. తర్వలోనే సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఎస్‌ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కలయికలో జిఎ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తున్నారు. భలేభలే మగాడివోయ్, గీతాగోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి. నటీనటులు: నార్నేనితిన్, నయన్ సారిక తదితరులు. సాంకేతిక వర్గం: బ్యానర్ –జిఒ2 పిక్చర్స్, సమర్పణ –అల్లు అరవింద్, నిర్మాతలు– బన్నీవాస్, విద్యాకొప్పినీడి, డైరెక్టర్– అంజి కె. మణిపుత్ర, సహనిర్మాతలు – భాను ప్రతాప్, రియాజ్‌చౌదరి, సినిమాటోగ్రఫీ– సమీర్‌కళ్యాణి, సంగీతం– రామ్ మిర్యాల, ఎడిటర్– కోదాటి పవన్‌కళ్యాణ్, ఆర్ట్‌డైరెక్టర్– కిరణ్ కుమార్‌మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– ఆజయ్ గద్దె, కాస్ట్యూమ్స్ – సుష్మిత, శిల్ప, కో డైరెక్టర్–రామ నరేష్‌నున్న, పి.ఆర్.వొ–వంశీకాకా, మార్కెటింగ్–విష్ణుతెజ్ పుట్ట,పోస్టర్స్ – అనిల్, భాను తదితరులు.

# ఉషా పరిణయం నుంచి ఫీల్ గుడ్ టీజర్

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె. విజయ్‌భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి లవ్‌ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్‌భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఉషా పరిణయం ప్రేమకు నా నిర్వచనం. ఈ సినిమా నిర్మాణంలో నా టెక్నిషియన్స్, ఆర్టిస్టులతో పాటు నా కుటుంబ సభ్యులు కూడా ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు. ఈ సినిమా నా కెరీర్‌లో నిలిచి పోతుంది. మల్టీ టాలెండెడ్ పర్సన్ అతను. సంగీతం కూడా ఎంతో బాగుంటుంది. నా కూతురు శ్యామల ఈ చిత్రానికి హీరో, హీరోయిన్‌కు కాస్ట్యూమ్ డిజైనర్‌గా కాకుండా నాకు ఈ ప్రొడక్షన్ విషయంలో ఎంతో హెల్ప్ చేసింది. కో డైరెక్టర్ కాళేశ్వర్ సహకారం కూడా మరువలేనిది. ఈ చిత్రం హీరోయిన్ తన్వీ కూడా నా ఫ్యామిలీ మెంబర్. చాలా మంచి బిహేవియన్ హార్డ్ వర్కింగ్ పర్సన్. కమల్ నేను అనుకున్న పాత్రకు నటుడిగా హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేశాడు. మళ్లీ అన్ని ఎమోషన్స్ మేళవింపుతో ఓ మంచి సినిమాను తీశానని కాన్ఫిడెంట్‌గా చెప్పగలను అన్నారు. హీరో శ్రీ కమల్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి నాన్నగారి దగ్గర స్కూల్ ఎగ్గొట్టటానికి అబద్ధాలు చెబుతూ యాక్ట్ చేసేవాడిని. అందరి సపోర్ట్‌తో ఈ సినిమా కంప్లీట్ చేశాం. ఆర్ ఆర్ ధ్రువన్ ఈ పని చేయడం ఎంతో గొప్పగా ఉంది. నాకు లభించిన గొప్ప అవకాశం ఇది. అన్ని ఏజ్ గ్రూప్‌లకు నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. టీజర్‌తోపాటు సినిమా కూడా అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు సూర్య, రవి, శివతేజలతో పాటు ఆర్ ఆర్ ధ్రువన్, ఫణి, కాళేశ్వర్, శ్యామల, ముత్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకమల్, తాన్విఆకాంక్ష, సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెలకిషోర్, శివాజీరాజా, ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధుమణి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాకి సంగీతం : ఆర్ఆర్ ధ్రువన్, డీఓపీ : సతీష్ ముత్యాల, ఎడిటింగ్ : ఎమ్ ఆర్ వర్మ, దర్శకత్వం : నిర్మాత: కె.విజయ్ భాస్కర్.



# 'నింద' నుంచి 'సంకెళ్లు' పాట

టాలెంటెడ్ హీరో వరుణ్ సందేశ్ ప్రస్తుతం 'నింద' సినిమాతో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్‌జగన్నాథం దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యథార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదల చేశారు. కిట్టు విస్సాప్రగడ రాసిన సాహిత్యం, సంతు ఓంకార్ ఇచ్చిన బాణీ, శ్రీరామచంద్ర పాడిన తీరు అద్భుతంగా ఉంది. పాటను వింటే ఉత్తేజభరితంగా, ఆలోచన రేకెత్తించేలా ఉంది. శ్రేయోరాణి, ఆనీ క్యూ, మధు కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్యకుమార్, ఛత్రపతి శేఖర్, సిద్ధార్థ్‌కృష్ణ, రాజ్‌కుమార్ కుర్ర, దుర్గాఅభిషేక్ తదితరులు. సాంకేతిక సిబ్బంది : బ్యానర్ : ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్, రచయిత, దర్శకుడు, నిర్మాత : రాజేష్‌జగన్నాథం, సంగీతం : సంతు ఓంకార్, కెమెరామెన్ : రమీజ్ నవీత్, ఎడిటింగ్ : అనిల్‌కుమార్, సాహిత్యం : కిట్టు విస్సాప్రగడ, కాస్ట్యూమ్స్ డిజైనర్ : అర్చన రావు, సౌండ్ డిజైనర్ : సింక్ సినిమా ; పిఆర్వో : ఎస్ఆర్ ప్రమోషన్స్ (సాయి సతీష్) తదితరులు.



మధు, సిద్ధార్థ్ గొల్లపూడి కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో శ్రీరామ సిద్ధార్థకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. రమీజ్ నవీత్ సినిమాటోగ్రాఫర్‌గా, అనిల్‌కుమార్ ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించ నున్నారు. నటీనటులు : వరుణ్‌సందేశ్, అన్నీ, తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్యకుమార్, ఛత్రపతిశేఖర్, మైమ్‌మధు, సిద్ధార్థ్ గొల్లపూడి, అరుణదలై, శ్రేయారాణి రెడ్డి, క్యూమధు, శ్రీరామ్

# నేహాశెట్టి కథానాయికగా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియా ముచ్చటించిన యువ అందాల తార నేహాశెట్టి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.



**మీరు పోషించిన బుజ్జి పాత్ర గురించి చెప్పండి?**

బుజ్జి అనేది 90లలో ధనవంతుల కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయిపాత్ర. అందంగాకనిపిస్తూనే, ధృడంగా ఉండేపాత్ర ఇది. ట్రైలర్‌లో మీకు అందంగా, సౌమ్యంగా కనిపిస్తుంది.

**సినిమాఎలా ఉండబోతుంది?**

స్క్రిప్ట్ భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబ ప్రయాణం ఉంటుంది. 90లలో రత్న అనే పాత్రతో పాటు రత్నమాల, బుజ్జి పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది.

**బుజ్జి పాత్ర కోసం మీరు ఎలాంటి హోంవర్క్ చేశారు?**

డైరెక్టర్‌నాకు శోభన రిఫరెన్స్‌గా చూపించారు. చీరకట్టు, జుట్టు, కళ్లకు కాటుక ఇలా ప్రతి దాని మీద ఎంతో శ్రద్ధపెట్టాము.

**విశ్వక్‌సేన్ గురించి?**

విశ్వక్‌సేన్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు.

**అంజలి గురించి చెప్పండి?** మా కాంబినేషన్‌లో ఎక్కువగా సన్నివేశాలు లేవు. కానీ ఆమె గురించి చెప్పాలంటే మాత్రం..నిజ జీవితంలో చాలా సరదాగా ఉంటారు.

**షూటింగ్‌ల సమయంలో స్వీట్ మెమోరీస్ గురించి చెప్పండి?**

స్వీట్ మెమోరీస్ చాలా ఉన్నాయి.గోదావరి పరిసరాల్లో షూటింగ్ చేసేటప్పుడు చాలా ఎంజాయ్ చేశాం.

**సితార ఎంటర్టైన్మెంట్ గురించి?**

సితార సంస్థ అనేది ఇల్లు లాంటిది. వారి ప్రొడక్షన్‌లో సినిమా చేయడం సంతోషంగా ఉంది.

# 14 రీల్స్ ప్లస్ 'టైసన్ నాయుడు'



ప్రామెసింగ్ యంగ్ హీరో బెల్లం కొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్ కె.చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 14 రీల్స్ ప్లస్ నిర్మి స్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా రివిల్ చేసిన ఈ సినిమా టైటిల్ 'టైసన్ నాయుడు' గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ రాజస్థాన్‌లో సినిమాకు కీలకమైన 2 వారాల షెడ్యూల్‌ను ప్రారంభించారు. స్టన్ శివ పర్యవేక్షణలో రాజస్థాన్ కోటలలో పది రాత్రులు సినిమాకు సంబంధించిన బ్రెత్ టేకింగ్ యాక్షన్ బ్లాక్‌ను టీమ్ షూట్ చేస్తోంది. ఇది సినిమా మెయిన్ హైలెట్‌లలో ఒకటి. ఈ 2 వారాల లెన్తీ షెడ్యూల్‌లో మేకర్స్ కొంత టాకీ పార్ట్ కూడా షూట్ చేయనున్నారు. ఈ సబ్జెక్ట్‌పై టీమ్ సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉండటంతో రాజీపడకుండా సినిమాను రూపొందిస్తున్నారు. గ్లింప్స్‌లో చూపిన విధంగా, బెల్లంకొండ సినిమాలో మాస్ లుక్‌లో ఉన్నారు. పోలీస్‌గా మునుపెన్నడూ చూడని యాక్షన్ ఫ్యాక్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. సాగర్ కె చంద్ర. టాప్ టెక్నీషియన్లు ఈ సినిమాకు పనిచేస్తున్నారు. ముఖేష్ జ్ఞానేష్/ అనిత్ డీవోపీ వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని కోటగిరి వెంకటేశ్వరావు ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌లుగా వ్యవహరిస్తున్నారు. స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్ సినిమా యాక్షన్ పార్ట్‌ను పర్యవేక్షిస్తున్నారు. తారాగణం : శ్రీనివాస్ బెల్లంకొండ, సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : సాగర్‌కెచంద్ర, నిర్మాతలు : రామ్ ఆచంట, గోపీ ఆచంట, బ్యానర్ : 14 రీల్స్ ప్లస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ : హరీష్ కట్టా, సంగీతం : భీమ్స్ సిసిరోలియో, డీవోపీ : ముఖేష్‌జ్ఞానేష్ / అనిత్, ఆర్ట్ : అవినాష్ కొల్లా, ఎడిటర్ : కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్ : స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్, పీఆర్వో : వంశీ – శేఖర్ తదితరులు.

# 'మనమే' సోల్‌ఫుల్ టైటిల్ రిలీజ్

తన చార్ట్ బస్టర్ ఫామ్‌ను కొనసాగిస్తూ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మరో సూపర్ హిట్ ఆల్బమ్‌ను అందించాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో డైనమిక్ హీరో శర్వానంద్ నటిస్తున్న 'మనమే' చిత్రం బ్యూటిఫుల్ ట్రాక్‌లతో అలరిస్తోంది. మొదటి పాట ఇప్పటికే పెద్ద హిట్ అయింది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ రెండవ సింగిల్–మనమేని విడుదల చేశారు. హేషామ్ అబ్దుల్ వహాబ్ స్కోర్ చేసిన టైటిల్ ట్రాక్ ఫుల్ లైఫ్, వైబ్రెంట్‌గా ఉంది. పాటలోని ఎమోషన్, కంపోజిషన్, లిరిక్స్ విజువల్స్ అద్భుతమైన అనుభూతి ఇస్తోంది. లీడ్‌పెయిర్ – శర్వానంద్, కృతిశెట్టి ఇంతకు ముందు



గొడవ పడేవారు. ఇప్పుడు మంచి అనుబంధంకు వచ్చారు. ఇది కొత్త ప్రారంభం. ప్రతిక్షణం వారికి కొత్త అనుభవం. శర్వానంద్, కృతిశెట్టి చక్కని కెమిస్ట్రీని పంచుకున్నారు. ప్రేమ ప్రయాణంతోపాటు, ఈ పాట విక్రమ్‌ఆదిత్య పోషించి పిల్లవాడితో వారి బంధాన్ని కూడా చూపిస్తుంది. ఈ పాటకు ఆకట్టుకునే సాహిత్యం కృష్ణకాంత్ రాశారు, కార్తీక్, గీతామాధురి గానం ఈ పాటకు అదనపు ఆకర్షణను జోడించింది. విజయ్‌పోలాకి కొరియోగ్రఫీ చేశారు. శర్వానంద్ వేసిన మాస్ స్టెప్ అదిరిపోయింది. మనసుని హత్తుకునే ఈ టైటిల్ ట్రాక్ అన్ని చార్ట్‌లలో టాప్ పొజిషన్‌లో నిలిచింది. విష్ణుశర్మ, జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమాటోగ్రాఫర్లు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణిశర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ టెక్నీషియన్ ప్రవీణ్ పూడి ఎడిటర్, జానీషేక్ ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రానికి డైలాగ్స్‌ని అర్జున్ కార్తీక్, ఠాగూర్, వెంకీ అందించారు. 'మనమే' జూన్ 7న విడుదల కానుంది. తారాగణం: శర్వానంద్, కృతిశెట్టి, విక్రమ్ ఆదిత్య. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీరామ్‌ఆదిత్య, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: కృతిప్రసాద్, ఫణివర్మ, అసోసియేట్ ప్రొడ్యూసర్: ఏడిద రాజా, డైలాగ్స్: అర్జున్‌కార్తీక్, ఠాగూర్, వెంకీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీవోపీ: విష్ణుశర్మ, జ్ఞానశేఖర్ వర్సెస్ ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్: జానీ షేక్, పీఆర్వో: వంశీ– శేఖర్ తదితరులు.

# నిమ్మతో నిగనిగలాడే అందం ..



నిమ్మ వల్ల కేవలం ఆరోగ్యపరంగానే కాకుండా సౌందర్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. అందుకే ముఖవర్ఛస్సుని ఇనుమడింపజేసుకోవడానికి వేసుకునే ఫేషియల్స్ దగ్గర్నుంచి మడమల పగుళ్లను నివారించడం వరకు ఇలా ప్రతి పనిలోనూ నిమ్మరసాన్ని ఉపయోగిస్తుంటాం.

**చుండ్రు సమస్యకు చెక్..**

వాతావరణంలో క్రమంగా పెరుగుతున్న కాలుష్యం, ఇతరత్రా కారణాల వల్ల చుండ్రు సమస్య రోజురోజుకీ రెట్టింపవుతోంది. ఈ సమస్యను దూరం చేసుకోవడానికి వివిధ రకాల హెయిర్‌ప్యాక్స్ కూడా పెట్టుకుంటూ ఉంటాం. కానీ నిమ్మకాయతో దీన్నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. నీరు, అల్లం రసం, నిమ్మరసం, ఆలివ్ నూనె కొద్దికొద్దిగా తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి ఆరే వరకు ఉంచాలి. బాగా ఆరిన తర్వాత షాంపూతో తలస్నానం చేస్తే సరి.

**సహజసిద్ధమైన క్లెన్సింగ్‌లా..**

నిమ్మలో సహజసిద్ధమైన క్లెన్సింగ్ గుణాలు ఉంటాయి. వీటి వల్ల చర్మం బాగా శుభ్రపడి ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా నిమ్మకాయని రెండు ముక్కలుగా చేసి ఒక దాంతో ముఖం, మెడ మీద 5 నిమిషాల పాటు బాగా రుద్దాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంలో లోతున ఉన్న మురికి కూడా తొలగిపోయి ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే ముఖం మీద వచ్చే మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చల సమస్యకు కూడా నిమ్మరసం చక్కని పరిష్కారం చూపుతుంది.

**జిడ్డును తగ్గిస్తుంది..** ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే జిడ్డు చర్మతత్వం ఉన్న వాళ్లకు మిగతా వారి కంటే చర్మ సంబంధిత సమస్యలు కాస్త ఎక్కువగా ఉంటాయి. అందుకే జిడ్డుదనం తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకు నిమ్మరసం చక్కగా ఉపయోగపడుతుంది. చర్మంలో సహజంగా ఉత్పత్తయ్యే నూనె స్థాయులను క్రమబద్ధీకరించడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇందుకోసం నీళ్లలో కొద్దిగా నిమ్మరసం కలిపి దూదితో ముఖానికి రాసుకోవాలి. □



# తల్లుల సందేహాలు తీరుస్తూ..

పిల్లల పెంపకం అనేది ఒక అంతులేని అంశం. ఎంత తెలుసుకున్నా ఇంకా తెలుసుకోవాల్సింది బోలెడుంటుంది. అందులోనూ కొత్తగా తల్లైన మహిళల మనసు నిండా ఎన్నో సందేహాలు! చిన్నారుల సంరక్షణ, ఏ వయసులో ఎలాంటి ఆహారమివ్వాలి? ఒక్కో మైలురాయి దాటే క్రమంలో ఎలాంటి అంశాలు దృష్టిలో ఉంచు కోవాలి? ఒక్కో అంశాన్ని ఎలా నేర్పించాలి? ఇలా ప్రతిదీ వారికి సవాలుగానే అనిపిస్తుంటుంది. ఇలాంటి సవాళ్లనే సులభతరం చేస్తున్నారు కొందరు అమ్మలు. అమ్మతనంలో తామెదుర్కొన్న అనుభవాలను గుచ్చిగుచ్చి. ఈ కాలం తల్లులకు పేరెంటింగ్ పాఠాలు నేర్పుతున్నారు. ఇందుకు సామాజిక మాధ్యమాల్ని వేదికగా చేసుకున్నారు. తమ సలహాలు, సూచనలతో బోలెడంత ఫాలోయింగ్‌ను సొంతం చేసుకొని 'ఇనున్ఫ్లుయెన్సర్లు'గా రాణిస్తున్నారు. అలాంటి కొందరు సోషల్ మామ్స్ గురించి తెలుసుకుందాం..

**మాన్సీ పయెట్, మామ్‌కామ్ ఇండియా ....**

గర్భం ధరించినప్పట్నుంచి మహిళల్లో ఎన్నో సందేహాలు తలెత్తుతుంటాయి. ఇంట్లో వాళ్ల సలహాతో వాటిని నివృత్తి చేసుకుంటారు చాలామంది. మరి, ఆ అవకాశం లేని వారి పరిస్థితేంటి? ఈ విషయం దృష్టిలో పెట్టుకొనే 2017 'మామ్ కామ్ ఇండియా' పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించింది ఢిల్లీకి చెందిన మాన్సీ పయెట్. అప్పుడు తాను ఆరు నెలల గర్భవతి. ఆ సమయంలో కొత్తగా తల్లైన మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన అంశాలపై ఇంటర్నెట్‌లో పూర్తి సమాచారం లేదని తెలుసుకున్న ఆమె. ఈ లోటును పూడ్చడానికే తన యూట్యూబ్ వేదికను ప్రారంభించా నంటోంది మాన్సీ. 33 ఏళ్ల వయసులో నేను తల్లినయ్యాను. గర్భిణిగా మూడో త్రైమాసికం లో ఉన్నప్పట్నుంచే. ప్రసవానంతరం పిల్లల సంరక్షణ గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపాను. కానీ ఆ సమయంలో నెట్ నుంచి పూర్తి సమాచారం పొందలేకపోయా. ఇదే 'మామ్ కామ్ ఇండియా' యూట్యూబ్ ఛానల్ ప్రారంభించడానికి దోహదం చేసింది. గర్భిణిగా ఉన్నప్పట్నుంచి.. ఆయా త్రైమాసికాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల మైలురాళ్లు, ఫీడింగ్ వారి సంరక్షణ, టాయిలెట్ ట్రైనింగ్, ఏ వయసులో ఎలాంటి ఆహారం అందించాలి? పిల్లల్ని స్కూల్లో చేర్పించే క్రమంలో పేరెంట్స్ దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు. ఇలా పిల్లల పెంపకానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ వీడియోలుగా రూపొందించి అందిస్తున్నా. ఇందులో చాలా అంశాలకు నా స్వీయానుభవాలే స్ఫూర్తి. ఒక్కమాటలో చెప్పాలంటే. ఒక తల్లి తన అనుభవపూర్వకంగా కొత్తగా తల్లిదండ్రులైన వారికిచ్చే పూర్తిస్థాయి గైడెన్స్ ఈ యూట్యూబ్ ఛానల్ అంటూ చెప్పుకొచ్చింది మాన్సీ.



**కోమల్ నారంగ్, మై హ్యాపీనెస్..**

కొత్తగా తల్లైన మహిళల్లో శారీరకంగా మానసికంగా ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. వాటిని అంగీకరించి సాధారణ జీవనశైలిని అలవాటు చేసుకోవడం ఓ సవాలు లాంటిది. తన సలహాలతో ఈ దశను సులభతరం చేస్తోంది కోమల్ నారంగ్. కొత్తగా తల్లైన మహిళల్లో ఎదురయ్యే యాంగ్జైటీ, ప్రసవానంతర ఒత్తిడి, అందం–ఆరోగ్యం విషయాల్లో వాళ్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇలా అమ్మల జీవనశైలిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే ముఖ్యోద్దేశంతో 'మై హ్యాపీనెస్' పేరుతో యూట్యూబ్ ఛానల్, ఇన్‌స్టా పేజీని ప్రారంభించిందామె. మనం సంతోషంగా ఉన్నప్పుడే చుట్టూ ఉన్న వారిని ఆనందంగా ఉంచగలం' అన్న ఫిలాసఫీని నమ్ముతాను నేను. నా దృష్టిలో మహిళలు ఏదైనా చేయగల సమర్థులు. అందుకే వాళ్ల ప్రతి దశలోనూ పాజిటివిటీతో ముందుకెళ్లేలా ప్రోత్సహిస్తున్నా. కొత్తగా తల్లైన మహిళల్లో.. ప్రసవానంతర ఒత్తిళ్లు. పెరిగిన బరువు విషయంలో ఆందోళన చెందడం. యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యలు వారి సంతోషాన్ని దూరం చేస్తుంటాయి. నా కొడుకు ఇవాన్ పుట్టాక నేనూ పలు సమస్యలతో సతమతమయ్యా. ఈ స్ఫూర్తితోనే 2013లో 'మై హ్యాపీనెస్' పేరుతో యూట్యూబ్ ఛానల్, ఇన్‌స్టాపేజీ ప్రారంభించా ఈ వేదికగా తల్లీపిల్లల ఆరోగ్యం, ప్రసవానంతరం సమస్యల్ని ఎదుర్కొని మహిళలు సంతోషాన్ని సొంతం చేసుకోవడానికి పాటించాల్సిన నియమాలు, స్వీయ ప్రేమ, బాడీ షేమింగ్ తదితర అంశాలపై ఈ తరం అమ్మలకు, మహిళలకు సలహాలిస్తున్నా. అంటూ చెప్పుకొచ్చింది కోమల్.



**శిఖా సింగ్ :** చిన్నారుల సంరక్షణ ఈ క్రమంలో ఉపయోగించే ఉత్పత్తుల విషయాల్లో కొత్తగా తల్లైన మహిళలకు చాలా సందేహాలుంటాయి. ఏ బ్రాండ్ మంచిది. ఏది మంచిది కాదో వాళ్లు తేల్చుకోలేకపోతారు. దీనికి తోడు తమ చుట్టూ ఉన్న వారు తలా మాట చెప్పడంతో వారిలో మరింత సందిగ్ధత నెలకొంటుంది. ఇలాంటి సందేహాల్ని నివృత్తి చేసి కొత్తగా తల్లైన మహిళలకు మార్గనిర్దేశనం చేస్తున్నారు యూట్యూబ్ మామ్, టివి నటి శిఖా సింగ్. ఇందుకోసం 'శిఖా సింగ్'పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించిన ఆమె. ఓ తల్లిగా తనకెదురయ్యే అనుభవాలు, తనకూతురు అలైనా జీవనశైలి, ఆమెకు అందించే ఆహారం. వంటి అంశాలతో పాటు పిల్లల విషయంలో తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంరక్షణ ఉత్పత్తులపై వీడియోల రూపంలో అవగాహన కల్పిస్తున్నారు.

**కిరణ్ రాజ్ సింగ్, ఇండియన్ మామ్ ఆన్ డ్యూటీ ....**

చిన్నారులు తమ తోటి పిల్లల్ని చూసి బెలెడన్ని విషయాలు నేర్చుకుంటారు. ఈ ఆలోచనతోనే తన కూతురు అనైకాతో కలిసి పలు అంశాలపై వీడియోలు రూపొందిస్తున్నారు మరో సోషల్ మామ్ కిరణ్ రాజ్ సింగ్. తన చిన్నారికి సంబంధించి తాను వాడే చర్మ, ఆరోగ్య ఉత్పత్తులు. రోజువారీ దినచర్య, తీసుకునే ఆహారం, చేసే వ్యాయామాలు.. ఇలా బోలెడన్ని అంశాలపై యూట్యూబ్ వీడియోలు రూపొందించారామె. తద్వారా తల్లీపిల్లల్లో అవగాహన పెంచుతున్నారు కిరణ్ ఇవే కాదు.. మహిళల కోసం నెలసరికి సంబంధించిన అంశాలు, మెన్‌స్ట్రువల్ కప్ వాడకం. డిఐవై చిట్కాలు, ఫ్యాషన్–బ్యూటీ టిప్స్, ఆఫీస్ టిప్స్.. వంటివెన్నో అందిస్తున్నారామె. మహిళలు ఇటు తల్లిగా, ఇల్లాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. అటు తమ కెరీర్‌నూ బ్యాలన్స్ చేసుకోవచ్చని చెప్పడమే ముఖ్యోద్దేశంగా తన ఛానల్ ( పారంభించానంటున్నారు కిరణ్. □



# టైల్స్ మధ్య మురికి పోవాలంటే !



నేలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నా సరే.. టైల్స్ మధ్య మురికి చేరుతుంటుంది. ఇంట్లో చేరిన దుమ్ముకి, తేమ తోడవడంతో అది కాస్తా గట్టిపడిపోయి.. టైల్స్ మధ్యన చేరుతుంది. ఫలితంగా ఫ్లోర్‌ని తరచూ శుభ్రం చేస్తున్నా.. పెద్దగా ఫలితం కనిపించదు. అయితే టైల్స్ మధ్య చేరిన మురికిని కొన్ని చిట్కాలతో పోగొట్టేయచ్చు.

- వెనిగర్, గోరువెచ్చని నీటిని సమపాళ్లలో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని స్ప్రే బాటిల్‌లో పోసి టైల్స్ మధ్య మురికి పేరుకున్న చోట స్ప్రే చేయాలి. ఐదు నిమిషాల తర్వాత బ్రష్‌తో రుద్దతే మురికి వదిలిపోయి ఫ్లోర్ శుభ్రంగా తయారవుతుంది.
- వెనిగర్, గోరువెచ్చని నీటిని సమపాళ్లలో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని స్ప్రే, బాటిల్‌లో పోసి టైల్స్ మధ్య మురికి పేరుకున్న చోట స్ప్రే చేయాలి. ఐదు నిమిషాల తర్వాత బ్రష్‌తో రుద్దితే మురికి వదిలిపోయి ఫ్లోర్ శుభ్రంగా తయారవుతుంది.
- దెబ్బలు తగిలినప్పుడు ఆ భాగాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించే హైడ్రోజన్ పెరాక్సైడ్‌ని సైతం టైల్స్ మధ్య చేరిన మురికిని పోగొట్టడానికి ఉపయోగించవచ్చు. దీన్ని నేరుగా ఫ్లోర్‌ని శుభ్రం చేయడానికి వాడుకోవచ్చు. లేదంటే దీనిలో బేకింగ్ సోడాను కలిపి చిక్కటి పేస్ట్‌లా తయారుచేసి టైల్స్ మధ్య రాసి ఆ తర్వాత నీటితో కడిగేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.
- నిమ్మరసాన్ని నీటిలో కలిపి మురికిగా ఉన్న చోట స్ప్రే చేయాలి. ఆ తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది శుభ్రం చేస్తే మురికి వదిలిపో తుంది. అయితే నిమ్మ వల్ల టైల్స్ నునుపుదనం తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి కాస్త ఎక్కువ నీటిలో కొద్దిగా నిమ్మరసాన్ని కలిపితే సరిపో తుంది. □

**చెలి చిట్కా**

ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లీ ఫ్రిజ్‌లో ఉంచాలి.

# పానీపూరీ ఎప్పుడంటే అప్పుడే..



పానీపూరీ మనందరికీ చాలా చాలా ఇష్టమైన స్ట్రీట్ ఫుడ్. రోజూ తిన్నా విసుగేయదు. మరి పానీపూరీ వీధుల్లోనే ఎందుకు తినాలి? దుమ్మూధూళీ లేకుండా ఇంట్లోనే తింటే బాగుంటుంది. కదూ! పూరీల ప్యాకెట్ కొనుక్కోవచ్చు కానీ.. పానీ ఎలా అనుకుంటున్నారా? అదేం కష్టం కాదు, తేలిగ్గా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఎలా గంటారా.. రెండున్నర టేబుల్ స్పూన్ల ఎండిన పుదీనా ఆకుల పొడి, రెండు టేబుల్ స్పూన్ల వేయించిన జీల కర్ర,చెంచా చొప్పున మిరియాల పొడి, సైంధవ లవణం, ధనియాల పొడి, అర చెంచా చొప్పున శొంఠి పొడి, ఆమ్‌చూర్ పౌడర్, పంచదార, కాస్త ఇంగువ, చిటికెడు సిట్రిక్ యాసిడ్ క్రిస్టల్స్‌ను తీసు కోవాలి. చేయడం కూడా మహా సులభం.. వీటన్నిటినీ కలిపి గ్రైండ్ చేస్తే చాలు ఘుమఘుమలడే 'పానీపూరీ మసాలా' ఆయారైపోతుంది. పొడి మాత్రం బరకగా లేకుండా చాలా మెత్తగా ఉండాలి. లేదంటే సరిగ్గా కలవదు. దీనినన తడి లేని సీసాలో మాత్రం బరకగా లేకుండా చాలా మెత్తగా ఉంచాలి. లేదంటే సరిగ్గా కలవదు. దీన్ని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే పానీపూరీ తినదలచినప్పుడు కప్పు నీళ్లల్లో అర చెంచా చొప్పున కలిపితే సరిపోతుంది. □

# అది టెక్స్‌లేషన్‌షిప్ మాత్రమే..

ఇరువురి మధ్య కేవలం ఫోన్‌లో సమాచారం ఇచ్చిపుచ్చుకొనే బంధం ఉంటే దాన్ని టెక్స్‌లేషన్‌షిప్ అని పిలుస్తున్నారు. అంటే



రోజంతాఎదుటివారి వివరాలను తెలుసుకోవడానికీ, తమ గురించి చెప్పడానికీ మెసేజ్‌లనే వాడుతున్న వారితో స్నేహం లేదా ప్రేమ బంధం ఉందని భావించొద్దంటున్నారు నిపుణులు. అలాంటి దాన్ని బలమైన బంధంగా ఊహించకోవద్దనీ హెచ్చరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా బంధాలేర్పడుతున్న ఈ కాలంలో కాలక్షేపం కోసం ఎదుటివారిని ఇలా మెసేజ్‌లతో మభ్యపెట్టే వాళ్లూ ఉంటారు. ప్రతి చిన్న విషయాన్నీ మెసేజ్ చేస్తూ, మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదంటే అవతలివారు మీతో ఎటువంటి బంధాన్నీ కొనసాగించడం లేదని ముందుగానే అర్థం చేసుకోవాలి. ఎదుటివారికి మీరు టైంపాస్ కావొచ్చు. లేదా మిమ్మల్ని తమ సమాచారంతో మాత్రమే మోసగిస్తూ.. దాన్ని స్నేహంగా చెప్పుకొంటూ ఉండొచ్చు. ఇటువంటి బంధాల నుంచి వీలైనంత త్వరగా బయటపడటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. .. స్నేహంతో కాదు.. ఉదయాన్నే 'హలో' పలకరింపుతో మొదలుపెట్టి రాత్రి నిద్రపోయేవరకూ మీ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటే మీరు ఆలోచించాల్సిందే అవతలివారికి మీపై ప్రేమ ఉందనుకుంటే అది మీ అపోహే అవుతుంది. వర్చువల్‌గా మాత్రమే మీతో స్నేహం చేయడానికి వారు ఆసక్తి చూపిస్తుంటారు. దాన్ని ప్రేమ అనుకుంటూ ఊహల్లోకి జారితే మాత్రం ఆ తర్వాత మీరు కుంగుబాటుకి గురవడం ఖాయం. ఎందుకంటే ఇలాంటి వాళ్లే, మీరు కలిసి మాట్లాడదామన్న వెంటనే సాకులు చెబుతారు. ఇలా వాళ్లు తప్పించుకున్నప్పుడు మీరు తీవ్ర వేదనకు గురికావాల్సి ఉంటుంది. ఎన్నిసార్లు అడిగినా కలవడానికి ఆసక్తి చూపించకుండా, ఫోన్‌లో సమాచారంతో మాత్రమే బంధాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుంటే నమ్మకపోవడం. □

# ఆరోగ్యానికీ, అందానికీ..

**వ్యాయామం అవసరం. అయితే కొందరు మహిళలు.. ఇంటి పనులూ, బాధ్యతలతోనే సమయం అంతా అయిపోతుంది. వర్కవుట్లు చేసే తీరిక మాకెక్కడిది అంటారు. వ్యాయామం అనగానే జిమ్‌కో, యోగా తరగతులకో వెల్లనక్కర్లేదు. సులువుగా ఇంట్లోనే చేయగలిగే కొన్ని కసరత్తులు ఉన్నాయి. వాటిని మీ రోజువారీ పనులతోనే పూర్తి చేయొచ్చు. అదెలాగంటారా?**

- ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచినా.. ఎక్కడో ఒక చోట సర్దాల్సినవి కనిపిస్తూనే ఉంటాయి. పండగలు, ప్రత్యేక సందర్భాలూ తరచూ వస్తూనే ఉంటాయి. వీటికోసం ఓ రోజు ప్రత్యేకంగా పెట్టుకునే బదులు. రోజూ కాసేపు ఇందుకోసం సమయం కేటాయించండి. పైనున్న అరల్లోని వస్తువుల్ని తుడిచి పెట్టడానికి కుర్చీలెక్కొద్దు. కాలి మనివేళ్లపై నిలబడి చేతులు పైకెత్తి అల్మారాలను శుభ్రపరచండి. ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు సమయాన్ని దీనికోసం కేటాయించుకోండి. ఇలా చేస్తే శరీరానికి ఫ్లెక్సిబిలిటీ అలవడంతోపాటు మీ షెల్ఫ్‌లు ఒద్దికగా కనిపిస్తాయి. ఒకేసారి రెండింటికీ పరిష్కారం లభిస్తుంది.
- నీళ్లను రెండు లీటర్ల సీసాలో పోసి రోజూ ఉదయం ఓసారి, సాయంత్రం ఓసారి వాటిని అరచేతిలో పెట్టుకుని మిద్దెమీదకు తీసుకెళ్లండి అక్కడ మొక్కలకు పోయండి. ఇలా రెండు మూడు సార్లు పైకీ, కిందకీ ఎక్కిదిగడం వల్ల కండరాలు దృఢంగా మారడమే కాదు.. నీళ్ల బరువుకి చేతులూ టోన్ అవుతాయి.
- గంటలు గంటలు ఫోన్‌లు, ఛాటింగ్‌లు, నెట్ బ్రౌజింగ్ మనలో చాలామందే చేస్తుంటారు. మరి ఇలాంటప్పుడు పడుకుని, కూర్చుని మాట్లాడొద్దు. వీలైనంతవరకూ అటూ ఇలూ నాలుగు అడుగులు వేస్తే మంచిది. అంతగా టివి చూస్తే ఊబకాయం పెరుగుతుందని అనేక అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనికి కారణం కదలకుండా కూర్చోవడం, అందులో లీనమై అధికంగా తినడం వంటివే. మరి అలా కాకూడదనుకుంటే ఓ పనిచేయండి. ఈ సారి టివి చూసేటప్పుడుచేతిలో రిమోట్ లేకుండా చూసుకోండి. దాంతో ఛానెల్ మార్చాలనుకున్నప్పుడల్లా లేచి నాలుగడుగులు వేస్తారు. అలానే మీకు దగ్గర్లో నీళ్ల సీసాను పెట్టుకుంటే తినడానికి బదులు నీళ్లు తాగడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.
- రోజూ ఉదయాన్నే పళ్లు తోమిన తరవాత అద్దంలో చూస్తూ పెద్దగా నవ్వండి. నిటారుగా నిలబడి వెనక్కి తలను వంచి ఇంటి పైకప్పును చూస్తూ ఓ పదిసార్లు పెద్దగా నోరు తెరవడం. మూయడం చేస్తుండాలి. దీని వల్ల డబుల్‌చిన్ సమస్య దూరమవుతుంది. మెడనొప్పులు, స్పాండిలైటిస్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిదే. □



# శపించిన పార్వతీదేవి

ఆధ్యాత్మికం

పార్వతీదేవి వివాహం చేసుకున్న తర్వాత శంకరుడు నూరు దివ్య సంవత్సరాలు దాంపత్య సుఖం అనుభవించాడు. అయినా వారికి సంతానం కలగలేదు. ఒకరోజు బ్రహ్మాది దేవతలు శివుని సమీపించి మీ తేజ ప్రభావంతో కలిగే పుత్రుణ్ణి లోకాలు భరించలేవు. అందువల్ల సంతాన యోచన విరమించి మీరిద్దరూ తపస్సు చేస్తేనే ముల్లోకాలు క్షేమంగా ఉంటాయి. ఆ తేజస్సునుమీలోనే నిలిపి లోకాలను కాపాడండి అని ప్రార్థించారు. మహేశ్వరుడు ఇకపై నిలువరిస్తాం సరే.. కానీ ఇప్పటికే స్వస్థానం నుంచి కదలిన తేజస్సును ఎవరు భరిస్తారు? అనడిగాడు. భూదేవి మాత్రమే భరించగలదన్నారు దేవతలు. పరమేశ్వరుడి తేజస్సు పర్వతాలు. వనలతో నిండిన భూమి మీద వ్యాపించింది. అగ్ని, వాయు దేవుళ్లను కూడా శివ తేజస్సును భరించమని దేవతలు ఆజ్ఞాపించారు. దాంతో అగ్నితో కూడిన శివ తేజస్సు శ్వేత పర్వతమైంది. అక్కడ అగ్ని, సూర్యుల తేజస్సుతో సమానమైన తేజస్సు గల రెల్లు గడ్డి ఏర్పడింది. అక్కడే కుమారస్వామి జన్మించాడు. కృత్తికలు పాలిచ్చి పెంచడం వల్ల కార్తికేయుడిగా, అగ్ని ధరించడం వల్ల అగ్ని సంభవుడుగా ప్రసిద్ధి చెందాడు శివనందనుడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీదేవి దేవతల మీద కోపించింది. నా భర్తతో పుత్రుని పొందాలన్న కోరిక తీరనివ్వలేదు. కనుక మీకు భార్యలతో సంతానం కలగదు. వాళ్లు సంతానవతులుకాలేరు అంటూ ఆగ్రహంతో శపించింది. భూదేవినుద్దేశించి నువ్వు చౌడునేల లాంటి రూపాలు పొందుతావు. ఎందరో రాజులకు భార్యవై, వాళ్ల పాలనలో ఉంటావు. నీక్కూడా సంతాన సుఖం ఉండదు అని శపించింది. అది మొదలు దేవతలు, భూదేవి సంతానభాగ్యం కోల్పోయారు. □



# తమ నైపుణ్యాలను గుర్తించలేరు..

కొంత మంది అమ్మాయిలు ఆఫీసులో బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వర్తిస్తారు. ప్రాజెక్టు పనులన్నీ సమయానికి పూర్తి చేస్తారు. అయినా తను సరిగ్గా పనిచేయలేదని బాధపడుతారు. సామర్థ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నా అనుకుంటూ కుంగుబాటుకు గురవుతారు. ఇంపోస్టర్ సిండ్రోమ్‌గా పిలిచే ఈ సమస్య నుంచి బయటపడటానికి నిపుణులేం చెబుతున్నారంటే.. మనలోనే ఎక్కువ.. ఆఫీసు పనుల్లో తాము చెప్పినంత గొప్పగా ఫలితాలను చూపించలేకపోతున్నామనే ఆలోచన, వేదన మగవారికన్నా మహిళల్లోనే ఎక్కువగా ఉంటుందట. ఈ సిండ్రోమ్ ఉన్నావారు సరిగ్గా పనిచేయక పోయినా ఎందుకు తమను ఉద్యోగం నుంచి తీయడం లేదు అని ఆలోచిస్తుంటారట. అయితే ఇదేమీ మానసిక అనారోగ్యం కాదని, అందరిలోనూ అప్పుడప్పుడూ కనిపించే సమస్యే అంటున్నారు నిపుణులు. ఇటువంటి ఆలోచనల నుంచి స్వీయ ప్రయత్నంతో తేలిగ్గానే బయట పడొచ్చంటున్నారు.



.. గుర్తించలేక.. ఈ సమస్య ఉన్నవారు తమలోని ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించలేరు. ఇతరుల అంచనాలకు తగ్గట్లు జీవించలేకపోతున్నామనే వేదన కూడా వీరిని వెంటాడుతుంది. ఇందుకు ఆ మహిళలు పెరిగిన వాతావరణం, బాల్యంలో ఎదుర్కొన్న అనుభవాలు కూడా కారణం కావొచ్చు అంటున్నారు మానసిక నిపుణులు. అలాగే పనిచేసే చోట లింగవివక్ష, ఆడవాళ్లు ఎక్కువ పనిచేయలేరంటూ తక్కువ బాధ్యతలు అప్పజెప్పడం వంటివీ వారిలో ఇంపోస్టర్ సిండ్రోమ్‌కు దారి తీస్తాయట.

బయట పడొచ్చు.... మనల్ని ప్రభావితం చేస్తున్న భావోద్వేగాలను ముందుగా గుర్తించాలి. గతంలో సాధించిన విజయాలను వరసగా పుస్తకంగా రాయడం ద్వారా అది మన 'పర్ఫార్మెన్స్ ట్రీ'గా మారుతుంది. అప్పుడప్పుడు దాన్ని పునఃపరిశీలన చేస్తుంటే ఆ విజయాలన్నీ మన ప్రత్యేకతను గుర్తుచేస్తుంటాయి. స్వీయ ప్రశంస నేర్చుకుంటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు. అలాగే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి ధ్యానం యోగా వంటివి చేస్తే క్రమంగా ఈ సమస్యను దూరంగా ఉండొచ్చు. □

# ఐపిఎల్‌లో హిస్టారికల్ ఫైనల్స్

## చివరి బంతి వరకూ విజేత సస్పెన్స్

## ఉత్కంఠకు కేరాఫ్ అడ్రస్ ఈ మ్యాచ్‌లు



**న్యూ ఢిల్లీ:** ఐపిఎల్‌లో మొదట్లో ఒక జట్టు గెలుస్తున్నట్లు అనిపించినా చివరి క్షణంలో పరిస్థితి ఒక్కసారిగా మారి మరో జట్టు మ్యాచ్ గెలవడంతో కొన్ని ఫైనల్ మ్యాచ్‌ల్లో విజేత ఎవరనేది సస్పెన్స్. ఐపిఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో అత్యంత ఉత్కంఠత కలిగించిన మ్యాచ్‌ల గూర్చి తెలుసుకుంటే వీటిలో రెండు మ్యాచ్‌లు చివరిబంతి వరకూ సాగి, ఆ తర్వాత ఆ సీజన్‌లో విజేతను నిర్ణయించారు. ఐపిఎల్ 2014లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ నరాలు తెగే ఉత్కంఠను కలిగింది. ఇందులో రెండు జట్ల మధ్యే కాదు, ఇద్దరు బాలీవుడ్ స్టార్ల మధ్య కూడా పోరు జరిగింది. ఒక వైపు షారుక్ ఖాన్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, మరోవైపు ప్రీతి జింటా పంజాబ్ కింగ్స్‌కు నిలిచారు. తొలుత పంజాబ్ తరపున వృద్ధిమాన్ సాహా 55 బంతుల్లో అజేయంగా 115, మనన్ వోహ్రా 67 పరుగులతో 4 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో కోల్‌కతా ప్రారంభంలోనే ఎదురు దెబ్బలను చవి చూసింది. అయితే మిడిలార్డర్‌లో మనీష్ పాండే 50 బంతుల్లో 94 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, యూసఫ్ పఠాన్ 22బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇది కాకుండా పీయూష్ చావ్లా 5 బంతుల్లో 13 పరుగులతో 20వ ఓవర్ మూడో బంతికి ఫోర్ కొట్టి కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక 2017 ఐపీఎల్ ఫైనల్స్‌లో రోహితశర్మ కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్ కేవలం 1 పరుగు తేడాతో స్టివ్‌స్మిత్ కెప్టెన్సీలోని రైజింగ్ పూణె సూపర్‌జెయింట్‌ను ఓడించింది. ఫస్ట్ ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 128 పరుగులు చేయగలిగింది. దీంతో పూణె ఏపక్షంగా గెలుస్తుందని దాదాపు తేలిపోయింది. కానీ ఇక్కడ నుంచే అసలు ట్విట్ స్టార్ట్ అయింది. 44 పరుగులు చేసిన స్టివ్ స్మిత్ 123 స్కోరు వద్ద ఔట్ కావడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. పూణె విజయానికి మిగిలిన ఒకే ఒక్క లాస్ట్ బంతికి 3 పరుగులు చేయాల్సి ఉంది. పూణె బ్యాట్స్‌మెన్ డేనియ్ క్రిస్టియన్ చివరి బంతికి లెగ్ సైడ్ డౌన్ షాట్ కొట్టి రెండు పరుగుల కోసం పరిగెత్తాడు. అయితే జగదీషన్ సుచిత్ వెంటనే బంతిని వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌కి విసిరాడు. బాల్ పార్థివ్‌కు కొద్ది దూరంలో ఉన్నప్పటికీ అతను అప్రమత్తమై స్టంప్‌ను బలంగా తాకి బ్యాట్స్‌మన్‌ను ఔట్ చేశాడు. దీంతో ముంబై మ్యాచ్ కేవలం 1 పరుగుతో గెలిచింది. అలాగే 2019 ఐపీఎల్ ఫైనల్స్‌లో రెండు హేమా హేమీ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ చివరి బంతి వరకూ కొనసాగింది. ఫస్ట్ ముంబై ఇండియన్స్ 8 వికెట్లకు 149 పరుగులు చేసింది. దీంతో లక్ష్యాన్ని ఛేదించేందుకు చెన్నై సూపర్ కింగ్స్ చివరి ఓవర్‌లో విజయానికి 9 పరుగులు చేయాల్సి ఉంది. షేన్ వాట్సన్ 80 పరుగులు చేసి ఔట్ అయిన తర్వాత మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. చివరి బంతికి చెన్నై విజయానికి 2 పరుగులు అవసరం. అయితే లసిత్ మలింగ శార్దూల్ ఠాకూర్‌ను ఎల్‌బీడబ్ల్యూ ఔట్ చేయడం ద్వారా ముంబైను ఛాంపియన్‌గా మార్చాడు. ఐపిఎల్ 2023లో జరిగిన ఫైనల్ మ్యాచ్ చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు కొనసాగింది. తొలుత గుజరాత్ టైటాన్స్ 4 వికెట్లకు 214 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ వర్షం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్ 15 ఓవర్లలో 171 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. లాస్ట్ ఓవర్ చివరి బంతికి టార్గెట్‌కు చేరుకుంది. ఈ లాస్ట్ బంతిలో ఫోరు కొట్టి రవీంద్ర జడేజా జట్టుకు విజయాన్ని అందించాడు.

# ఐపిఎల్ ఆడకపోవడం పెద్ద తప్పిదం

## పాక్ సిరీస్‌తో లాజిక్ మిస్ అయిన ఇసిబి

## ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుపై స్వదేశీ ప్లేయర్ తీవ్ర అసహనం



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2024 సీజను 17లో ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు ఆడకుండా వాటి నుండి వైదొలగి ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఇబిసి) పెద్ద తప్పిదం చేసిందని ఆ దేశ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. సహజంగా ఇతర దేశాల ఆటగాళ్ళు, ఆయా దేశాలకు చెందిన క్రికెట్ బోర్డుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వాన్ ఈ సారి మాత్రం స్వదేశీ బోర్డు తీసుకున్న నిర్ణయంపై దుమ్మెత్తిపోశాడు. జూన్‌లో ప్రారంభమవుతున్న టీ 20 వరల్డ్ కప్-2024 దృష్ట్యా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ఇట్టీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్‌కు చెందిన టి 20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపికై ఐపిఎల్‌లో వివిధ ఫ్రాంచైజీల తరపున ఆడుతున్న ప్లేయర్లు అందరూ స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగే టి 20 సిరీస్‌లో తప్పక పాల్గొనాలని ఇసిబి ఆల్టిమేటం జారీ చేసింది. దీంతో రాజస్థాన్, బెంగుళూరు, కోల్‌కతా తదితర జట్లలోని ఇంగ్లండ్‌కు చెందిన జోస్ బట్లర్, విల్ జాక్స్, ఫిల్ సాల్ట్ లాంటి ప్లేయర్లు కీలకమైన ఐపిఎల్ ప్లే ఆఫ్స్ ఆడకుండా స్వదేశానికి వెళ్లిపోయారు.

దీనిపై తాజాగా మైఖేల్ వాన్ స్పందిస్తూ ఇంగ్లండ్ క్రికెటర్లను ఐపిఎల్ ప్లే ఆఫ్స్ ఆడనీయకుండా ఇసిబి పెద్ద తప్పిదమే చేసిందని మండి పడ్డాడు. మెగా టోర్నీ వరల్డ్ కప్‌కు ముందు పాకిస్థాన్‌తో స్వదేశంలో ఆడే సిరీస్ కంటే ఐపిఎల్ ప్లే ఆఫ్స్ ఆడినట్లయితే ఇంగ్లండ్‌కు మంచి జరిగి ఉండేదన్నాడు. ఇందువల్ల బట్లర్, జాక్స్, సాల్ట్‌లకు భారీ జనసమూహాలు మధ్య, కీలక ప్లేయర్ల ఒత్తిడిని ఎలా అధిగమించాలో తెలిసుండేదని చెప్పాడు. ప్రపంచ కప్ ముందు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని ఇసిబి చేజేతులా జారవిడ్చుకుందని తప్పు పట్టాడు. స్వదేశీ ఆటగాళ్ల విషయంలో ఇసిబి ఇంత చిన్న లాజిక్‌ను ఎలా మిస్ అయిందో అర్థం కావడం లేదన్నారు.

# ఏషియన్ జిమ్నాస్టిక్స్‌లో స్వర్ణంతో దీప కొత్త చరిత్ర



**న్యూ ఢిల్లీ:** ఏషియన్ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ పసిడి పతకంతో మెరిసింది. తాష్కెంట్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో దీప కొత్త చరిత్ర లిఖించింది. జిమ్నాస్టిక్స్ ఛాంపియ్‌షిప్ టోర్నీలో స్వర్ణం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా దీప అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. మహిళల వాల్ట్ ఫైనల్లో ఈ సీనియర్ జిమ్నాస్ట్ 13.566 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.
కిమసాన్ హ్యాంగ్ 13.466 పాయింట్లు, జో క్యాంగ్ భోల్ 12.966 పాయింట్లతో వరుసగా రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా డోపింగ్ ఆరోపణలతో 21 నెలల పాటు సస్పెన్షన్ ఎదుర్కొన్న దీపా కర్మాకర్ ఏషియన్ సీనియర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది.

# స్విమ్మింగ్‌లో భారత్ స్టార్ శ్రీహరికి సిల్వర్



**న్యూ ఢిల్లీ:** ఇండియా స్టార్ స్విమ్మర్ శ్రీహరి నటరాజ్ మేర్ నోస్ట్రమ్ స్విమ్మింగ్ టూర్‌లో సిల్వర్ మెడల్‌తో మెరిశాడు. ఫ్రాన్స్‌లోని కానెట్ ఎన్ రౌసిలోన్‌లో జరిగిన నాన్ ఒలింపిక్ ఈవెంట్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో శ్రీహరి 25.50 సెకన్ల టైమింగ్‌లో రెండో స్థానంతో వెండి పతకం భారత్ ఖాతాలో చేర్చాడు. హంగేరికి చెందిన ఆడమ్ జస్జో 25.46 సెకన్లతో స్వర్ణం నెగ్గగా, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన స్కట్ జిబ్సన్ 25.64 సెకండ్లతో మూడో ప్లేస్‌తో బ్రాంజ్ గెలిచాడు. కాగా టోక్యో ఒలిపింక్స్‌లో పాల్గొన్న శ్రీహరి ఈ ఈవెంట్‌లో పర్సనల్ బెస్ట్ టైమింగ్ 25.11 సెకన్లుగా ఉంది. ఇక ఇండియా నుండి ఇప్పటి వరకూ ఒక్క స్విమ్మర్ కూడా పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫై కాలేదు.

# క్లీన్ బౌల్డ్ కాస్తా ఎల్బీడబ్ల్యూ!

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2024, సీజను 17లో ఓ విచిత్రమైన సంఘటన జరిగింది. అది కూడా ఫైనల్ మ్యాచ్‌లో కావడం ఆసక్తికరంగా మారింది. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన ఐపిల్ ఫైనల్ మ్యాచ్ ఇంట్రస్టింగ్ సీన్ ఎంటరైంది. క్లీన్ బౌల్డ్‌కాస్తా ఎల్బీడబ్ల్యూగా మారిపోయింది. అరె అదేంటీ క్లీన్ బౌల్డ్ ఎల్బీడబ్ల్యూగా మారడంఎలా అనుకుంటున్న క్రికెట్ క్రీడాభిమానులకు ఇప్పటికీ అది అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది. సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లమధ్య జరిగిన ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్‌లో ఈ విచిత్రం చోటు చేసుకుంది. స్పిన్నర్ సునీల్ నరైన్ వేసిన 18వ ఓవర్‌లో ఈ ఇంట్రస్టింగ్ సీన్ ఎంటరైంది. నరైన్ వేసినబాల్‌ను ఉనద్కత్ డిఫెన్స్ ఆడే ప్రయత్నంచేశాడు. అయితే అదికాస్తా వికెట్లను తాకింది. కానీ ఉనద్కత్ అదృష్టం బాగుండి బంతి వికెట్లను తాకినా, బెయిల్స్ కిందకు పడ లేదు. బంతి వికెట్లను తాకడంతో వికెట్ లైట్లు వెలిగాయి. కానీ బెయిల్స్ కిందకు పడకపోవటంతో నాటౌట్ అయింది. బంతి ప్యాడ్లను తాకడంతో కోల్‌కతా ఫీల్డర్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అన్ ఫీల్డ్ అంపైర్ దానిని నాటౌట్‌గా ప్రకటించాడు.

# ఎన్‌టిపిసి నుంచి గ్రీన్ ఐపిఒ..



**ముంబై, మే 28:** ప్రభుత్వ-ఆధారిత విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్‌టిపిసి దాని పునరుత్పాదక ఇంధన వ్యాపారంలో ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. అక్టోబర్-నవంబర్ నాటికి ఎన్‌టిపిసి గ్రీన్‌ని ఐపిఒగా తీసుకొచ్చే అవకాశం ఉంది. జాబితా చేసే అవకాశం ఉందని విశ్లేషకులు తెలియచేశారు. ప్రతిపాదిత ఐపిఒ కోసం రూ.10వేల కోట్లు సమీకరించడానికి, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు ఏప్రిల్‌లో షార్ట్‌లిస్ట్ చేసినట్లు మనీకంట్రోల్ గత నెలలో నివేదించింది. మేము మర్చంట్ బ్యాంకర్లను నియమించే ప్రక్రియలో ఉన్నాము. మేము చూస్తున్నట్లుగా మేము ఈ రోజు ఉన్న చోట నుంచి దాదాపు ఎనిమిది నుంచి తొమ్మిది నెలల సమయం ఉంటుంది. మేము ఈ యేడాది చివరకు మార్కెట్లోకి ప్రవేశించేలా చూస్తున్నాం ఎన్‌టిపిసి గ్రీన్ సిఇఒ మోహిత్ భార్గవ అన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాతో విద్యుత్ తయారు చేసే భవిష్యత్తు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి ఐపిఒ డబ్బులను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. రూ.10వేల కోట్ల ఇష్యూ పరిమాణంలో అంచనా వేశారు. మే 2022లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రూ.21వేల కోట్ల ఐపిఒ తర్వాత ప్రభుత్వ రంగ సంస్థ చేసిన అతిపెద్ద ప్రారంభ వాటా విక్రయం ఎన్‌టిపిసి గ్రీన్ ఐపిఒ అవుతుంది. రాబోయేసంవత్సరాల్లో 15.2 గిగావాట్ల విలువైన కొత్త థర్మల్ ఆర్డర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఎన్‌టిపిసి తెలిపింది. థర్మల్ సామర్థ్యం కోసం ఆర్డరింగ్ పైప్‌లైన్‌ను కూడా పెంచింది. 2025లో థర్మల్‌పవర్ ప్రాజెక్టుల కోసం 10.4 గిగావాట్ల విలువైన ఆర్డర్‌లను అందచేయాలని భావిస్తున్నట్లు ఎన్‌టిపిసి తెలిపింది. కమిషనింగ్ పరంగా కూడా 2025లో 2.8 గిగావాట్లు, 2026లో 1.5 గిగావాట్ల విలువైన థర్మల్ పవర్ ప్రాజెక్టులను ప్రారంభించాలని ఆశిస్తున్నట్లు తెలిపింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 10 పాయింట్లు తగ్గి 75,390 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 24 పాయింట్లు తగ్గి 22,932 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బ్యాంకింగ్‌తో పాటు రియాల్టీ రంగం మంచి పనితీరును కనబరచాయి. అయితేమీడియా, ఎనర్జీ రంగాలు నష్టపోయాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, రియాల్టీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం చొప్పున లాభపడగా, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, మీడియా 0.5-1శాతం చొప్పున క్షీణించాయి. రూపాయి 0.02బలహీనంగా ట్రేడవుతూ, 83.13 వద్ద ముగిసింది. బిఎస్ఇ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.6శాతం లాభపడగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది.

# ఎన్‌ఎస్ఇలో టిక్ సైజ్ పైసాకు కుదింపు..



**ముంబై, మే 28:** 'జాతీయ స్టాక్ ఎక్ఛేంజ్' తమ ట్రేడింగ్ నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. రూ.250 కంటే తక్కువ ధర పలికే స్టాక్స్ టిక్ సైజ్‌ను ఒకపైసాకు కుదించింది. గతంలో ఇది ఐదు పైసలుగా ఉండేది. కొత్తమార్పు జూన్ 10 నుంచి అమల్లోకి రానుంది. టిక్ సైజ్ అనేది సెక్యూరిటీ లేదా ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్ ధరలో వచ్చే కనిష్ట మార్పు. స్టాక్ ధర మారగల అతి చిన్న పెంపును ఇది సూచిస్తుంది. దీన్ని స్టాక్ ఎక్ఛేంజ్ నిర్ణయిస్తుంది. ధరలో కచ్చితత్వం కోసం దీన్ని సవరించారు. టిక్ సైజ్ ఎంత తక్కువగా ఉంటే ధరలో అంత కచ్చితత్వం ఉంటుంది. తద్వారా ట్రేడర్లు మరింత తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేయడం లేదా విక్రయించడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల ట్రేడింగ్ వ్యయాలు కూడా తగ్గుతాయి. కొత్త మార్పు ఈక్విటీ, బీఈ, బీజెడ్, డీఓ, ఆర్ఎల్, ఏఎఫ్ సిరీస్ కింద నమోదైన ఈటీఎఫ్‌లు మినహామిగిలిన అన్ని సెక్యూరిటీలకు వర్తిస్తుంది. కేపిటల్ మార్కెట్ విభాగంలోని స్టాక్ ధరకు అనుగుణంగా ఫ్యూచర్స్ సెగ్మెంట్‌లోనూ టిక్ సైజ్‌లో మార్పులు చేస్తారు. అయితే నెలలో చివరి ట్రేడింగ్‌రోజు నాటి ధర ఆధారంగా తర్వాత నెల టిక్ సైజ్‌ను నిర్ధారిస్తారు. ఆప్షన్స్ విభాగంలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

# ఎస్‌బిఐకి షాకిచ్చిన దక్షిణాఫ్రికా సెంట్రల్ బ్యాంకు

**ముంబై, మే 28:** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు దక్షిణాఫ్రికా సెంట్రల్ బ్యాంకు షాకిచ్చింది. ప్రుడెన్షియల్ అథారిటీ, దక్షిణాఫ్రికా సెంట్రల్ బ్యాంకు, దేశంలో మనీలాండరింగ్ నిరోధక చట్టాలను ఉల్లంఘించినందుకు ఎస్‌బిఐపై పరిపాలనాపరమైన ఆంక్షలు, పెనాల్టీని విధించింది. ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ చట్టంలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు 10 మిలియన్ ర్యాండ్ రూ.4.5 కోట్లు జరిమానా విధించినట్లు ఎస్‌బిఐ బ్రాంచ్‌పై చర్యలో 5.5 మిలియన్ ర్యాండ్ రూ.2.5కోట్లు తక్షణ చెల్లింపు, 36 నెలల పాటు అదనంగా 4.5 మిలియన్ ర్యాండ్ రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఎస్‌బిఐ తెలిపింది. బ్యాంకు దక్షిణాఫ్రికా శాఖ 5.5 మిలియన్ ర్యాండ్‌ల పెనాల్టీని తక్షణమే చెల్లించింది. 4.5 మిలియన్ ర్యాండ్ మొత్తం నిర్ణీత గడువులోగా



ఎక్ఛేంజీలకు ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణాఫ్రికా ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ (ఎఫ్ఐసి) చట్టం 38 ఆఫ్ 2001 లోని సెక్షన్ 45సి చట్టంకి అనుగుణంగా ఉండేలా ఆదేశాలు జారీ చేయడానికి ఎఫ్ఐసికి అధికారం ఉంది. దక్షిణాఫ్రికా చెల్లించబడుతుందని బ్యాంకు తెలిపింది. 2018లో మరో ప్రభుత్వ రంగ రుణదాత, బ్యాంకు ఆఫ్ బరోడా, గుప్తా బ్రదర్స్ నియంత్రణలో ఉన్న ఖాతాలలో లావాదేవీల కోసం అధికారులచే లాగబడిన తర్వాత దాని దక్షిణాఫ్రికా కార్యకలాపాలను రద్దు చేసింది.

# భారత్ నుంచి 40 దేశాలకు మేడ్ ఇన్ ఇండియా కార్లు

**న్యూఢిల్లీ, మే 28:** స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పుణెలోని చకన్‌లోని తన తయారీ కేంద్రంలో 15 లక్షల మేడ్-ఇన్-ఇండియా వాహనాలను తయారు చేసి, ఉత్పత్తిలో ఓ సరికొత్త మైలురాయిని దాటేసింది. స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ భారతదేశంలో స్థానికంగా తన కార్యకలాపాలను 2007లో ప్రారంభించి, తమ మొదటి ఉత్పత్తిగా 'స్కోడా ఫాబియా' లాంచ్ చేశారు. ఆ తర్వాత స్కోడా రాపిడ్, ఫోక్స్‌వ్యాగన్ పోలో, వెంటో, అమియో వంటి కార్లను లాంచ్ చేశాయి. ప్రస్తుతం ఈ కార్ల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం సంస్థ కుషాక్, టైగన్, స్లావియా, వర్టస్ కార్లను మాత్రమే చకాన్ ఫెసిలిటీలో ఇండియా 2.0 ఉత్పత్తులుగా ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ స్థానికంగా ఉత్పత్తి చేసిన కార్లను విదేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. ఉత్పత్తిలో సుమారు 30 శాతానికిపైగా ప్రపంచవ్యాప్తంగా 40 దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు బ్రాండ్ ప్రకటించింది. స్కోడా, ఫోక్స్‌వ్యాగన్ స్థానికంగా కార్లను మాత్రమే కాకుండా ఇంజిన్లను కూడా తయారు చేస్తోంది. అప్పట్లో పోలో హ్యాచ్ బ్యాక్ కారులో అందించే 1.5 లీటర్ టిడిఐ డీజిల్ ఇంజిన్ను కంపెనీ తయారు చేసింది. ఆ తర్వాత 2.0 లీటర్ టిడిఐ డీజిల్, 1.0లీటర్, 1.2 ఎంఐపి పెట్రోల్‌ఇంజిన్లను చేసింది. ఇప్పటికే స్కోడా, ఫోక్స్ వ్యాగన్ ఏకంగా 3.80 లక్షల ఇంజిన్‌లను ఉత్పత్తి చేసినట్లు తెలిపింది.



## వాణిజ్యం

# ఇన్ఫోసిస్ ఉద్యోగుల్లో నిరాశ

**ముంబై, మే 28:** రష్యా-ఉక్రెయిన్ వివాదం, ఇంధన సంక్షోభం మొదలైన అంతర్జాతీయ మందగమన పరిస్థితుల్లోనూ భారతీయ ఐటి కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయి. దిగ్గజ ఐటి కంపెనీల ఫలితాలు ఇదే విషయాన్ని స్పష్టం చేశాయి. అయితే ఆ ఫలాలను ఉద్యోగులకు పంచేందుకు మాత్రం మొహం చాటేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేశంలో రెండో అతిపెద్ద ఐటి సంస్థగా ఇన్ఫోసిస్ ప్రపంచ దేశాలకు సేవలందిస్తోంది. అయితే ఉద్యోగులకు ఇచ్చే బోనస్, వేరియబుల్ పే విషయంలో మాత్రం ఆచితూచి కఠినంగా వ్యవహరిస్తోంది. అంతకు ముందటితో పోలిస్తే భారీగా కట్ చేయడంతో సిబ్బందిలో ఆందోళన నెలకొంది. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఇన్ఫోసిస్ 60శాతం వేరియబుల్ పే ఉద్యోగులకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత మెయిల్ ద్వారా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో జీతాల పెంపు విషయం



లో ఇప్పటికే గుర్రుగా ఉన్న ఉద్యోగులకు మరో సారి నిరాశ ఎదురైంది. దిగ్గజఐటిసంస్థ టిసిఎస్ కూడా కిందిస్థాయి ఉద్యోగులకు 100శాతం ఇవ్వగా ఇన్ఫోసిస్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడంతో కంగుతిన్నారు. అంతకు ముందు త్రైమాసికాల్లో వరుసగా 73, 80, 75 శాతాల చొప్పున ఇన్ఫోసిస్ వేరియ బుల్‌పే అందించింది. ఈసారి మాత్రం 60 శాతంతో సరిపెట్టింది. అయితే ఉద్యోగుల స్థాయిల ఆధారంగా ఇందులో కొంత మార్పు ఉన్నట్లు తెలిసింది. మంచి పనితీరు కలిగిన ఉద్యోగులకు 85శాతం వరకు ఆఫర్ చేశారని వినికిడి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.